సుధాశేరచ్చంద్రము

ఇది శ్రీరమేశచంద్రదత్తుగారి „లేక్ ఆఫ్ పాంసు"
అను నింగ్లీషుభాషలోని యాఖ్యాయిక
ననుసరించి

బ్రహ్మశ్రీ చిలకమర్తి
లక్ష్మీనరసింహ్యం గారిచే

తెనిగింపబడియె.

మూడవకూర్పు 1000 ప్రతులు.

ప బ్లి ష రు

గొల్లపూడి వీరాస్వామి

శ్రీ సీతారామ బుక్కు-డిపో,

రా జ మం డ్రి.

శ్రీ జగపతిముద్రణాలయమందు

శ్రీ వత్సవాయ రాయజగపతివర్మగారిచే

ముద్రింపబడియె.

కాపీరైటు రిజిష్టర్డు]

1927 [వెల రు 1-0-0

ను థాశ్రీరచ్యగ ధ్యేయము

మొదటిపర్యికరణము

బంగాళాదేశమందు నివాసయోగ్యం బైనతాల్పుకా రనుగ్రా మము కలదు. తాల్పుకా రనఁగా బంగాళీభాషలో, తాళ్ళచెరు వని యర్థము. ఆగ్రామమున నొకచెఱువు కలదు. ఆతటాకంబునకు పడ్డా మముపగిది చుట్టును వేఱవేఱు తాళవృక్షములు కలవు. ఈతాళ్ళచెఱు వుంబట్టియే యాగ్రామమున కానామము కలిగెను. ఆతటాకపాంత మున వరిచేలు కనుపండువులై యుండును. మట్టమధ్యాహ్నము పో ద్దునెత్తిమీఁద నున్నపుడుతప్ప దక్కినసమయములందు ముఖ్యము గా నుదయా స మయములందుఁ దటాకజలంబు నిరంతరము తాఁటి చెట్లునీడచేతం గ్రమ్మఁబడి యుండుటచే నముద్రజలంబునుంబోలి నల్లనై యంధకారపుంజ మట్లుండును.

ఒక్కనాఁడు సాయంకాలము భానుఁడుపరజలధిని గుఱిం గినపి దప నొక్కయంగన నడుముమోతునీట స్నానము చేయుచు నిలిచి యుండెను. ఒడ్డుననున్న మెట్లమీఁద తొమ్మిదియేండ్లపాయను గల యొకబాలిక తనచెల్లెలిం జంకఁబెట్టుకొని తల్లిరాక నీరీక్షించు చుండె ను. స్నానము చేయుచున్నయాయింతిపక్క నీరుగొంపోవ నలసిన పెద్దకుండ యొకటి యుండెను. స్నానము చేయుచున్న యావితంతు వుయొక్క యు గట్టునున్న యిరువురుబిడ్డలయొక్కయుఁ జరిత్ర మిక్కిలి చయనీయమైనది. ఆపడఁతి గౌరవము గలకాయస్థకుటుంబ మున జన్మించి హరిదాసమల్లికుఁ డనువానికిచ్చి వివాహము చేయఁ డెను. ఆమెతలిదండ్రులు భర్తయు సామాన్యస్థితి గలవారు. ఆమె

మగని కాజ్ఞకరములభూమి యుండెను. కాయస్థుఁడుచేత నాగలిఁబూని దున్నకూడదు. కావున హరిదాసుపల్లికుఁడు పాలేళ్ళంబెట్టి తన చిన్న భూమి సేద్యము చేయించుచు వచ్చెను. పండినధాన్యమందు దివాణ మున కీయ వలసినపన్నులు, పాలేళ్ళకీయ వలసినభాగము పోఁగా మిగి లినధాన్యము స్వకుటుంబపోషణమునకు జాలమి హరిదాసు తఱు చుగా సద్వ్యయము లేక యిబ్బంది నప్పుడప్పు డితరులసహాయము నపే క్షింప వలసినవాఁడగుచు వచ్చెను. హిందూదేశమున నాలు మగఁడుఁ గంపెడుపిల్లలు గలకుటుంబము లనేకము లీతెఱుంగున నే దినమునకు వాలుగై పణాల రాఁబడి గలిగి లోకయాత్ర నెంతో కష్టముగా గడుపుకొనుచుండుట మన మందఱి మెఱిఁగినదే కదా! హరిదాసు సంవత్సరముపొడుగున కష్టపడినను వాని కంతమాత్ర మైనఁ జే జిక్కుట కష్టమయ్యె. హరిదాసుయొక్క పెదతండ్రికుమారుఁడు తారుణీమల్లికుఁడు బర్డ్వాను (వర్ధమాన) పట్టణమున మహారాజుగారి కొలువులో నుండెను. అన్నదమ్ము లే పరస్పరసహాయము జేసికొనుట యరుదైనయాదినములలో పెదతండ్రికుమారులవలన సహాయ మపే క్షించుట యాకాశవృక్షముయొక్క ఫలముల నపేక్షించుటయే యైన నప్పుడప్పుడు తారుణీమల్లికుఁడు, హరిదాను సొమ్మున కిబ్బంది పడి తన్నడిగినప్పుడు చేబదులుగ పదిగాని యైదుకాని హాపాయలు బద లిచ్చి తిరిగి యతఁ డాసొమ్మిచ్చివేయునప్పుడు వడ్డిమాత్రము గ్రహిం పక నుపకారము చేయుచుండును. అట్లగుట హరిదాసుజీవనము మొ టినుండియుఁ గష్టజీవనమె యైన నతఁడు సంతుష్టుఁడై కాలక్షేపము చేయుచు వచ్చెను.

వివాహమైన పదియాఱుసంవత్సరములకుహరిదాసునకొకముద్దు లకూఁతురు పుట్టెను. ఆపర్ధమనంతానమునకుఁ తలిదండ్రులు ముది తులె చిందుదేవి యని పేరు పెట్టిరి. లేకలేక పుట్టినబిడ్డయగుటచే,

ంచు మిక్కిలి గారాబుగం బెరుగు చుండెను. రాజసీజనకుల గారా
ము చారిత్ర్యమును కూపు మాపు లేదుకదా! అందుచేత బిందు తల్లి
ండ్రి లెంతమువ్వచేసినను బీదబిడ్డయే యై యుండెను. తాతణీకుల్లి
డు దేవీ నవరాత్రములకు పర్ధమానపట్టణముపండి స్వగ్రామ
గుతాళ్ళచెరువునకుం బోయి తనకూడకు రైనయుమకు సన్నజువ్వ
లను బంగారుమురుగులు లెంకిచుండెలు కడియములు మొదలగు
వి తెచ్చుచుండును. అది చూచి తాను వేసవారిబిడ్డ నన్నమాట
మెయుంగక బిందు తనకుకూడక నట్టివి లెక్కపెట్టుచు వచ్చినం
పన తల్లివండ్రి లాపోరు పడలేక చుస్పాచేసి బిందు చేతులకు గుల్లి
మురుగులు, కాళ్ళకు గుల్లకడియములు జేయించిరి. అందు రైనబు
మము హరిదాసు చాలాకాలమునకుం గాని తీర్పలేక పోయెను. ఋణ
మునను నది వస్తురూపముగా నుండుటచే గుటుంబమున నెప్పటి రైన
పపయోగించు విలువసొమ్మని చెప్పవచ్చును. హిందూదేశమున వేప
కుటుంబములలో స్త్రీలు చేయించుకొను నగలేవారికిం గలసొత్తగుట
చే దఱుచుగాం గుటుంబమున కెంతో యుపయోగములు గా నుం
టట మనమెరుంగుదుము కదా! అందుచేం బీదలు నగలకొఱకై పాకు
లాగుట గర్హ్యము కాదు. ఉమాబిందులు సమానవయస్కులగుట
చేందు తఱుచుగా నుమతో నాడుకొనుటకుం బోవు చుండును. బిందు
సహజముగా సాధుస్వభావయు మితభాషిణియు నగుటచే నును కామె
యందు గాఢానురాగ ముండెను. ఉమకుం తల్లిదండ్రులు తినుటకు
మిఠాయి పండ్లు మొదలగు మధురపదార్థము లిచ్చునప్పుడామె తనచే
క్కను మేకపిల్లవలె కదలక మెదలక వేసచూపులం జూచుచు, నిలి
చియున్న బిందున కందు కొంచెము పెట్టుచుండును. తనవారు చేసువ
యూరిసంతనుండి తనకు లక్కపిడతలు, బొమ్మలు మున్నగునవి తెచ్చి
యిచ్చునప్పుడాబాలిక నెనరు గలిగి బిందును జేరబిలిచి యప్పుడప్పు

డొకబొమ్మయు నొకలక్కపిడతయు నిచ్చుచుండును. దానిం జేకొని బిందు పట్టరానియానందము నొంది పరుగుపరుగున నింటికిం జని తల్లి కించూపి ముదియుచుండును. నిజమేవ యగుతల్లి కూఁతు నెత్తికొని ముద్దాడి ముద్దులు మూఁటగట్టుబిడ్డకు దానేమియుం గొని యియ్యలే నందుకుఁ గంటఁ దడి బెట్టికొనుచుండును. బిందు పుట్టిననాలుగేండ్లకు హరిదాసునకు మఱియొకపుత్త్రిక పుట్టెను. పెద్దకూఁతురు కొంచెము చామనచాయ గలది, కాని కొత్తగాఁ బుట్టినయీబాలిక మహారూపవతియై యప్సరసవలె నుండెను. ఆమెమేనిచాయ మేలిమివలె నుండును. కన్నులచ్చముగ తుమ్మెదలే. పెదవులు దొండపండు లే. నవ్వులమృతవర్షములే. చక్కనిచుక్క యగునీబిడ్డకుఁ దలితండ్రులుఁసుధ,, యని నామకరణముచేసిరి. సుధీయనఁగా నమృతము. సుధకు జననీజన కుల ముద్దులేకాని పుట్టి యేముద్దుములకొదవులు లేవు., ఆమె పుట్టిన వెనుక కుటుంబమునకు వ్యయ మధిక మగుటచేఁ దండ్రికి మనోవ్యథ యధిక మయ్యెను. ఏలయన బిడ్డకుపాలుకావలసి వచ్చెను. కాళ్ళకుచి యందెలు కడియములు గావలసివచ్చెను. ఱొమ్ములపోరు గమ్మలక్కలకు బిడ్డను జూపవలసి వచ్చినప్పుడు మంచిపరికిణీలు మొదలగునవి కట్టనల సి వచ్చెను. వీనికన్నిఁటికి సొమ్ము కావలసి వచ్చెను. అది లభింపనప్పుడు కన్నతల్లి హృదయ మెంత మరుగునో యెవ్వఁడెఱుంగును. వేవతండ్రి మనోవ్యథ నేకవి వర్ణింపఁజాలును.

ఇట్లు దారిద్ర్యముతోను, మనోవ్యథతోను హరిదాసు దినమెల్ల శ్రమపడి కుటుంబపోషణ చేయుచుండ వానియిల్లాలు పరమసాధ్వియై మగనిపరిచర్యయందును బిడ్డలపోషణ యందును రవంతయు నేమరక వచ్చెడునిడుములు సుఖములుగా నెంచికొనుచు సంసార మొక రీతిగా గడపుచుండెను. ఆమె తెల్లవాఱకమున్న లేచి వంట చేసికొను నిత్తడి పాత్రలు తోముకొని యిల్లువాకిలి చిమ్ముకొని, పిలలకుం

భాగము పోసికొని వంట చేసికొను చుండును. మగనిభోజనాంతరము చెఱువునకుఁబోయి స్నానముచేసి నీరు తెచ్చికొనును. ఆమె మధ్యాహ్నభోజనము చేసి దొడ్డిలో నున్నచెట్లనీడల బిడ్డలుం దానును బవళించి యించుకనేపు నిద్రించు చుండును. సాయంకాలము మరల నెప్పటియట్ల వంట మొద లగుగృహకృత్యముల నెఱవేర్చి రాత్రిభోజనమునుఁబఱిచి నెడ తెగకపనిచేసి, భర్తను బిడ్డలను నివర్తిపుచ్చి యనంతరము తాను కూఁడుఁగుడిచి కంచములు పళ్ళెములు తోముకొని తలుపులకు గొళ్ళెములుపెట్టి ప్రాణనాథునిపక్కఁ బవళించును. భర్తసేవయే మహోత్సవముగా నెంచికొనునది కావున హరిదాసు భార్యనిరుపేదతనమం దుండియు దానినిలెక్కసేయక మిక్కిలి భాగ్యముతోఁదులతూఁగు చున్నవారికంటె నెక్కువసౌఖ్య మనుభవించుచు సంసారము దిదిక్కొను చుండును ఆమె నిజముగా పేదతన మనుభవించుచున్నదా? లేదు. ఆమె కున్నభాగ్యము కోటిలోనొకఁతెకైన దొరకునా? ఎట్లన నదృష్టవశమున నామెకు సుగుణసంపన్నుఁడుఁ బరమసాధువునై తన పాలిటిదైవ మని చెప్పఁదగినభర్త లభించెను. వెండియు వెల లేనిరత్నాలనగలు వంటి ముద్దుబిడ్డ లిద్ద రుండిరి. ఈభాగ్యము లుండుటంబట్టి యాయిల్లాలు నిర్విచారముగఁ గాపురము సేయఁగలిగెను. పేదరాలై పతివ్రతయైనకులకాంత కింతకంటెఁ గావలసిన దేమున్నది.

కటకటా! యీసౌఖ్య మామె చిరకాల మనుభవింపఁ జాలదయ్యె. పాపపువిధి నిర్ణయ మటు లుండఁ దదన్య మెట్లు కాగలదు. సుత జనియించిననాలుగు సంవత్సరములకు హరిదాసుమల్లికి కాలధర్మము నొందెను. అప్పు డమ్మహాపతివ్రత శోకసంతప్తయై పలుమాఱు మూర్ఛిల్లి, మొత్తికొని, గుండెలు మోదుకొని గ్రామమంతయుఁ బ్రతిధ్వనిను లిచ్చునట్లు వినువారిగుండెలుపగులునట్లు విలపించెను. పరమసాధ్వి

యగు నాయింతిగృహామునకు వల్లభుఁడగుపురుషుని దైవసుంతకూర్చి రముగా నేల గొంపో వలయును? ఆపీదయింటికిం బ్రకాశత గలుగఁ జేయుదీపము నతఁడేలయార్పవలయును? ఊరివా రంతయు వచ్చి హారిసంతాపమును జూచి తాము నించుక విలపించి యామెనూరడిం చుచు వచ్చిరి. కాఁపువాండ్రి పొలమునకుఁ బోవునప్పు డామెయింటి ముందొక నిమిసము నిలిచి ఁంటఁ బడివెట్టికొని పోఁజుందును. భర్తృ వియోగమైన సంవత్సరమునకు, జ్ఞాతి యగుతారుణీమల్లికుఁడు హారి దానుభూములను నేవ్యము చేయింప నమకట్టి స్వాధీనము చేసికొనును. కాని, నతఁడిచ్చుధాన్యము పాసి మూవితంతువునకు నామె యగువు రుబిడ్డలకుఁ గడుపునిండ తినుటకుఁ జాల దయ్యెను. ఇంటిచుట్టు కోరడి వేయించికొనుట కైన నామెకు సామర్థ్యము లేదయ్యె. ఇండ్లు కుటీయు చున్నను మరల నేయించికొనఁజాలదయ్యెను. అందుచేత నాపడతి తన చిన్నయిల్లమ్మికొనివేఁలువిడిచిన భావగారైన తారుణీమల్లికుని యింటి వద్దరెక్కలకష్టముచేసి బిడ్డలుండానును బ్రదుకఁబలఁచి వాని యింటికిఁ బోయి వానిపాలం బడెను. అక్కడ నామె రెండుసారులు వంట జేయు టయే గాక గృహసంబంధమైనకృత్యములు నీచములనక యుచ్చము లనక చేయజొచ్చెను. తనగారాబుబిడ్డ లగుబిందును, నుధను నేలఁ గూర్చుండఁబెట్టి. తారుణీమల్లికునికూఁతు నెత్తికొని మోయుచు డును. ఇంటికి గావలసిననీరు దెచ్చుచుండును. అంట్లు తోముచుండును. కసపు చిమ్మచుండును. అనాథలై జీవనమునిమిత్త మొకరియాథార మును బడసినవారు మిక్కిలి దొరుకుగలిగి యుండ వలయును గావున నీవితంతువు చీవాట్లకు లెక్కసేయక యెన్నఁడు నధరస్పందము చేయ కయుండెను. అప్పుడప్పుడు హృదయము దుఃఖపూరిత మగుటయు నొంటిగ నొకతావున కతిగి కన్నీరువిడిచి మనంబున నీవిధంబున నీశ్వ రప్రార్థన చేయు చుండును. "ఓదీనదయాళూ! నాచిన్నకూన లగు

బిందును సుధను రక్షింపుము. వాంపుర్ సుఖపడునట్లు లలాటములఁ
మీఁదఁ వార్యుము. నీకరుణామృతము వారిపై వెనజల్లుము సుధకు
బిందుకు నేను బ్రతికియుండఁగానే వివాహము లగునట్లనుగ్రహిం
పుము, నాకింతకన్న గానలసినది లేదు.,, చేఱువులో మొలబంటునీట
ను దిగి స్నానము చేయుచున్న యాపడఁతియొక్కయు మెట్లపైనున్న
యిరువుపు బాలికలయొక్కయుఁ బూర్వచరిత్రమిది.

కొంతసేపటి కాయింతి నీరుముంచి కడవ భుజముపైఁ బెట్టు
కొని ,, అమ్మాబిందూ! యింక నింటికి పోదములెమ్మా. నీవు చెల్లాలి
నెత్తి కొనఁ గలవా? పాపము యింటివద్దనుండి నడచివచ్చునప్పటికి
దానిలేతకాళ్ళు నొప్పులెత్తి యుండును. అది దూరమెట్లునడవ గలదు?
అయ్యో! పాపము నిద్రకూడ పోయినదా? యనుచు నీరు వెడలి
బిడ్డలవైపు వచ్చెను.,, ,, అవునమ్మా! చెల్లెలు నిద్రపోయినది. వీలా
గో నేనెత్తుకొని వచ్చెదనులే,, యని బిందు తల్లికుత్తరము చెప్పెను.
,, నాతల్లీ వద్దుఁ వద్దు నిద్రపోవుటచే బిడ్డ యెక్కునబరువుగా నుండును.
కావున నీవెత్తి కొనలేవు దానిని నాచంక కందిచ్చి నీవు నాచీరకొంగు
పట్టికొని నావెనకనేరమ్ము. అదిగో, గుబ్బలు కాఱుక్రిమ్మి చున్నవి.
ఈరాత్రి తప్పకవర్షము కురియును. త్వరగాఁ బోవుదము రమ్ము,, అని
తల్లి పలికెను. పలుకుటయు బిందు అమ్మా! సుధను నేనెత్తికొని
రాఁగలనే. మొన్నరాత్రి మనకాళిగారియింటికి నేను చెల్లెల నెత్తికొని
రాలేదా? ఈకొంచెము దూరమే మోయ లేనా! యని బదులు
చెప్పుటయు ,, సరే! ఆలాగే యెత్తుకొనిరా, కాని చాలచీఁకటిగా
నున్నది. నీవు పడి దానినిఁ బడవేయక జాగ్రత్తగా నడువుము. మొన్న
మనయిము తీర్థములోనుండి వచ్చునప్పుడు దారిలో బడెను. పాపము
దానికి మొగముమీఁద పెద్దగాయము తగిలి నెత్తురువచ్చె,, నని తల్లి
యుపదేశపూర్వకముగాఁ జలికెను. ఆపలుకులు విని బిందు అమ్మా!

పతీర్థమునకే మనయుమ పోయినది? అది కొనితెచ్చికొనినబొమ్మలు నేను చూచితిని. యెంతబా గున్నవే? అంత మంచి వెక్కడ దొరకిన వో! యని యడిగెను. నాతల్లీ! నీవెఱుఁగవఁటె, అగ్రిద్వీపమున నేఁటట గొప్పతీర్థము జరుగును. అక్కడికి లక్షలకొలఁది మనుష్యులు వత్తురు. చెట్లకింద వైష్ణవులు పంజ్రుకులు తీర్చి భోజనము చేయుదురు. ఆయూరంతయు భజనలతోను సంగీతములతోను నిండి యుండును అని తల్లి పుత్రికతో బలికెను, అమ్మా? నీవెప్పుడైన నాతీర్థమునకు పోయితివఁటె యని బిందు ప్రశ్నవై చెను. అందుకుఁ దల్లి యిట్లనియె. "నేను నీయంతపిల్లనై యుండఁగా నొక్కసారి యాతీర్థమునకుఁబోయి చూచితిని. మాయమ్మయు, నాయనయు నేను, మా చుట్టాలుకలిసివెళ్ళి మూఁడునాళ్ళక్కడ జెట్లక్రిందనే బసచేసియుంటిమి. "చెట్లక్రిందనా? ఆయూరిలో ఇండ్లులేవా" యని బిందు మహాశ్చర్యముతో నడుగుటయు "నాతల్లీ! అందటికు నిండ్లు దొరకునా? యేఁబదివేలమంది యాతీర్థమునకుఁ వత్తురు. అందుచేత నంతటు జెట్లక్రిందనే యుందురు. అక్కడొక పెద్దమామిడితోటఁ యున్నది. ఆచెట్లక్రిందనే వర్తకులు దుకాణము పెట్టుకొని యన్నినరకుల నమ్ముకొందురని తల్లిబిడ్డకు బదులు చెప్పెను. "అమ్మా! ఆతీర్థము నాకుఁ జూడవలెనని యున్నది. అది నాకొక్కసారి చూపెట్టవే? అని బిందు ముచ్చటపడి వేఁడఁ దల్లినన్నకంఠముతో "అమ్మా! తీర్థమునునీకుఁ జూపించుటకు నేనందరివంటి యదృష్టవంతురాలనా? ఆస్త్రీయాణమునకుఁ జాలడబ్బు కర్చగునని పలికెను. ఆమాటల కిష్టపడక బిందుపోనీ, ముందునాటికి నన్నుబంపు. మన యుమ, కాళి, వెళ్ళిచూడఁగా నేనెందుకు వెళ్ళకూడదే? యని యజ్ఞానవశమున చనసితి యెఱుంగక వచియించుటయు జనని యిట్లనియె. "నాతల్లీ! నీవు మంచిదానవు మోటపట్టు పట్టగూడదు. ఉమతండ్రి కాళితండ్రి భాగ్యవంతులు.

కావున వారెక్కడకైనఁ బోనఁగలరు. మీరును వేసరాలిబిడ్డలు కారా? మీరు ముచ్చటలు, వేఁడుకలు తక్కిన వారితోఁబాటు తీరునా! బ్రహ్మదేవుఁడు మీరు సుఖపడవలెనని మీనొసట వ్రాసినపక్షమున నాకడుపున నేఁ పుట్టుదురు. బంగారపుబొమ్మలవంటి నాచిట్టితల్లు లిద్దరు మఱియొకరియింటఁ గడుపుకూఁటి నిమిత్తమై యేలయుందురు! ధైనమా! నీనిర్ణయము జరుగుచున్నదిగదా!

కాఱుమబ్బులు, మబ్బుల ననుసరించి గాఢాంధకారములు నలుదిక్కుల వ్యాపించెను, మెఱుపు తళతళ మని నడుమనడుఁను మెఱి యఁజొచ్చెను. మబ్బుపైగాలి చెట్లయాకులను గలగల లాడించుచు వీఁజొచ్చె. గ్రామ మంతయు నిశ్శబ్దముగ నుండెను. నక్కకూఁతలు తప్ప మఱి యేధ్వనులు వారిచెవులకు వినఁబడవయ్యె. ఆకసమున నొక టిరెండు నక్షత్రములు దూరమున నేయింటనో మిణుకుమిణుకు నను చున్నచిన్న దీపముతప్ప మఱియువెల్తురు గానబడుటలేదు. ఆచిన్నదీ కటిలో బిందు తల్లి చీరకొంగు పట్టికొని చెట్లకింజనుండి యూరిపుం తలో నడువజొచ్చెను. చీఁకటియగుటచేతఁ, దల్లి కన్నీరువెట్టికొని నడు చుచున్నదని బిందు కనుఁగొన లేక పోయెను. ఇట్లుపోయి తల్లి బిడ్డ లిల్లు జేరిరి.

రెండవప్రకరణము.

అక్కచెల్లెండ్రు.

తాళ్ళచెఱువుగ్రామమున దట్టముగుచెట్లనీడలనడుమ నొకచిన్న కుటీరము కలదు. అది మట్టమధ్యాహ్నము. చుట్టుపక్కల పొలములు మండువేసంగిఁ జండతరుఁ డైన భాస్కరుని యెండలో మెఱియం జొచ్చెను. పంటకాఁపులు రెండుజాములవఱకు పొలములలోఁ బనిజేసి

నాగళ్ళభుజములవైచికొని పశువులఁ దోలుకొని యింట్లకుఁ బోవు చుండును. అతిపరిశ్రమముచేత నలసిసొలసిన కొందఱుకాపులు గృహముల కేగుగలేక పొలములో నేచెట్టునీడనో ఒడి నిద్రింపు చుండ వారికొఱకు భార్యయో, బిడ్డయో, తోఁబుట్టువో యింటనుండి యున్నము గొనిపోవు చుండెను. కన్నులు మిరుమిట్లుగొలుపు నామధ్యాహ్నపుటెండలో నీడ గల యాగ్రామమే చల్లనితావు గ్రామము సంపలి ప్రతిప్రదేశమున విశేషముగఁ బెఱిగిన నెమరుపొదల యాకులు గాడ్పునకుఁ గదలఁజొచ్చె. తరుచుగా రెండుమణు గులబరు వుండుసనసుండ్లు తియ్యనినీరు గలకొబ్బరిబొండములు గ్రామమునఁ బ్రతిపాటిపెఱటియందుఁ బ్రతికుంటయందు బండుచుండును. మూఁడడుగుల పొడవు గలయరటిగెలలు నున్ననియాకులనడుమ వ్రేలాడుచు గనులపండువు సేయును. గ్రామమునఁ గొన్నిచోట్ల వీధుల కిరుప్రక్కల బొమ్మశెముడు మొదలగు ముండ్లచెట్లు మొలిచి మార్గ మును సన్నముగ జేసెను. ఊరిలో సగముభాగ మడవిమొక్కలతో నిండియుండును. ప్రక్కనున్నమామిడితోఁట రెండుమూఁ డెకరముల నేల నాక్రమించుకొని చల్లదనమునకు దావై నీడలనిచ్చుచు మనోహరముగ నుండును. ఆమధ్యాహ్నమున సూర్యుఁడు తీక్ష్ణములై చూచు టుల ట్లున్న తనధవళ కిరణములను తోఁటలోని చెట్లయాకులసందు నుండి నేల మెఱయు చుండుసచ్చగడ్డి పైఁబ్రసరింపఁ జేయఁ జొచ్చె. ఆతోఁపునుండి యావలకు విసఁబడునట్లు నిమున మైన నెడతెగక కూయు పావురము దక్కఁదక్కినపక్షు లన్నియు నెండవేడిమిచేత నో రెండి పలుకఁజాలవయ్యె.

ఆయూర నీడ గలయొకచోట నొకగృహము కలదు. దాని వీధి చావడికి నలుప్రక్కలఁ గొబ్బరిమొక్కలు గలవు. దాని వెనుక నొక వాకిలియు దానినంటి యొకగృహమును గలవు. ఈగృహమే యింటి

వారికి నివాసయోగ్యమై శయన యోగ్యమై యుండును. దానికి ముందు వై పొక పంచపాళి గలదు. ఈప్రక్కనొక చిన్నవంటయిల్లు గలదు. దొడ్డిలో నొకపశువులశాల యుండెను. అం దొక్కటే పాడి యావున్నది. ఇవి యన్నియుఁ డాఁటిమూకు గృహాములే. ఈగృహా మందు నసియించు కుటుంబములోనివా రప్పుడప్పుడే మధ్యాహ్నభో జనము ముగించి యుండిరి. పొయిలోని నిప్పు సయిత మార్పివేయఁబ డెను. బొరడిమిాఁదఁ గొన్నిబట్లు లెండవేయఁబడి యుండెను. దొడ్డిలో నున్న దిగుడుబావినీటిలో నంటగిన్నెలు పళ్ళేములు వేయబడి యుం డెను. కాని వానినప్పటి కెవ్వరుఁ దోమ యుండ లేదు. ఆబావియొ డ్డున గొన్ని యరటిచెట్లుమాత్రమే కలవు. తక్కినదొడ్డి యంతయు మొండిచెట్లతో నిండియుండును. పండుకొనుగదితలుపు మూయఁబడి యుండుటచే గదియంతయు నంధకారబంధురమయ్యెను. ఆగృహా మున జమీనుదారులు గదిలో నిట్టట్టు పచారు సేయుచుండెను. రెండేండ్లవ యసుగల చిన్నబిడ్డ గదిలో నొకచాపమిాఁద నిద్రపోవుచుం డెను. ఆఱునెలల పాపయము గలకొడుకును నిద్రపుచ్చుటకై యామె గదిలో నిట్టట్టు దిరుగుచుఁ జేత్రితో బాలకుని జోకొట్టుచు నెడనెడ శారీవ్యముగా జోలపాడుచువచ్చెను. ఆయువతి రమారమిని యిరువదేం డ్లవయసు గలది ఆమె కరచరణములు మిక్కిలి కోమలములై యుం డెను. ముఖము మంజులమె యగును కాని యేకారణంబుననో యిం చుక తెల్లబారియుండెను. ఆయెలనాగకన్నులు వెడదలై నీలోత్పలంబు లవలె నిగనిగ లాడుచు మొగమున కెంతయు నన్నె దెచ్చుచుండెను. అన్యదేశములందలి యువతు లీవయస్సున నిమెకంటె శరీరదార్ఢ్యము కలిగి ముఖలావణ్యము కలిగి యుందురు. హిందూదేశమున నువిద లిరువదియేండ్లు వచ్చునప్పటికి గృహిణులై యిద్దరుమ్గురు బిడ్డలతల్లులై యుండుటచేతను సంసార సంబంధములగు మనోవ్యథలు వారిం

బీడించు చుండుటచేతను సాధారణముగ ముఖవర్చస్సు దొఱంగి యుందురు.

కొంతసేపటికి బాలుడు నిద్రపోయెను. పిమ్మట నామెయు చేయి తలగడగా బెట్టుకొని కొండొకసేపు విశ్రమించు బండుకొనెను. అదిమట్టమధ్యాహ్న మైనను బ్రచండమైన యెండవేడిమిచేత జన సంచారాతీతమందువలె మాటుమణిగి యుండెను. బహిఃప్రపంచమువలె నేగదియు నిశ్శబ్ద మయి యుండెను. బాలిక యనఁదగినయా మాత బిడ్డలపక్క నిదురించెను. సంసారబాధ లాసమయమున నామె ను విడిచి దవ్వరుగుటచే నాప్రశాంతసమయమున నామె మొగము మేలుకొన్నప్పటికంటె వికాసవంతమై యలరు చుండెను. ఆమె రమా రమి యొకగంటసేపు నిదురించునప్పటి కేదో చప్పుడయ్యెను. ఆచప్పు డు విని యామె మేలుకాంచె ఆమెకన్నులు తెఱచి చూచునప్పటికి మెఱియుగన్నగవతోఁ జిఱునవ్వువెన్నెలలు గాయుముఖచంద్రమండ లముతోఁ ముద్దులు మూటగట్టునొకబాలిక పిల్లిపిల్లతో నాఁడుకొను చు నామెయెట్టయెదుట గానంబడెను. ఆబాలికచేత నున్ననస్తువు నంది కొనుటకు మాటిమాటి కాపిల్లిపిల్ల యెగురుచుండెను. బాలికయు నా వస్తు వామార్జాలకిశోరమున కిచ్చునదియుం బోలె నందిచ్చుచున్నది. యందుకొనునప్పుడు దూరముగలాగును వినోదము నంద జూచ్చెను. ఆలేఁతనొసటివిూఁద మనోవ్యధ కాని దీర్ఘాలోచన కాని మొలక లెత్త లేదు. ఆమెనయనారవిందము లానందమును గ్రక్కుచుండెను. పెదవులు చిఱునవ్వులతో వెలయు చుండెను. మృదువులైన యామె బాహువులు మెత్తనిపూవుగుత్తులతో నిండినతీఁగలలాగున మనోహా రము లై యుండెను. ఆమె కది పదియాఱవయేఁడు. బాల్యమునుండి యీవనంబునకు సంక్రమించిన చాకచక్యము మొదలగున వామె నప్పటికిని బాయలేదు.

అటు లున్నయామిద్దుగున్నను జూచి గృహాయజమానురాలు "సుభా! యెంతసేపైనదే నీవు వచ్చి,, యని యడిగెను. అప్పుడా యక్కచెల్లెండ్రి కీ క్రింది సంభాషణ జరిగెను.

సుభ—చాలాసే పైనదే! నీవు గాఢముగ నిద్రపోవుచుంటి వని లేప లేదు. అక్కయ్యా మూడు. ఈపిల్లిపిల్ల నేనెక్కడికి పోయిన నక్కడకు నావెంట వచ్చును, నేను నంటయింటితలుపు మూసి యంటగిన్నెలఁ దోమటకు దిగుడుబావికడకుఁ బోవ నదికూడ నన్ను వెంబడించినది.

అక్క—గిన్నెలఁ దోమి గదిలోఁ బెట్టితివా?

సుభ—ఆ పెట్టితిని. ఆపని జేసికొని యీపిల్లిపిల్లను పశులశాలలోఁ బడవై చితిని. కాని యది తడకలసందునుండి దూఱి మఱల నా వద్దకే వచ్చినది. ఈవస్తువు దానికిఁ గావలె నఁట. కాని నేను దాని కియ్యను.

అక్క—నీకు రాత్రిగూడ సరిగా నిద్ర లేదుగదా! నీవు కొంచెమునే పెందుకు నిద్రపోవే?

సుభ—అక్కయ్యా! పగలు నాకు నిద్రరాదే! అయినను రాత్రినాకు సరిగానే నిద్రపట్టినది. నీపిల్లవాఁ డేడ్చినప్పుడొక్కసారిమా త్రము నేను మేలుకొంటిని. పిల్లవాడీపూట నేలాగున నున్నాఁడు?,,

అక్క—వాని కిప్పుడు నెమ్మదిగానే యున్నది. రాత్రియెడలు కొంచెము వేఁడిగా నుండును. తండ్రి కాటాన్వినుండి యీపూట కొంచెమునుందుఁ దెచ్చి వేయుదురు. ఆమందు జ్వరమును తగ్గించి సుఖముగా నిద్ర పట్టించును.

సుభ—అక్కయ్యా! కాటాన్వినుండి బావ యెప్పుడు వచ్చునే?

అక్క—సాయంకాలము వత్తునని చెప్పివెళ్ళినాఁడు. ఎగసు కేమిటి?

సుధ—(నవ్వుచు) ఏంటకా నేను భావను కొంచెముహాస్యము చేయవలె నని యున్నదిలే! అది యేమిటో నే నిప్పుడు చెప్పను. భావరాఁగానే చూడఁ గలవు. అవే నామీఁద సిరాపూడి వేసినాఁడు. అందుకు నే నిప్పుడు కసిదీర్చికోవలెను.

అక్క—నీ వేమి చేయఁదలచుకొన్నావో చెప్పి రా దఁటే!

సుధ—చెప్పను. నీవుమందుగ నతనితోఁ జెప్పి వేయుదువు.

అక్క—చెప్పను లే.

సుధ—చెప్పవుగదా! నిజముగా చెప్పవు గద?

అక్క—నిజము గా నే చెప్పను.

అంతట సుధ చీరకొంగుముడి విప్పి యొకచిత్రవస్తువుఁ బైకి తీయ మరల నక్క-చెల్లెం డిర్వుల్లు సంభాషించిరి.

బిందు—అమ్మాయి యిది యేమి టే?

సుధ—అక్కయ్యా! చూడఁగానే తెలియ లే దఁటే?

బిందు—తెలియు చున్నది. ఇదిజనపనార కాఁ ద టే?

సుధ—అవును. జనపనారయే కాని దానికి నేను కుసుంభవర్ణము వైచితిని.

బిందు—అట్లయిన నీకీగంగుపీఁ చెందు కే?

సుధ—ఎందుకో చెప్పుకో.

బిందు—నేనెట్లు చెప్పుకో గలను.

సుధ—ఇంతే ఇదేచెప్పుకోలేవఁటే. ఈరాత్రి బావ నిన్ను పోవునప్పుడు నేనీ పీఁచాతనిగడ్డమునకు గట్టి యతఁడు లేచినప్పుడు పెద్దగడ్డంబావాజీగారు వచ్చినారని యెగతాళి జేసి నవ్వెదను. ఇది మంచివేళాకోళము కాదూ?

అని సుధ తనమాటలకుఁ దానే వికవిక నవ్వెను. బిందు లోప లినుండి వచ్చుచిఱునవ్వు నాపికొనలేక యొక్కసారి నవ్వి సుధయొక్క

ముఖారవిందమునుఁ జూచి తనలోనిట్లని విచారించెను. "అయ్యో! నాతల్లి వెఱ్ఱిసుత. నీచిఱునవ్వు లెంతమనోహరములుగా నున్నవే? కట కటా! నీకన్నము కాలిన దనియు సీబరితుకు వృథయైన దనియు నీవె ఱుఁగవుగద. అపాపిష్ఠిదైవ మింతచిన్నతనములో నీమొగమున నెక్క డవైధ్యమువాఁడెనో గదా "

ఈగ్రంథారంభమునం దొకనాఁటిసాయంకాలము తల్లియు నిద్దఱుకుమార్తెలు తాళ్ళచెఱువునద్దకు నీరునిమిత్తము వచ్చి యిప్పటికి పదియొకండువత్సరము లైనది. మనము పైన వదివినకథనుబట్టి యీనా డుమ కాలగతి యెట్లుమాఱెనో తెలిసికొనవచ్చును. ఈబాలికలతల్లి జ్ఞాతిగృహమునసుండి బిడ్డలం బెంచెను. మగనినుణానంతరమామె సౌఖ్యమున నెట్టిదో యెన్నఁడెఱుంగక పోయినను వనకుమారికల కిరు వురకు నెట్లయిన వివాహమైనంజాలునని యెల్లప్పుడు గోరుచుండెను. ముద్దుకూఁతుల పెండ్లిండ్లు కన్నులార జూచుకుతూహలముచేతనో వివాహము కాకుండఁ గన్యలనిలుపఁగూడదను నుతనిబంధముచేతనో చాలకాలమునఆకునిలిపిన మంచిసంబంధములు దొరక మనుభయము చేతనో మనదేశమునఁ బలివంచరిలు కూఁతుల కేడెనిమిదేండ్లు వ చ్చినది మొదలు భర్తల నెరకు చుందురు. అందుచేతనే తల్లి బిందు నకుఁ బదియవయేఁడు రాఁగానే పెండ్లినిమిత్తము తొందరపడి వరుని వెదకఁజూచెను పరున్నగల కుటుంబమునఁ బుట్టినయ నీబాలికల కను కూలసంబంధములు లభించుట యరిదిగదా. పట్టణములందుండు నాగ రకులగు తలివంచరిలు కొడుకుల వివాహమునప్పుడు వేనవేలుకూర్మ ములఁ గట్నములుగా నపేక్షించుట యీనాటి కూచారమై యున్నది. పల్లెలలో నీదురాచార మంతగాఁ బరిబలి యుండకపోయినను జనసీ జనకులు తనుఁగుమార్తెలకు భాగ్యవంతులఁ కూఁతులందెచ్చి పెండ్లిసే యుటకై యత్నింతురుగాని మగఁడు చ్యుతినొందఁ జూట్టములపంచను

జేసి రెక్కలకష్టముఁజేసి యెట్టెట్టో బిడ్డలం బెంచికొనుచున్న వేదరా లిక్కూఁతు నేతలిదండ్రులు తమకుమారునకు నెటిఁగియెటిఁగి వివా హము చేయుదురు? దిక్కుమాలిన యాయిల్లా లొక్కతెయె బిందు వివాహమును గూర్చి బెంగఁగొని సంబంధములు వెదకఁ బోఁచ్చెను. కాని తారుణీమల్లికుఁడు పామము తండ్రిలేనిబిడ్డకదా యని జాలిపడచి బిందు పెండ్లినిగూర్చి యేప్రియత్నముఁ జేయలేదు. చుట్టములంత కంటె ను వేఱుఁ జేసిరి. వేదవాండ్రి చుట్టములకు జుట్టములు కాను కదా. వేదతనమేగాక బిందునకు సౌందర్యలోపముగూడ కలదు ఇవి కారణములుగఁ జాలసంబంధములు కాలక్రమమున వచ్చుటయు నవి యెల్ల నేదోనెపమునఁ జెడిపోవుటయుఁ బటస్థించెను. తారుణీమల్లికుని భార్య సాయంకాలము ట్రోపలివసారాలోఁ గూర్చుండి ప్రీతిచినము బిందుతల్లిచేఁదల దువ్వించుకొనుచు నప్పుడప్పుడా వేదరాలి నీవిధముగ నూరడించుచుండును.

"అమ్మాయి పిల్ల పెండ్లినిగూర్చి నీకింతబెంగ యెందుకమ్మా? మనయింటి యాడుపడుచు, పెండ్లిండ్లను గురించి బెంగఁ బెట్టికొన నక్కరలేదు. వీండ్లకు వివాహములు కాకపోవు. మనకుటుంబస్థితి మన గౌరవము వర్ధమానపట్టణములో మీబావగారి కున్నయుద్యోగము నెవ్వ రెఱుఁగరు? తలక్రిందుగాఁ బడినుఁ జేసిన మనసంబంధము వంటి సంబంధము దొరుకునా? అందుచేత నీవు బిందువిషయమున విశేషము చనస్తాపము నొందకుము. మీబావగారు నపరాత్రములకు వచ్చినప్పుడు నే నాయనతో మాటలాడి మనమర్యాదకుఁ దగినసం బంధము వెదుకునట్లు చేసెదను. అదియునుఁగాక మాయమ్మాయి యుకుఁగూడఁ బదియవయేఁడు వచ్చినదికదా! అన్నిప్రక్కలనుండి దానినిమిత్తము వందలకొలఁది సంబంధములు వచ్చి పడుచున్నవి. దాని కిప్పుడు పెండ్లిచేయుటకు నేనొప్పుకొంటినా కన్నులచద్దికొని

నానిని దీసికొని బోవుదుకు కాని యింతలో వివాహము చేయుట నా
ష్టము లేదు. మాచిట్టితల్లికిఁ బెండ్లిజేయఁ బలఁతుమేని యుపకుటుంబ
మునకుఁ బగసంబంధమే తీసికొని రత్తుముగడా! కాని యువకుఁ
డెందుకుఁ జక్కఁదనములోఁ గొంచెము భేదమున్నది. ఉపాయోపాయపు.
డెందునలుపు. దానికేదోవుగ నీసడ్డబ్బు లేదు. నీవుగఁ బెట్టినాఁటలె
గడుపరి కానందుకు నాలుగుడబ్బులు వెనుకవేసికొన లేకపోయెను.
కుటుంబగౌరవము సమానమైనను బిల్లలిద్దరికిఁ గలభేదమెది. అయినను
నీయుపడి అదేబెంగ పెట్టికొనకు. నేను మనసారఁబలపెట్టితినా నీకా
శ్రమ గట్టుకొక్కిం[illegible]ఁ గాను,, అని హస్తకంకణముకు ఘల్లుఘల్లున
మోగియునట్లు తల ముడుచుకొనుచుఁ దోడికోడలు ధైర్యము నెప్ప
డెందుతల్లి విచారమును విడిచి కూఁతుకు పెండ్లినిమిత్త మువ్విళ్లు
రూగు చుండును.

అనంతరము దేవీనవరాత్రములు వచ్చెను. తాసుణేమల్లికుఁడు
వర్ధమానమునుండి స్వగ్రామమునకు వచ్చెను. ఆయన వచ్చునప్పుడు
పూజావస్త్రములు నగలుడక్కాచీరలు భార్యనిమిత్తము, మంచి పరికిణీ
గుడ్డలు మొదలుగునవి కూఁతుగునిమిత్తము, కొన్నివస్తువులు నౌకర్లని
మిత్తము దెచ్చెను. వర్ధమానమునుండి నాజకుగాకు విలువగల బహు
మదార్థములతో వచ్చిరనువార్త గ్రామమంతయు వ్యాపించెను. ఆయ
నదర్శనముఁ జేయుటకు జనులు గుంపులుగుంపులుగాఁ బోయిరి.
పోయి వారువయాస్సుయము లొక్కఁటనే వాని నూరక పొగడఁ
జొచ్చిరి. కొందరు పూజఁ జేసికొనుటకు సొమ్ములేక బదులుడుగఁ బో
యిరి. మఱికొందఱు వ్యవహారదృష్టి జిక్కులఁగూర్చి యాలోచన మడు
గిపోయిరి ఒకడు తనకుమారునకు నుద్యోగమిమ్మని వేఁడబోయెను.
మరియొకఁడు వానితోఁ బనియేమియు లేకయే వృద్ధాచార మనుస
రించి యాయనదర్శనముఁ జేయుటకుఁబోయి కొంతసేపు పొగడి

స్వగృహమునకుఁ బోయెను. ఈమహోత్సవములలో బిందుమా
యెవరికిఁ గావలెను? పూజలు ముగిసెను. పదునైదుదినములు సెల
లు గతించెను. తాపసీమల్లీకుడు వర్ధమానపురమున కరిగెను. బిం
వివాహప్రసంగ మతనినవద్ద రానేలేదు.

చుట్టములసాయ మట్లగుటచేత బిందుతల్లి యిరుగుపొరుగస్త్ర
లక్కలఁ గలిసికొనినపుడు వారిని పుత్రికావివాహవిషయమున నోపి
నాయముఁ జేయుఁడని వేఁడుచుండును. ఆయస్త్రీలక్క లామెవేఁ
కోలువిని, తలయూఁచి "అమ్మా! దానికేమి మీయమ్మాయికి వ
బంధమే వెఱకిపెట్టఁజాలదా? ఈపాటి సాయముఁజేయుటకు నీకఁ
టెను ముఖ్యులెవరమ్మా? కాని యాఁడుపిల్లలకు బెండ్లిఁజేయుట
యీదినములలో మహాకష్టమమ్మా. కట్నమిచ్చుటకు నీవగ్గఱసొమ్ము
లేదాయెను. ఈయమ్మాయితండ్రి యెప్పటిసొమ్మప్పుడేసంసారముకిఁ
దఁ బెట్టినేకాని కొంచెము తెలివిగలిగి నాలుగుడబ్బులు వెనుకవేసి
లేకపోయెను. మీబావగారివలె కొంచెముసొమ్ము నిలువఁజేసినయెడ
వివాహమున కింతకష్టమక్కఱలేక పోవుగదాతల్లి. అప్పుడు నీమగ
తోకర్చులలోఁగొంచెము మితముగానుండుమని మేమెన్నివిధములన
చెప్పితిమి. కాని వినలేదు. మగవాఁడేలాగునఁ గర్చుఁజేసినఁ నీవై
మూఁటఁజెవిని బెట్టితివా? చూడు! మఱియిప్పు డెంతతలమీ
దకువచ్చినదో. పెండ్లియనఁగా మాటలా. అయిపదేమోయయినది
దానికేమి. ఎక్కడనో యొకచోటసంబంధము తీసికొనిరా లేకపోదు మా
ఎవరివిషయమునైన నూరకుందుముగాని చిట్టితల్లి, బిందు విషయమై
యశ్రద్ధఁజేయుదుమా? యని చెప్పుచుండురు. మనసులో నున్నకోరి
ఫలముదూరమైనకొలఁది బాధయధిక మగుచుండునుగదా! అందుచే
బిందుతల్లి తనకోరిక గ్రామములో వయసుగడిచిన పెద్దలతోఁ జెప్
గొని సహాయమునువేఁడ చెఱువుగట్టున వారింగలిసికొన్నప్పుడు, తో

వలో నెదురైనప్పుడు విడువక యడిగేవనిగా వారింబతిమాలుచుండ వారును వమగొప్పతనము తోటపడునట్లామెతో నిట్లనుచుండిరి. -

"బిడ్డా! యిన్నాళ్ళనుండి యీసంగతి మాత్రము నేల చెప్పక పోతివి? చెప్పక యూరకుండిన నెట్లు తెలియును? కాళికల్లి సంబంధము నెనకినెనకి వేసారి యెందునుగానక చిట్టచివర కీంగటినెల మాకు వర్తమానముంపినది. అప్పుడు మేమేమోచిక్కులుపడి యొకసంబంధమూ గుదిర్చితిమి. కాళికిగూడ మీయమ్మాయియీడే. దానికిగూడ పదియవయేడువచ్చినది. ఎంతమంచిసంబంధము కుదిర్చినామో చూడుము. వర్తమానపట్టణమందున్న రాయకుటుంబములోన కుబేరునియంతధనవంతులు. సకలభాగ్యభోగ్యములుగలవు. పెండ్లికుమారునకు ద్వితీయము. వయస్సునకొంచెము ముదిరినదనుమాటతప్ప తక్కిన వెలితియేమియులేదు. కావలసినంతయైశ్వర్యము ఆపట్టణములో వారికున్నగౌరవ మెవరికిలేదు. ఎంతపలుకుబడి యెంతవ్యవహారము! ఆయన తలచుగ దొరలకు విందుచేయుచుండును. వారింకోడగలిసి గుఱ్ఱపుబండ్లమీడ దిరుగుచుండును. వేయేల? ఆతడు జవిఖాందానువైభవమనుభవించుచున్నాడు. మేము తలచుకోబట్టికాని యీపిల్లతల్లి స్వాయముగా వెనకికొనిన నిటునంటిసంబంధము దొరకునా? ఈరోజులలో మనుష్యులకు స్వాతంత్ర్యములు బలిసి పెద్దలతోజెప్పక వ్యవహారములు చేయుజూతురుకానియని నెఱవేఱునా? కాని యిప్పటికైన నీవు తెలివైనపనిజేసితివి. మానద్దకువచ్చి యిందులో మమ్మాలోచన మడిగితివి. మామాట జ్ఞాపకమున్నది; కొంతనయమే."

పాపమావేదరాలు వారిమాటలు మనఃపూర్వకముగా మన్నించినవేయనికొని కంటఁబడిపెట్టికొని తానంతకాలము వారిదర్శనముజేయకపోయినందుకు వారియాలోచన మడుగనందుకుఁ దనబుద్ధితక్కువను నిందించికొని వారినిమఱింతబతిమాలవారు దయార్ద్రహృదయులై

మరల నాపెత్తో ఁ నీవిఁడఁ బెండ్లివిషయమున బెంగపెట్టుకొన నక్కఱ లేదు, మాచవిఁ జేసినవిధమున సీకార్యము నెఱవేఱినదేయని నిశ్చయ ముగనమ్మకో; యని పరిత్యక్తల మిచ్చుచుందురు. బిందుతల్లి యవ చేపైలో ఫైకుంకము గనఁబడినట్లు, చంపమానుచేత్రికి దొఁకినట్లు మిక్కిలి యుప్పొంగి పరవశముఁజెంది విదాహారములు సైతము మానికొనుచువచ్చెను. కరిగికరిగిమున దినములు వారములు మాసములు గడచెను. రెండుసంవత్సరములు గతించినను గూఁతునకుఁ బండ్లెండిన యోఁడు నెళ్ళనచ్చినను సంబంధమువెఱకి తెచ్చువారెవ్వరు లేకపోయిరి. హరిదానుమల్లికిని కాగ్రిమమునండె యొకపిల్లయనిపుట్టఁడండెను. ఆయనకొకకుమారుఁడు కలఁడు. ఆతనిపేరు హేమచంద్రుఁడు. హేమచందుఁడు విద్యాభ్యాసముఁజేసి వర్ధమానపురమునఁబ్రవేశనీక్ష యందుఁ గృతార్థుఁడై పెదవులఁజదువునిమిత్తమునలకత్తాసగరమున కుఁబోయెను. కానిదైవవశమునఁదండ్రి పరలోకగతుఁడుకాఁగా, హేమ చందుఁడువిద్యముగింపకయెస్వగ్రిమమునకుఁబోయియేయుద్యోగము నంబ్రవేశింపక పితార్జితమైనయాస్తితో గారవమునఁగాలక్షేపముఁజే యసాగెను. హేమచందుఁడు బిందున బాల్యమునండియెఱుంగుసకా ఫునఁజక్కఁదనమునకంకె గుణములయం చధికాసక్తుఁడై యాబాలికను వివాహమాడ నిశ్చయించికొనెను. అదివిని యూరిలోనిపెద్దలు తండ్రి స్నేహితుని బిడ్డయైనంతమాత్రమున నీయుపేదలబిల్లను బెండ్లియాఁడఁ బిలచుటచేత హేముఁడు బుద్ధిహీనుఁడు నిర్భాగ్యుఁడు నని తలంచిరి. అంతటయుముక్కుఁ మూతులు విరిచినవారే. హేమచందుఁడునిచుట్ట ములు, పెట్టుపోఁతలమునకుఁ బనిపని సంబంధముఁ జెడఁగొట్టఁబడు చిరి. కాని హేముఁడు స్వతంత్రుఁడు. పట్టుదల గలవాఁడునగుటచే నెవ్వరిమాటలు సరకుసేయక బిందుతల్లికడకుఁబోయి తానే స్వయముగ వివాహము నిశ్చయించికొనెను. పెద్దలమాట హేముఁడు -తోసివై చి

వాడవనుసీసున నాకొకొంత యప్పుచ్చుకొంటకు నీదాతుచేపులలోఁ జేరిన
ప్పుడు "అక్కయ్యా! విన్నావటూ! నాకొకవ్యక్తు; హేమునికెంతసిగ్గులేదో! వానిసాహసము కాలు. పెండ్లిగాకముంచే బిందుని
పటుచుగాఁ జూచుటకు వెళ్ళుచుండెనఁట" అనుచు మొకతెయన మతొ
కతె "అదినే అంతకన్న చిచ్చిమువిను. బిందు సాయంకాలము చెలు
వుచద్దకుండి వెళ్ళుచున్నపుడు హేముఁడు దారిలోఁగాచికొని దానితో
గుసగుసలు గసగసలుఁను. మాయకలికాలము వచ్చేఁగదా!" యని
వింతలుచూచినట్లే చెప్పుచుండఁను. ఎవరెట్లు చెప్పికొన్నను సంబం
ధము నిశ్చయమయ్యెను. తాయణిభార్యకుఁగూడ నీసంబంధ మిష్టముగా
నేయుండెను. ఆమెవెనుక నభయమిచ్చినట్లు బిందు వివాహమునుఁ
గూర్చి సంగతితో మాటలాడకున్నను భాగ్యవశమున సంబంధము కుది
రినప్పుడుమాత్రము సంతసించెను. అంతట సుముహూర్తము
నిశ్చయమయ్యెను. తాయణీమల్లికుఁడు భార్యయుఁ బీటలమీఁద గూ
ర్చుండి కన్యాదానమొనర్చిరి. ఈవివాహమైనకొలఁది కాలమునకే
తాయణిపుత్రికయగు సుముకుఁగూడ మిక్కిలిభాగ్యముగల సంబంధము
వచ్చుటచే నాపరంపతులు సుఖింప యాసంపదనొందిరి. శుభబిందులు
కొక్కసంవత్సరముండె వివాహమయ్యెను. బిందుకకు వినాహమైనది
మొదలు తల్లి సుధకుఁగూడఁ బదిమూరలయేఁడు నచ్చినబంధున దాని
వివాహమునుగూర్చి సంగతిన నెంతోచూపాకర్షణముగాను వెనకనెనిట్లు
తలంచుచుండెను. "నేను బ్రతికియుండఁగానే పీనికిఁగూడ మూఁడు
ముళ్ళుపడెనా నేనేమైనభయములేదు. అప్పటిమీఁద నాకొరక్క సహ్యులమ
గును." అటులామె తలంచుచుండఁగనే యొకసంబంధము దొరకెను.
వరుఁడు సుధకన్నఁగొంచెముఁ బెద్దవాఁడు. వివాహానంతరము తల్లి
యిరుపుకుకూఁతురుఁ జొరయొకపక్కిం గూర్చుండఁబెట్టికొని కన్నుల
సానందబాష్పములు తొలఁగ "నాతల్లులారా! నాజన్మమిప్పటికి తరిం

చిన ,, పసి ముద్దిడి తనయంతటియదృష్టవంతురా లీలోకమున లేడని బ్రహ్మానందభరితయయ్యెను. పాపమాయిల్లాలు మగనివిరహానంతరము నేత్రములనుండి యానందబాష్పములువిడిచి మనసార సంతసించిన దీయొక్కసారియె. ఆహాహా! దైవమెంత క్రూర్వలేనివాడో కాని సుధకు వివాహమైన కొన్నిమాసములకె చుట్టములకు లోకము నకు బరువైనదని కాబో లావేసరాలు కష్టములుగట్టెక్కి సుఖపడుకాలమునసామె నెత్తికొనిపోయెను. బిందు పండ్రెండవయేటఁ దల్లిపోకుటచే నత్తింటికరుగవలసి వచ్చెను. హేమచంద్రుఁడు పృథమమున నుండి యామెయం దనురాగబద్ధుఁడగుటంజేసి ననసాగరకుఁడగుటచే నెవ్వరికింజంకక యాబాలికకు విద్యయు బుద్ధియుఁజెప్పి వయస్సొంచి యుక్తవయస్కురాలైనపిదప నామెతనయం దధికభక్తి విశ్వాసములుకలిగి యుండునట్లనుచేసెను. ఈఁడువచ్చినపిదప బిందు పరపురుషుని జూచి యెఱుఁగదు. భాషించియెఱుఁగదు. ఆమెకు పతియేదైవము. పతితోడిదె లోకము.

సుధయొక్కచరిత్రము మాత్రము మిక్కిలి దయనీయ మైనది పదియవయేఁట నామె వధువై పండ్రెండవయేఁట విధవ యయ్యెను. వివాహ మగుట యేమో వైధవ్యము వచ్చుట యేమో యామెకుఁ దెలియదు గదా! దిక్కుమాలిన యాబాలవితంతువును బిందు తన యింటికిఁ దీసికొని పోయెను. సుధ వివాహాలంకారములం దీసివైచి భవిష్యత్కాలమునం దనకు రాఁగలంచినకష్టము లేవియో యెఱుఁగక తనయీడుబాలికల సుచిత్ర మైనయాట లాడుచుఁ బాటలఁ బాడుచుఁ గాలక్షేపము సేయఁ జొచ్చెను. వెనుకటి పరిచరణములోఁ జెప్పఁబడినట్లుఁగున నామె పిల్లికూనతో నాఁడినయాఁటలే దానికిఁ దాత్కాలికములు.

ఇట్లు నాలుగుసంవత్సరములు గడిచెను. బిందునకిరువురు బిడ్డలు

కలిగిరి. కాళియుసుతయు భర్తలతోఁ గాఁపురముఁ జేయఁబోయిరి. వారప్పుడప్పుడు స్వగ్రామమునకు వచ్చి చిన్ననాఁటిచెలికత్తెయు సమానవయస్కురాలు నగుబిందుఁ జూచి కష్టసుఖములఁ జెప్పికొను చుందురు.

మూడవపరిచ్ఛేదము.

సంపత్తులు.

ప్రొద్దుపొడిచెను. తొలిపొద్దు యయ్యెను. తొళ్ళిచెఱువుగ్రామము తొళ్ళి వృక్షములనీడలఁ బండుకొని నిదురపోవుదానివలె నుండెను. చంద్రికిరణములు చెట్టుయాకులలోఁ బడికిందికిఁ బ్రసరింప లేక యలసి యాయాకుపాపుల్లఁ బండుకొన్నట్లచటనే నిలిచెను. చెట్లు పొదలుతోఁ పూలు గృహములు తెల్లనిమునుంగులువైచికొనిన చెలువమున నొప్పె. చంద్రకిరణములు తటాకమధ్యమునఁ దళతళ లాడుచు నీటిమీఁద నాట్యముసేయు తెఱంగున శోభనపదములై యుండెను. కాలపురుషుఁడనుసేనకుడు గ్రామ మంతటం బరిచిన మల్లెపూలపాన్పుచందంబున వెన్నెల పరిపంథార్థమును డెల్లబాఱఁ జేసి సకలజంతువులకు బాహ్యతాపహారకముగా నుండెను. గ్రామసీమలలో నసేకులు భోజనము చేసి తలుపులు మూసికొని నిదింపఁబోయిరి. అక్కడక్కడ నిదురరాఁబోయి యొకమునలివాఁడు వీధియరుఁగుపై గూర్చుండి చుట్ట దాగ్రగు చుండెను. ఇంటిపని యంతయు సత్వరముగాఁ జేసికొన లేమి యాఁడుదియు సచ్చటచ్చటఁ దొంగరతో నంటు తోముచు పళ్ళెములు కడుగుకొను చుండెను. నిశ్శబ్దమైనయానిశాసమయమునఁ దూరప్రాంతములలోఁ నిదురవట్టనికాఁపువాఁడు పాడినపాటమాత్రము సన్నసన్నముగా మేలుకొన్నవారిచెవులం బడఁ జొచ్చెను. తక్కిన పరిపంచ

నుండెను. బింపు గృహకృత్యములన్నియు జేసికొని భర్త యెంతసేటికి రానందున మేలుకొని తనగడియపయిగుమ్మానే గూచుండెను. చల్లనిచంద్రికాంతి యామె చీరమీదను విలాసవంతమైనమొగముమీదను బడి కొత్తసొంపు త్యము దెచ్చెను. సుధయు బావగారికి జనపీచుగడ్డము కట్టి హాస్యముజేయ మొదలిచినది. కావున జాలసేపు మేలుకొని కన్నుకొని వచ్చునిమర నాపికొన లేక పండుకొనెను ఆమె పెదవులు చిఱునగవు నవ్వునప్పుడు తెఱచి యున్నట్లె విడి యున్నందున చంద్రికాంతి పైబడినట్లె యేదో మంచికలయు నామె మనంబున బడి యుండ వచ్చునని బిందు తలంచెను. కొంతసేపు కనిపట్టికొని యుండునప్పటికి వీధిత లుపులవద్ద నడుగులచప్పుడు కాగా బిందు వేవేగ లేచి పరుగునపోయి తలుపు వెళ్ళి కవాటము తెఱచెను. హేమచంద్రుడు గృహమును బ్రవేశించెను. అప్పటికి హేమచంద్రుడి పదినాలుగేండ్లు ప్రాయము వాడు. అతనిముఖము సుందరమై తెలివిని వ్యక్తము సేయుచుండును అతని లలాట మున్నతముగానుండెను. చాలదూరము నడిచి వచ్చుటచే నతడు మిక్కిలి యలసి యుండెను. పాదరక్షలు ధూళితో నిండి యుండెను. బింపు పీట వేయ హేముడు దానిపైన గూరుచుండి యామె తనపిఱుత్తము దెచ్చినచల్లనినీటితోడ గాళ్ళు నేత్రులు మొగము గడిగికొనెను. అంతట వారివిధంబున మాట లాడిరి.

బిందు—చాల పొద్దుపోయి నచ్చినారే. ఇంకను భోజనము కాలేదా గాఁబోలు.

హేమ—నేను పెందలకడనే బయలుదేఱితిని. కాని కాట్వా లో నాకస్నేహితుఁడు నన్ను వనయింటికి దీసికొనిపోయి ఫలహారము చేయు మని బలవంతము పెట్టెను. మీరందఱు భోజనము చేసి నారా ?

బిందు—సుఖ భోజనము చేసి వచ్చుకొన్నది. నాభోజనము కా లేదు. దానికేమితొందర. మీకు ముందు వడ్డించెద నుండండి!

"నా కంతవిశేషముగా నాకలి లేదు. తొందరపడ నక్కఱ లేదు," అని భర్త యనుచుండఁగానే బిందు చప్పుచప్పున నట్టింటఁ గొంచెమునీళ్ళు చల్లి చితారసనముఁ బఱిచి వంటయింటికిం జని నొక పళ్ళెమునిండ నన్నము దెచ్చిపెట్టి పప్పు చేఁపలకూర కొన్ని కాయగూరలు మొదలగునవి వడ్డించెను. ఈపంటకములకుం దోడుగ నామె భర్తనిమిత్తము దొడ్డిలోనున్న నిమ్మచెట్టునుండి కెంపునిమ్మకాయలు చెక్కలుగాఁ గోసి సిద్ధముఁ జేసి కొబ్బరిబొండము చన్నీటఁ బడవైచి యావుపాలు కాఁచి పంచదార కలిపి యుంచెను. హేముఁడు చితారసనమునఁ గూర్చుండి భోజన మారంభింప భార్య ప్రక్కను గూర్చుండి కావలసినవస్తువులు మాపు వడ్డించు చుండెను. అప్పుడు సతీపతు లిట్లు సంభాషించిరి.

హేము—నేను కుట్టివానికి మందు తెచ్చినాను. అది యిప్పుడు వేయుకుము. నివర్తిపట్టక యేడ్చెనా వేయ వచ్చును. నేను కాట్వా వెళ్ళినకొంతవపని యేమియుం గాలేదు.

బిందు—ఎందుచేతఁ గాలేదు

హేము—కాట్వాలోఁ జ్వరకాలమునుండి నే నెఱిఁగినస్నేహితుఁడొకఁడుండఁ గా మీనాన్నగారిపొలములఁగూర్చి సలహా నడుగుటకు వెళ్ళి యుంటిని.

బిందు—ఆయన యేమున్నాఁడు ?

హేము—కోర్టుకు వెళ్ళినఁ గాని వ్యవహారము తేలదని చెప్పినాఁడు.

బిందు—ఛా ! మాపెదబాబయ్యగారిమీఁదకక్ష గట్టి నేను కోర్టు కెక్కనా ? అయ్యో ! మానాన్న పోయినతరువాత నన్ను బెంచి

పెద్దదానిని జేసికొందుకు మంచికంబంధమును దెచ్చి మీకు పెండ్లి చేసికొందుకు నే నాయత్నమిట్లుండ నన్యాయమును జేయునా? మా మాతల్లి నే నన్న మంచప్రాణములు విడిచెదమని. నిశ్చయించుకొనుటకు నిశ్చయింపుము నకు నాకేమో చపలచిత్తమూనమును బంధుచుచే యుండును. నారసిమాట వాగ్దత్తమును జేయుటకు నా మనసొప్పి కున్నది.

హేమ—(చిఱునవ్వు నవ్వి) నీ వివాహవిషయమ్మై నిరూపణ బాధ్యతగాని యధికారము నే నేమియును బొందలేదు. నీ మప్పుడు చిన్న పిల్ల పగుటచే జరిగినసంగతులెఱుగవు. నీకెవి తెలియ మనసికంత యవసరము లేదు. ఆయనతో వివాహము లాడుటకు నాకుగూడ నెంత మాత్రము నిష్టములేదు. తప్పక వచ్చినప్పు డేమి చేయునలెను?

బిందు—ఏమయినను సరే కాని మా పెనబాబ్యగారివిషయ మన్యాయ వ్యాజ్యమును చేయుట భాగుండదు. అంతే కాక మనకు నబ్బికూడ లేదు. వ్యాజ్యములకు బోలెడు సొమ్ము కావలయును. ఈస్థితిలో మనము కుటుంబసంరక్షణము జేసికొని, భగవంతు డిచ్చిన యిద్దరు బిడ్డలను బెంచికొనుచు, నాకరిని 'దేహి' యని యడగకుండ గౌరవముగ గాలక్షేపము చేసితిమా యదే పదివేలు. మన కేవ్యాజ్యములు వద్దు. ఇతరులసొమ్ము మన కెందుకు? మీభూములు రత్నగర్భలు. బంగారము పండును. అవి భాగుచేసికొనినయెడల మనము తినియొకరికి పెట్టి నచ్చును. మన కేరదిమంది యున్నారు తినుటకు? నీకు తండ్రిగారి ధర్మమున మనకు దివ్యభవన మొకటి యున్నది. ఇదియే మనకు రాజ్యము. మహారాజులలాగు మనము సుఖముగా నుండ వచ్చును.

హేమ—నేను నిన్ను పెండ్లియాడినప్పుడు మన మెల్లకాలము దారిద్ర్య మనుభవింప వలసి యుండు నని యనుకొన లేదు. నీవు చక్క మహాంతుడవు. సంతుష్టి కలదానవు. మంచిదానవు. గృహములో

నిది యున్నది, యది లేదని నిను గుకొని యేయుంటివి. ఈవిషయమున
నన్ను నాక్షేపించుట నెడమ చాటినదానవు కావు. విరసు నుగవాడు పగు
టుచే నీ శిక్షంతరాంతము నాకు లేదు.

బీదమ్మ—ఏమన మనుభవించు చున్నది. దానికర్మమా చాలు
లెండి. మీయిల్లు గూడదొక్కి యిరాఫలప్రక్షేపములు నుండగా మన
కేమిలోటుపడు. హాయిగా బాజులాగున నుండవచ్చును. ఇదిగో మహారా
జుగారికై నను దొంగిలి కొత్తవస్తువు వీరాకాలిక చేసి యుంచితిని.
తెచ్చి యిండండి

హేమ—(చీరకొంగు పుచ్చు కొనుచు) నేను రాజును. నీవు రాణివి.
ఏదీరాజుగారియెడ దొంగిలి యీ చిన్న వస్తువు వారకేము క్షేమమ్ము

భోజ రాకుమారుడు భీమదొడ్డిలో నున్న మామిడిచెట్లు నుండి
కొన్నిపచ్చికాయలు కోసి రెండు ముచ్చిలుగుడ్డలో కూలుకుండెను. ఆమా
టలువినిన భోజకుమారుడు జక్కిక రాగానామె లోనికిదజ్జ్ యీకూర
నాకు వెల్లలిగాంచి పైలో వైటి లెచ్చి పగనిముంగటి బెట్ట చుపహారా
జుగారు దీసినారనిండు పలుకు, పని సవ్వుచుం బల్కెను. హేమచందుకు
డాకూర నన్నముల్లో గలుపుకొని చుదిమిముక్కలి దుచిగానుండుటచే,
పని శిక్షాపముగా మహారాజులకుం బనికరాదయే. కాని మిక్కిలిరుచి
యైనందాకూర దినుననృష్టము మాకాజ్యమునలన రాలేదు మాకాణి
గారచాతుర్యమువలనే గలిగినదని మెచ్చుకొనుచుం గూరలు మొద
లగువానిలోం గొంతయన్నము కలుపుకొని తిని కిందట చక్కెర గలిపి
నపాలతో మిగిలినయన్నము కలిపికొని తిరుగు నుంచిపాలిచ్చిన తమ
యాపునుబాలలోం జక్కెర సరిగాం గలిపినభార్యను గానివాండుచు
భోజనము ముంచి చేయిం గడుగుకొని భార్య యదినటికే చుట్టి
యప్పనందిచ్చిన తేనులపాకులచుట్టలు నోటగిడికొని నగులుచు భూమి
వ్యవహారమునుంగూర్చి విశ్రమించుము బాలరాగా వారిట్లు మాటాడిరి.

బిందు—మా పెదబాబయ్యతో నీవ్యవహారములో రాజీనామా చేసికొనుట బాగుండదా! మనకు మధ్యవర్తులుగా నుండి వ్యవహారము బరిష్కరింప గలపెద్దలు గ్రామములోఁ జాలమంది కలరు కదా!

హేమ—ఆప్రయత్నము నైనది. కాని కార్యకారి కాలేదు. ఆయనపాలము తనదే యనుచున్నాఁడు. అదితనభుక్తములోనే యున్నటలు. పదియేండ్లనుండి మరమ్మత్తులఁ జేయించినన్నులు చెల్లించినాడఁటలు. లెక్కలలోఁ దనపేరు నమోదుజేయించుకొన్నాఁడఁట. అందుచేత నేమైనను సరే విడిచిపెట్టఁడఁట. కాని నిన్ను సుధను వదలబిడలనలెనే మాచికొను చుండుటచేత మీకాభూమిలోఁ గొంతభాగము దయాధర్మభిక్షముగఁ నిచ్చునఁటలు, భాగమనఁగా మూఁడెనవంతో నాలవవంతో యని యాశ పడుచున్నావేమో కళ్ళనీళ్ళు తుడుచుట కేదోయిక చపుటివట్టి నిచ్చును. మనము వేవవాండ్రి మేమియుఁ జేయలేమని యతఁడు బాగుగ నెఱుఁగును. అందుచేతనే యీయాటలాడుచున్నాఁడు.

బిందు—నేనాఁడదానను గదా! ఈవ్యవహారఁపుచిక్కులు నాకేమియుఁ దెలియవు. ఏమో పెద్దవాఁడు, చిన్నప్పటినుండియుఁ బెంచి పెద్దవాండ్రిను జేసినాఁడు. అందుచేత నతఁడేమిచ్చునో యది పుచ్చుకొని యూరకుండుట మంచిది. పోనియ్యండి అతఁడు తిన్నను మంచిదే బరాయివాఁడు కాఁడుకదా! కోర్టుల కెక్కితిమా బోలెడుసొమ్ము పోయనలెను. మనవద్దటి డబ్బులేదుగదుక నెక్కిపైనె బదులుతేవలయును. ఆబదులు తీఱుట యెట్లు? ఒకవేళ మనమే నెగ్గగల మనుకొనుఁడు. వ్యాజ్యమున కయినకర్చులకింద భూమి మనచేతులార మనమేయమ్మినొన వలయును. నేలవక్కదు సరేగదా మా పెద్దబాబయ్యతో యావజ్జీవము నోటిమాట కంటిచూపు లేకుండ నుండవలయును.

నెగ్గకపోతెమా భూపతికి సొమ్మొకఁ డూడ చెడుదుము. కొద్దిగొప్ప యాయన యిచ్చినంత ఫుచ్చికొని తగవులేకుండ జేసికొందుము నే నాఁడకూఁతురను. వ్యవహారములు తెలియనిదానను. మీరు మగవా రు. అన్నియుఁ దెలిసినవారు కనుక బాగుగ నాలోచించికొని మీకు దోఁచినట్లు చేయుఁడు. వెఱ్ఱోమొఱ్ఱో నాకుదోఁచిన మాటచెప్పినాను హేమ— (కొంతసేపాలోచించి మెల్లఁగా) అవును నీవాఁడ దానవే. నీవంటియాఁడది యెవనికి భార్యవైనా యాలోచనచెప్పు చుం డునో యతఁడదృష్టవంతుఁడు. నేను ముందుగా నిన్నాలోచన మడు గక వెఱ్ఱివాఁడనై యొక్కఁడికొ వెళ్ళి ప్లీడరులసలహా నడిగి వచ్చితిని. నీతు చెప్పినమాట నాకు నచ్చినది. ఆలాగేచేసెదను. మీబాబయ్య గారు వచ్చినారఁట. రేపువెళ్ళి యాయనతోఁ గలిసి మాటలాడి యేదో విధమున రాజీచేసికొనియెదను. ఇంకొకసారి నా కేవ్యవహార ములోనైన సలహా కావలసివచ్చి నప్పుడు నాగృహదేవత యైనయీ పెద్దప్లీడరు గారినే యడిగెదను; కాని తక్కినప్లీడర్లవద్దకుఁ బోను.

మగఁడు తన్ను గొప్పప్లీడరుగాఁ బ్రశంసించినందుకు బిందు ముసిముసినవ్వులు నవ్వుకొనుచుఁ బ్రసంగము చాలించి గదిలోనికిఁ బోయి పాన్పు సవరించి మఱియొకసారి తాంబూలమిచ్చి మగఁడు పండుకొన్నపిదప నాతనిపర్శక్కను గూర్చుండి చాలసేపు గృహకృత్యం బులఁ గూర్చి మాటలాడఁజొచ్చెను. ప్రేమాస్పదు లైనదంపతుల సంభాషణముల కంత ముండదుగదా! అట్లుకొంతసేపు సంభాషణలైన పిదప భార్యభోజనము చేయ లేదన్నమాట జ్ఞప్తికిరాఁగా హేమ చందుఁడు ప్రియురాలి నుద్దేశించి నీవింకను భోజనముఁ జేయలేదు కాఁబోలు. వెళ్ళి త్వరగా భోజనము చేయుము. మనమాటలకు తెం పున్నదా. జెలయూరి నట్లూరుచునే యుండు నని యామెను త్వరపె ట్టి పంపెను. భర్తకుతనమీఁద గలగాఢానురాగముచేత బిందు తన

ఏంటి యన్నిష్టవంతురాలు లేదని యుబ్బి రెండుజాములరాత్రి దాటి నను భోజనమునకు పొద్దుపోయెనని విచారపడక తిని సనిజేసికొని నిదురించుచున్న భర్తపక్కను బండుకొని సుఖనిద్రఁ జెందెను

నాల్గవ పరికరణము.

భవిష్యత్కాల సూచనము.

మఱునాఁడుసాయంకాలము హేమచంద్రుఁడు తారుణీమల్లికుని గృహాంబునకరిగెను. ఆగృహావరణమున సింహద్వారము దాఁటగానే రెండుమూఁడు ధాన్యపుగాదెలు కనఁబడెను. ఒకపక్కను పెద్ద పశువులశాలయొకటి యుండెను. దానినిండ నావులు నెద్దులుగలవు కొంతదూరమువెళ్ళ డేపతార్చనగృహముకలదు. వేరొకచోట భాగన తములు జలక్రీడలు మొదలగునవి యాడించుటకు స్తంభములమీఁద నిర్మించిన గొప్పపాకకలదు బంగాళాదేశములో ధనవంతులు వినోదము లనిమిత్తమిట్టివి గృహావరణములలో నిర్మించుకొందురు. పుణ్యదినములలో గ్రామమందలి జనులందఱువచ్చి యావినోదములంజూచి సంతసించిపోవుచుందురు. మనవైపున నిట్టివినోదములు వీథులలోనే పందిళ్ళక్రింద జరుగుచుండును.అప్పటికి రెండేండ్లక్రిందట తారుణీమల్లికుఁడు లోపలేయిండ్లను సంబంధములేకుండ నిటుకగోడలతో నొకకచ్చేరిగది కట్టించికొనియెను. సూర్యాస్తమయ మగుటచే నొకయిత్తడిస్తంభంమీఁద నాగదిలో దీపము వెలుఁగుచుండెను. ఆగదిలో నొకపక్క నెత్తుగా గట్టఁబడినదారువేదికమీఁద జముఖానముపై బాసీసునకుఁజేరఁబడి పూకొక్కతార్గుచు తారుణీమల్లికుఁడు కూర్చుండెను ఇరుగుపొరుగువారు కొందఱు పర్శనమునకువచ్చి యప్పుడతనితోఁ బ్రసంగించుచుండిరి. హేమచంద్రుఁడు రాఁగానే మల్లికుఁడు నయగ

దున నేమచుడిగి నేవకునిఁబిలిచి లోపలికల్లుసిఁ దోడ్కొనిపొమ్మని యానతిచ్చెను. స్త్రీలు వసియించుగదుల నసారాలకు నలుపక్కలు తడకలు కట్టఁబడియుండెను. పల్లికునిపడకగది విశాలమై పుట్టిదిమ్మలు మోఁప కట్టఁబడియుండెను ఆగదిపక్కను విశాలమైన పంటయిల్లు మఱికొన్ని చిన్నగదులుఁగలవు. దొడ్డిలోనొక దిగుడుబావియుండెను. దానిచుట్టు మామిళ్ళు నారికేళములు మొసలగు ఫలవృక్షములతోట యుండెను. హేమచందుఁడు నేవకునివెంట లోనికరిగి పెద్దత్తగారిం గాంచి నేలఁజూగిలఁబడి యామెకు నమస్కరించెను. అమెయల్లునిదీవిం చికుశలమడిగి లేచికూర్చుండుమని చెప్పెను. ఆమె నలువదియేండ్లు వయసుగలది. మొగము కలకలలాడుచుండును. చేతులు గుంపనై బొద్దుగనుండును. ఆమెపొట్టిగనుండీనను నడకవైఖరి మొసలగునవి వికారముగనుండక యింపుగ గౌరవనీయముగనుండును. కాళ్ళనందెలు కడియములు మొసలగువెండిజతలు, చేతులఁగంకణాలు మురుగులు మొసలగుబంగారపు జతలు మెఱియుచుండెను. ఆ నగ లామెశరీరము నకుఁ దగియేయుండెను. మందగమనములు మృదుభాషణములు లేన గవ్వలు గొప్పవానిభార్యయగుటను సూచించెను. అయిననామె యప్పుడప్పుడింపుక గరోప్పక్తులఁ బలుకుచుండీనను మొత్తముమీఁద గలిసి కట్టుతనముగలిగి వచ్చినవారిని గౌరవించునట్టి మంచిస్వభావము గల దని చెప్పవచ్చును. హేమచందుఁడులేచి యొకకుర్చీమీఁద కూర్చుం డినపిదప, నల్లునకు నత్తకు నీక్రిందిసంభాషణము జరిగెను.

అత్త—నాయనా! మీయిల్లుమాయిల్లు గుమ్మములోగుమ్మ ములాగున మిక్కిలిచేరువనున్నను నీవొకసారియైన నిన్నాళ్ళనుండిమా గడపఁ దొక్కవైతివిగదా. పెద్దదానను బ్రతికియున్నానోలేదో యి తమాత్రము కనుఁగొనకూడదా ?

హేమ—అత్తయ్యా! మీరాలాగున ననుకొనవద్దు. మీతో

మము ప్రతినిమేషము దెలియుచునేయుండును. ఏమో పేదవాండ్రి ముగడ. నౌకర్లు చాకర్లు లేనివాండ్రిము. రోజ్లు గృహకృత్యముల తోను పిల్లలతోను సరిపోవుచున్నది.

అత్త—నుంచివంక దొరికినదిలే; నీమాటయటుంచు. మాబిం దుకూడ నాకంటబడుటలేదుకద. దాని నీచేతులతోఁబెంచి పెద్దదాని నిఁజేసి నీకు పెండ్లిచేసితినిగదా. అదియొక్కసారివచ్చి పెద్దదానినిఁజూచి పోఁగూడదూ?

హేమ—అత్తయ్యా! రాకేమి. ఉపయాస్తమానము లదిమా మాకే పలవరించుచుండును. ఉను పుట్టినింటికివచ్చినదని విన్నది మొద లిక్కడ నెప్పుడువచ్చి పడుదునాయని వేగిపడుచున్నది. కాని, అత్తయ్యా, తెల్లవాఱి లేచినదిమొదలుకొని గంపంతపని. ఆపయిన గూన డుము పిల్లవానికి గొంచెముజబ్బుచేసినది. దానదీన తీఱికలేక యిల్లు కదలలేదు. ఫోనీయొకపరియాయ ముమను మాయింటికంపండి. పిల్ల లను దానినిఁజూచి యొకపూటక్కడనుండి తిరిగివచ్చును.

అత్త—అదివీలులేదు. ఉమభాగ్యవంతుల కోడలయిపది గనుక అత్తవారికామె యిక్కడికి నక్కడికి వెళ్ళట యిష్టములేదు. దానియ త్తవారు ధనపురములో మిక్కిలియెన్నికయైన గొప్పకుటుంబములోని వారు. వెనుక ధనపురమున వాబులనద్దివాను ధనేశ్వరుఁడుండెడు వాఁడని వినలేదూ? అల్లాయనవంశమువారే వీరు. అంతగొప్పవారీ చుట్టుపక్కలలేరు.

హేమ—అత్తయ్యా! ఆసంగతిని నేనెఱుఁగుదును.

అత్త—అవును నీవెఱుఁగకేమి! ధనేశ్వరునికుటుంబమెఱుఁగని వారెవ్వరు? దానములలోనేమి, ధర్మములలోనేమి యాచారసంపత్తిలో నేమి వారికొత్తవారిగొప్పకుఁదీసిపోదు. చారింటియాఁడపడుచునే నీమా మగారుద్యోగముచేయుచున్న వర్ధమానములో నొకనికిచ్చి వివాహము

చేసినారు. నానూటనమ్ముదువో లేదో. ఏబదివేలరూపాయలు కర్చు చేసినారు. అంతసొమ్ము కర్చయినదని వారికేమైన లెక్కయున్నదా వారికది యొకకర్చా.

హేమ—(ఇంగ్లీషు చదువుకొని యర్థశాస్త్రము నభ్యసించిన నవనాగరకుఁడగుటచే నత్తగారిపల్కుల కిష్టపడక మెల్లఁగా) అత్తయ్యా! అదిదూబరకర్చుకాదా ?

అత్త—అదిదూబరకర్చా ! సరిలే. వేదబ్రాహ్మణులకు సంతర్పణలకింద, సంభావనలకింద, వస్త్రదానములకింద విశేషముగ కర్చుపెట్టినారు. ఒక్కబ్రాహ్మణులేకాదు. ఆనాఁటిజనులెల్లనైదుదినములక్కడనే పడితిన్నారు. అది ధర్మగుణమనిపించుకొనును గాని దూబరకాదు. ఎంతపుణ్యమున్న చందులో వేదములుచదువుకొన్న బ్రాహ్మణులకు, కర్మిష్ఠులకు, శాస్త్రిపేత్తలకు విశేషముగ నప్పుడు బహుమానములుదొఱికినవి. నాయనా ! పిల్లను మాయింటికే తిన్నగావారు రానీయరు. ఒక్కదేవీనవరాత్రములకు రానిచ్చుచున్నారు. మఱిదేనికీలేదు. మీమామగారీమధ్య వేసంగికిఁ గొన్నాళ్ళు సెలవుమీఁద వచ్చినారు. ఆయనవచ్చినదిమొద లెన్నోసారులు వర్తమానములు పంపఁగా బంపగా నప్పుడొకసారి పంపినారు. రెండువారములకంటె నెక్కువయుంచుట లేదని స్పష్టముఁగాజెప్పినారు. పదునాలుగురోజులు కాఁగానే యొకగడియ యుండదు. అందుకయి చీరలు, పండ్లు, పసుపు, కుంకుమ తెచ్చుటకు వర్తమానమునకు మనుష్యులనంపినాము. రాకరాక వచ్చినదిగనుక వెళ్లునప్పుడేమయిన నీయవద్దా ?

హేమ—అత్తయ్యా !. పోనీ ఉమమాయింటికి వచ్చుటకు వీలులేనియెడల నేనే మీయమ్మాయిని, పిల్లలను మీయింటికి ఉమను చూచుటకు బంపెదను.

అత్త—తప్పకుండ బంపునాయనా ! బిందు నాబిడ్డవంటిదే

గనుక పిలయినప్పుడెల్ల నన్నుఁజూచుటకు రావలసినదేకదా.

హేమ—అలాగేనచ్చుచుండునులెండి. ఈమయిక్కడ నింకనెన్నాళ్ళుండును ?

అత్త—ఏన్నాళ్ళుండునా! ఒక్కనిమిషముండదు. పర్ణమాసము నుండి సరకులురాఁగానే పంపివేయుదుము. మష్టిబ్రతము దగ్గఱకుసచ్చుచున్నది. అదియొక పెద్దకర్చు.

హేమ—అవు నవును.

అత్త—ఆమష్టినాఁడల్లునిఁ దీసికొనివచ్చి కట్నములు కానుకలిచ్చుట యొకయాచార మున్నదిగదా. ఏనాఁటిపెద్దలేర్పఱచినాకో యది మనము మానకూడదుగదా. సరేగాని నాయనా! నీపిల్లలు బాగున్నారా!

హేమ—చంటిపిల్లవాని కైదారుదినములనుండి జ్వరమునచ్చుచున్నది కాటాపునుండి మందుఁదెచ్చి వేయుచున్నాను. కొంచెమునెమ్మదిగానున్నది.

అత్త—మంచిపనిఁజేసినావు నాయనా! చిన్నప్పుడు పాపము బిందునకుఁగూడ ఈలాగుననే తఱుచుగా జ్వరముపచ్చుచుండెడిది. అది వట్టి యరపెడపిల్ల. ఏదోదైవానుగ్రహముపల్ల దానికడుపున రెండుకాయలు కాచినవిగాని, మాబిందు మొన్నమొన్నటి పిల్లకాఁటయ్యా? బిడ్డయెంతనెమ్మదియైన వనుకొన్నావు. ఆఁకలగుచున్నదమ్మా యన్నముపెట్టుమని నోరెత్తియడిగి యెఱుఁగదుగదా. నేపిలిచిపెట్టిన కద్దు. లేనిచోలేదు. మంచిసీళ్ళయిన నంతేసుమా నాయనా! నేనంతెపాగ్రణముకాదా దానికి. తండ్రిపోయినతఱువాత వాళ్ళత్తల్లి బెంగపెట్టికొని పీళ్ళసంకటణముఁ జేయుటయేమానినది. అన్నముతినిపించుటనేనే. బట్టలుకట్టుటనేనే. ఈమయేలాటిదో బిందుకూడ నాకాలాటిదే. అందుచేత నొకమాఱుపచ్చి చూచిపొమ్మను నాయనా!

హేమ—అయ్యో! తప్పక వచ్చిచూచెదను.


అత్త—కొందఱి నవరాత్రులకు బిందు మాయింటికివచ్చి యూనాఁడే వెళ్ళిపోయినది. ఈసారి చుట్లుచేయక రెండుదినములుంచు. అది మాయింటికూఁడపడుచు. పూజాదినములలో మాయింట మాత్రోపాటుండి పనిపాటులలో సాయముచేయునలసినదే. ఆత్రొక్కిన్నదికో జులెంతపని. ఎంతపని. చుట్టుపక్కల రెండుమూఁడు కోసులదూర ములోనున్న పల్లెలలోనివాండ్రందఱు దేవీవిగ్రహముఁ జూచుటకు మనుషమంచలుగా వచ్చిపడుదురు నీవుకచ్చేరి చావడికివచ్చి, చావడినుండీయే వెళ్ళిపోవువాఁడవు కనుక లోపలపనితొందఱలు నీకుఁదెలియవు. తెల్లవాఱుజామున గాడిపొయ్యిలో నిప్పంటించి, హండీలెక్కించి, మధ్యాహ్నము మూఁడుగంటలవఱకు వార్చి పోసినను నిజముగానో క్కమెతుకైన మిగిలెడిదికాదు. ఏమిజనము! ఏమియన్నదానము! లెక్కపెట్టశక్యమా?

హేమ—చెప్పవలెనా. నాకుఁదెలియదా? ప్రతిసంవత్సరము జరుగుచున్నదే పూజాదినములలో మాయింట నిరతాన్నదానము జరుగుట యెవ్వరెఱుఁగరు?

అత్త—అయ్యోనాయనా! పెద్దలమర్యాద నిలువబెట్టవద్దా. అందుచేత మామూఁపుగారట్లు చేయకపప్పదు. అందఱిపూజలు చేయుచున్నారా? మాటవరుసకు జెప్పుచున్నాను నీవుట్టుకునీవు పూజచేయక పోయినను బాధలేదు. కొంచెము పేరుప్రతిష్ఠలు గలవానుగనుక మామూఁపుగారు చేయకపోయినయెడల లోకులు నిందింతురు. మఱియిక వంశముగొప్పదికనుక దానిపూర్వగౌరవము నిలువవద్దా.

ఈవిధముగ మల్లికవంశ గౌరవమునుగూర్చియు, మనుమయత్తవా రగుధనపురము వారివైభవముం గూర్చియు, తనభాగ్యమును గురించియు, దేవీనవరాత్రులకు,దనయింటజరుగు పూజలగురించియు నెం

తనేపటినఅకామె తెంపులేకుండ బ్రిసంగించినదో యనుమచెప్పేజా
లము. పాపము ప్రొద్దుపోవుటచే హేమచంద్రుని కన్నులు నిదాశ్రిశ
మున మూతలు పడుచుండెను. అందుచేత నతడు తత్తగారి యంతము
లేనిసోదెనంటి సంభాషణమునకు విసుగుఁ జెంది, యామె యేమను
కొన్నను సరే యని రెండుమూఁడు మాటలు గట్టిగ నాపులించెను.
ఎంత విసుగజెందిన నామె తనగొడవ మాననందున బాగుండదని
హేముఁడు నడుమనడుమ నామె యడిగిన ప్రశ్నములకు నవు నవు
నని యుత్తరమిచ్చు చుండును. ఆయుత్తరమునుబట్టి తనమాట లల్లుఁడు
శ్రద్ధగా వినుచున్నాఁడని, యాయాసము లేనిగుట్టమునలె తనకథ
నామె మఱింత సాగనిచ్చుచు వచ్చెను. అప్పటికి పదిగంటలు దాటెను.
నిదాశ్రిపరవశుఁ డయిన హేమచంద్రుని యనృష్టవశమున వారు మాటా
డుచున్న గదితలుపువద్ద నందెల చప్పుడయ్యెను. ఆధ్వని జీవనదివంటి
యామె కథాప్రవాహమున కడ్డుగట్టయ్యెను. ఉను, ధనపురపు ధనే
శ్వరకుటుంబమువారి కోడలు కావున వెలలేని బంగారునగలు, రతనా
లతొడవులు మేనంతట, మెఱియుచుండ జరీ ముద్దవంటి చీరఁ గట్టికొ
ని సొగసులు గుల్కునట్లు మందమందగమనములతో గది బ్రవేశించి
కుశలప్రశ్న మడుగుటకు హేమచంద్రునియెదుట నిలిచెను. ఆమె
యిరువదియేండ్లది. మేనిచాయ శుద్ధసువర్ణమువలె పచ్చనై లావణ్య
ము గ్రిక్కుచుండెను. నవయౌవన ప్రాదుర్భావము చక్కదనమునకుం
దోడగుటంజేసి యాగ్రామమున నామెతోఁ బోల్పఁదగిన విలాసవతి
లేదు. కాఱుమబ్బులవంటి తలవెండ్రికలను సిగ జుట్టికొనియెను.
చందమామ నేలు విశాలఫాలభాగమున రతనపుంబొట్టు మెఱి
యు చుండెను. సిగమీఁద వజ్రములు చెక్కిన బంగరుతుమ్మెద
యమర్పఁబడెను. చేతులనున్న పోచీలు కంకణాలు మొదలగు బంగా
రుజితలు వర్ణింపఁదనలవి గాదు. నడుమున వడ్డాణమునకు బదులు మేలు



రెండవ గడియలో కాత్రి యుండగా లేచి ముఖప్రక్షాళనాదులు త్యంబులు దీర్చుకొని స్నానమొనర్చి జపముజేసికొని సిద్ధముగుండెను. అంతలోఁ గుమారుఁడు మేలుకాంచి తల్లినిఁ దోడ్కొని రేవు దారిఁ బడి నదియొడ్డునకుఁ బోయెను. అప్పుడే సూర్యోదయమయ్యెడిని నలంకరించి గంగానదిలోఁ బ్రతిబింబితము లగుచున్న యూరిలోని పుర శాలాయశిఖరసౌధములమీఁద బంగారుమేలిముసుఁగుఁ గప్పి నో యన మెల్లమెల్లఁ గనకాంతిఁ బ్రసరింపఁజేసె గంగ ప్రదక్షిణంబు చూచినట్లును, కాశీనగరమునకలె నయోధ్యానగరముగా భక్తిజనకముగా గనఁబడుపట్టణము పర్యంచమున మఱియొకటి లేదు. దేవాలయముయొక్కశిఖరము లాకాశమండలమును భేదించికొని పోవుచ బ్లున్నతములై చూడ నెంతో మచ్చటగా నుండును. అపుడుగన పీఠికనున్న దేవాలయంపు మెట్లమీఁద నెక్కువాఁడు. దిగుచాపునై తీర్థమాడు లెక్కకెగక యుండిరి. విశాలగర్భము గల యన్నపూర్ణాదేవియొక్క పుణ్యజలంబులు గుళ్ళయొక్కయు, గోపురములయొక్కయు, మేడలయొక్కయు ముం

రెండు గడియలు కాత్రి యుండగా లేచి ముఖప్రక్షాళనాదులు త్యంబులు దీర్చుకొని స్నానమొనర్చి జపముజేసికొని సిద్ధముగుండెను. అంతలోఁ గుమారుఁడు మేలుకాంచి తల్లినిఁ దోడ్కొని రేవు దారిఁ బడి నదియొడ్డునకుఁ బోయెను. అప్పుడే సూర్యోదయమయ్యెడిని నలంకరించి గంగానదిలోఁ బ్రతిబింబితము లగుచున్న యూరిలోని పుర శాలాయశిఖరసౌధములమీఁద బంగారుమేలిముసుఁగుఁ గప్పి నో యన మెల్లమెల్లఁ గనకాంతిఁ బ్రసరింపఁజేసె గంగ ప్రదక్షిణంబు చూచినట్లును, కాశీనగరమునకలె నయోధ్యానగరముగా భక్తిజనకముగా గనఁబడుపట్టణము పర్యంచమున మఱియొకటి లేదు. దేవాలయముయొక్కశిఖరము లాకాశమండలమును భేదించికొని పోవుచ బ్లున్నతములై చూడ నెంతో మచ్చటగా నుండును. అపుగున పీఠికనున్న దేవాలయంపు మెట్లమీఁద నెక్కువాఁడు. దిగుచాపునై తీర్థమాడు లెక్కకెగక యుండిరి. విశాలగర్భము గల యన్నపూర్ణాదేవియొక్క పుణ్యజలంబులు గుళ్ళయొక్కయు, గోపురములయొక్కయు, మేడలయొక్కయు ముం

వతిభాగములఁ బడిపి పావనముఁ జేయుచుండుఁ. అనేక దేవస్థాన
ములనుండి గంటలమోగ్రితలు శంఖనాదములు గంభీరముగ నీవరి
నున్నవారి కాప్తభాతనయుమున వినవచ్చెను. ఎఱ్ఱనిమొకక్కలు, తెల్లని
గొడుగులు మార్గమున నృగ్గోచరములయ్యెను. అదినఱి కెన్నఁడు వట్టి
ఎట్టణముఁ జూచి యెఱుఁగఁడు కావున శరచ్చంద్రిక చిల్లి కాశికానగ
రదివ్యశోభవర్ణనము చూచినతోడనే హాస్యమునకుఁ బద్మతేమునకుఁ బ
రమశివ్వీమునకుఁ భోనయొచ్చెను సంసారసంబంధములను దెగఁగోసి,
బంధువ్రజ విడనాడి, భూలోకస్వర్గమయిన యమ్మహానగరమున ధర్మ
కార్యములఁ జేయుచు. ప్రతిక్షణత్వరయై తన జీవితమునంబలి చరమా
వస్థ గమనం బలంచిన మోదమూవితంతుష్ణనకు సాధారణముగా నిహా
లోకవైభవ మేదియు సంపూర్ణంపలేని యభోకసామాన్య సంతోషము
కాశీసంపర్కముపలనఁ బ్రాప్తకి గలుగుచు. అమాయాంకురా లయిన
యాఁకువ్వ, నదిరొమ్మున నిల్చి దాని సుహాసుహాసుం బలంచి చూచిన
దిలో స్నానముఁ జేయునట్టిభాగ్యమును, ప్రస్ఫుటీతీరమునందున్న కాశీన
గరముఁ జూచునట్టిభాగ్యము భగవంతుఁడు మహోపగ్రహము పెట్టిన
వనకుఁ గలిగించి జన్మము సఫలముఁ జేసినందుకుఁ బట్టరానిసంతోష
మొంది యాసంవత్సరాహ్నముల విడిచెను.

కాలేజులో సింగ్లీషుఁ జదువుకొనుచున్న నవనాగరకుఁడయ్యు
శరచ్చంద్రుఁడు కూడ నన్నగరవైభవమును మొగటిసారి కను
గొనినప్పుడు మహోద్భుతము నొందెను. ఆర్యులకళలకు, కీర్తులకు, మత
ములకుమౌలికొతారని చెప్పఁబడిన యాస్థానమునుఁ జూడ మూఁడుపేట వం
పత్సరములక్రిందటి జిజ్ఞాపక్షిజ్ఞాడులు వాసితలపుఁన బొడమెను. ముప్పది
శతాబ్దములక్రిందట నుత్తర హిందూస్థానము భారతరాజ్యానాదు
బుగు నితిహాసములతో బ్రసిద్ధికెక్కిన కౌరవపాంచాలురయొక్కయుఁ
గోసల విదేహులయొక్కయుఁ బరిపాలనక్రింద నున్నప్పుడు కాశీరాజు

లుపాండిత్యమునకుఁ బ్రతాపమునకుఁ బేరుపడియుండిరి. పురాతనము లైన యుపనిషత్తులుఁ గూడ నేఁటికిఁ బ్రసిద్ధులగు కాశీరాజుల చరిత్రములను జ్ఞప్తికిఁ దెచ్చుచున్నవి. సుహోత్ముఁడగు గౌతమబుద్ధదేవుడు మొట్టమొదట నేవనమునందు నిష్కలుషములగు తనసిద్ధాంతములను జనులకు బోధించెనో యాలేఁడితోఁట సారణాథ మునియొద్ద పేరుతో నీవారణాసియందే యున్నవని బౌద్ధమతగ్రంథములు చెప్పుచున్నవి, ఈనగరము శివునిత్రిశూలాగ్రమందున్న దనియుఁ బ్రళయకాలమం దుఁ బండ్రెండుగురుసూర్యులు మిండటనొకసారి వెలుఁగుచుఁ బ్రపంచ మును భస్మపటలముఁ జేయునొఁడును, బుష్కరావర్తమేఘములు పొడ చేయుంబనళ్ళు వర్షమును గురిసి ప్రపంచమును ముంచునొఁడును వార ణాశికి రవ్వంతయేని భయంబు లేదని పురాణములు పలుకుచున్నవి. ఆయువందలయేండ్ల మహాస్మదీయపరిపాలనము వారణాసీపురము నప్పు డప్పుడు తుడిపెట్టి యుండవచ్చును. కొన్ని దేవాలయములను నేలగూ ల్చియుండవచ్చు. కాని దుర్భేద్యమైన యాగ్యులమతవిశ్వాసము పర మతసహనము లేనియొకరిద్దఱు మహామ్మదీయ చక్రవర్తులచేతులలో లేదు. అందుచేతనే యెన్నిసారులు కొల్లపెట్టబడిన, నెన్ని దేవాలయ ములు నేలం గూల్పఁబడిన నీనగరము మూఁడు వేలసంవత్సరముల క్రిందట నెట్లుండెనో నేఁడును నట్లులే చెక్కుచెదరక యాత్రికులకు వందనీయమై, దర్శనీయమై, స్మరణీయమై, యొప్పుచున్నది. హిందూ దేశమందలి మహారాజులు రాణులు సమజన్మములు చరితార్థములు చేసికొనుటకు దానమున నొండొంగుల మించునట్లు లీపుణ్యనగరంబు న సత్రములు, చావళ్ళు, గుళ్ళు, గోపురములుఁ గట్టిం చి, నిరతాన్న దానంబులు నిత్యోత్సవంబులు జరుగునట్లు శాసనములఁ, నగ్రహారం బులు ధారాదత్తముఁ జేసిరి. నేపాళ భూపాలుఁడు దక్షిణదేశపుఁప్రభు వులు. మోల్కొండరాజ్యము యగునహల్యాబాయియు, సీకులదొర యగు

రణజితసింగును, గాశీనగరమునకుఁ బ్రస్తుతసాంవత్సరమున గల్గించిన యూన్యులు, పరిపంథమునం బనేకరాష్ట్రములు, పుట్టిపోయినవి. అనేక మతములు తలయెత్తి నశించినవి. కాని హిందూరాష్ట్రము, హిందూమతము మాత్రము నశింపలేదు. అందుచేతనే హిందూదేశము యొక్క ప్రాచీనమతము ప్రాచీనవైభవము జనులహృదయముల నేటికిని నాటినొనియున్నది.

శరచ్చంద్రుఁడు, తల్లియు నొకచిన్ననావ నెక్కి గంగదాఁటి శ్రీవిశ్వేశ్వరాలయ మందలిగంట, భగవంతుని యుదయకాలసేవలకు రావలసినదని జనులకు బిలుచుటకోయన మోగుఁగు చుండఁగానే స్నానఘట్టములవద్ద దిగిరి. కుమారుఁడదివరకే జాబులమూలముగాఁ గుదిర్చినయింటికిఁ బల్లింబీసికొని పోవం బలఁచెను. కాని యూనొకానొక పండపారవశ్యమున నేమాటయు వినఁబడదయ్యె. కన్నులకు మిఱుమిట్లుగొలుపుచున్న విశ్వేశ్వరాలయశిఖరము తప్ప మఱియేమిన్నుఁ గానఁబడదయ్యె. ఆకోవెల, జూచినతోడనే యూయన్నిదానికి ముఖ్యమని పరిజ్ఞానముఁ జేసి సింహద్వారమువద్ద ముఖ్యాజు చాగిలఁబడి లేచి యూలయముఁ బ్రవేశించెను. అప్పుడాయన మనసున బ్రహ్మచమే లేదు. గర్భాలయములోఁ జిరకాలమునుండి చూశ్రయించియున్న చీఁకటులను బోగొట్టనందులకు విచారించి చిక్కెనో యనునట్లు మూఁడునాలుగు దీపములు కళాకాంతులు లేక వెలుఁగు చుండెను. అర్చకుఁడు వేదమంత్రముల జదువు చుండెను. కంగుకంగుమని పెనుగంటలు మ్రోగుచుండెను. నానాజాతులతీర్థవాసులు కనువండువుగాఁ బ్రాంచుటకు గుంపులుగుంపులుగా విశ్వేశ్వరవిగ్రహముచుట్టుం జేరిరి. ధూప ధూపములు గర్భాలయము నావరించి విశ్వేశ్వరు నర్చించువారికన్నులు కనబడకుండఁ జేసి మెల్లగ ద్వారమునుండి యూవలకు వెడలిపోయి యూ కాశమునం గలియుచుండెను. పరితపనుమ్యుఁడుఁ దాను తెచ్చినపుష్ప

ములను సాయియొడుటనున్న పళ్ళెరమునఁ బడఁజేయుఁ జూచ్చెను, అచ్చ
టఁ డాబ్రువ్వులతో మహేశ్వరుం బూజించి, గంగానదీ పుణ్యజలం
బులు తీర్థవాసులపైఁ జల్ల వారు ప్రార్థనలుముగించి మోరిఁగొడుగుం
టలు మోరిఁగుచుండఁగనే నచ్చెదుకొరిత్త తీర్థవాసులు వచ్చుచుండఁ
గన్నే జగదీశ్వరుఁడగు విశ్వేశ్వరునకుఁ గడపటిప్రణామముఁ జేసి పో
చుందురు.

చరచ్చందురి డింగ్లీషుకాలేజిలోఁ బట్టపరీక్షకుం బదువుచున్న
వాఁడగుటచే గుడిలోనికిం బోక యూనలనే తల్లికొఱకుఁ గనిపెట్టికొని
యుండెను. పోవకున్నను మహాగంభీరములైన వేదమంత్రములు చెవిం
బడుటయు, భక్తిపరవశులగు తీర్థవాసుల సాష్టాంగ వందనప్రణాసము
లుఁ గంటబడుటయు నతఁడుగూడ మనసుకఁగఁగ లోలోపల విశ్వేశ్వరుఁ
బ్రార్థించె. క్రైస్తవమతబోధకులయొక్కయు డింగ్లీషు నేర్పునుపాధ్యా
యులయొక్కయు బోధనలు హిందూవిద్యార్థుల మనస్సులనుఁ దూర్వా
చారములనుండియు బ్రాచీనమతమునుండియుఁ దిప్పి వానియెడ ద్వే
షముగల్గించెను కాని, యిటీవల నవీనమైన మతము దేశమున బయలు
వెడలి యతిపురాతనములైన యుపనిషత్తులలోని ధర్మములే యార్యుల
ధర్మములనియు నవియే విశ్వసింపఁదగిన ప్రమాణములనియు హిం
దూబాలురకు బోధించుచున్నది. వేదాంతశాస్త్రముం బనగాఁ నుప
నిషత్తులలో గంభీర వాక్యాల-నోఁ దొణుదొల్తఁ జెప్పఁబడినవనియు
నీనాఁటి హిందువు లవలంబించుటకుఁ బ్రయత్నము సేయుచున్నది
యునగు పరిశుద్ధాస్తికమతమును నిరూపించుటకు గ్రీకులు, పారసీ
కులు క్రైస్తవులు పోరాటంబులు సలిపిరి కాని యవియెల్ల వ్యర్థము
లయ్యె.

శరచ్చందురినితల్లి యన్న పూర్ణాలయమునకుఁ దక్కిన ముఖ్యా
లయములకుఁ బోయినపిదపఁ గాని బనజేరుట కిష్టపడదయ్యె. మొత్త

విధేయుఁడైన యాకుమారుఁడు తల్లివెంట జనసమూహము నడుమ నుండి సన్ననిసందులలోఁబడి యొకగుడినుండి మరియొకగుడికిఁబోయెను. ఆసంతుల కిరువంపుల మేడలు మిద్దెలు శ్రీకిక్కిరిసి యుండెను. వాటి వివాద నానాదేశములనుండి వచ్చిన నానాజాతి స్త్రీపురుషులు వలువిధములగు చిత్రవస్త్రములు ధరించి, పలుభాషలు మాటలాడుచుఁ గ్రిందనడుచువారిం జూచుచు నిలిచిరి. దుకాణదారులు తనుమధ్యాహ్నములలో బిక్కుమ్ము, పస్పు కూరగాయలు మొదలగునవి గంపలలోఁ బోసి యమ్మజూపిరి. ఆసన్నసంపులనుండి యోఁబోతులు పర్వతాయురుఁగులనివాఁది యంగళ్ళలో నున్న బియ్యము, ధాన్యము వీలయినపుడు నోరిడు తీసి బొక్కుచు నెవఁడోలికిం బోక, నెవ్వరిచేత నదపుసేయుఁబడక స్వేచ్ఛగాఁ దిరుగుచుండును. ఎఱ్ఱనిజరీపల్లుచీరలు కట్టినాని మహారాష్ట్రస్త్రీలు, కొంగులు వ్రేలాడ విలువకోకలు గట్టిన బంగాళస్త్రీలు, నేలఁ దాఁకునట్లు పావడలం గట్టినయుత్తరహిందూస్థానస్త్రీలు దారిలోఁ జెట్లకిందను, దేవాలయములలోను గనంబడు దేవతావిగ్రహములకు డబ్బులు పళ్ళు నమర్పించుచుఁ గలసి మెలసి తిరిగిరి. దేవాలయమునిండ బూడిదఁ బూసికొన్ననన్యాసులు, గోపిచంద నము మొగము నిండ మెత్తుకొనిన భక్తులు, తీర్థవాసులగౌరవంబున కును దానంబులకును, బాత్రులైరి. ఈవిధముగ నెగతెఱపి లేక తీర్థ స్థానములతో నిండియున్నను వారణాసియందు నన్నినగరములందునలె వాణిజ్యము నిశ్శేషముగఁ జరుగుచుండును. అంగళ్ళు యూరప్రాంతమందు నాసియాఖండమందుఁ బండినసరకులతో నిండి యుండును. గొప్పవర్తకులకోఠీలు హిందూదేశమంతకు హుండీలు వ్రాయుచు నితరవర్తకులహుండీలు చలామణి చేయుచు నుండును. నూలుగుడ్డలు, పట్టుబట్టలు, కెండిబంగారునగలు, కట్టాణిముత్యములు, జాతిరత్నములు, జయపురపునినువపాత్రలు, కాశీరాగిసామానులు, మూఱుమూలనందలలో సైతము కొట్లలో నమర్పబడి బాటసారులకు వెలకు దొరకును.

దివ్యస్థలసందర్శనము ముగించి మధ్యాహ్నము తిరిగినపిమ్మటఁ దల్లికొడుకులు మరల నొకసారి స్నానము చేయ వలయు నని గంగవై పరిగిరి. గంగలోపలనుండి పైవఱకు నున్నమె ట్లున్నియు స్నానార్థమై వచ్చినయాఁడువాండ్రితో నిండి యుండెను, పురోహితులు, పండాలు భాగ్యనంతు లగుతైర్థికులవెంటఁ బ్రతిదివ్యస్థలమునకుఁ బోవుదురు. బ్రాహ్మణులు స్నానములు చేసి గంగలో మొలబంటినీళ్ళలో నిలిచి జందెములు చేతఁబట్టికొని మంత్రములు చదువు చుండిరి దశాశ్వమేధఘట్టముపైఁ దున్నమణికర్ణికా క్షేత్రమునొకఁ బెట్లు శాగీరధీపుణ్యజలములలో మునిఁగి బవాజన్మసంచితమైన పాపమును గడిగివేయ దలఁచు తీర్థవాసులయొక్క కాళ్ళరావుడుచే నటేగి పోయెను. బాము బ్రాహ్మడువేళ కా మాతాపుత్రులు బనఁజేరి యేదోయింత వండికొని తినిరి. పాపమాయిల్లాలు భర్తృవియోగమైనతరువాత నంతటియాసం దనుఁ బొందినదిన మదే తప్ప యొండు లేదు. పతి కాలధర్మము నందినదినము మొద లాపె కాశికానగరమునకుఁ బోయి యచ్చట నుపవాసములు, పుణ్యకార్యములు, దానధర్మములు, దేవతాదర్శనములుఁ జేసి జీవనము గడప వలయునని తలంచినతలంపు నేఁటికి సఫలమయ్యె నని సంతసించెను.

శరచ్చంద్రుఁడు తల్లితోఁ గలసి మూఁడురాత్రులు, మూఁడు పగళ్ళు, కాశికానగరమున గడపెను. తనయూర నున్నపుడే శరచ్చంద్రుఁడు కాశిలోఁ దన తల్లికొక బస కుదుర్చుమని యొక పండాబ్రాహ్మణునికి వ్రాసి యున్నందున నతఁడు వారు వచ్చినప్పటికి నదిపొడ్డున నొకమేడలో రెండవయంతస్థువిశాద రెండుగదులు కుదిర్చియుంచెను. ఆపండాబ్రాహ్మణుఁడు ప్రతిదిన మాపెవెంట దివ్యస్థలముల కన్నిఁటికరిగి, పురోహితుఁ డయి సహాయుఁడయి, హితోపదేశకుఁడై పెలంగుచు వచ్చెను. తీర్థవాసులు పుణ్యక్షేత్రములను జేరఁగానే,

వండాబ్రాహ్మణులు వారికి బసలు గుదిస్చి సౌఖ్యము లొడగూర్చి వారిచ్చుస్వల్పధనములు గ్రహించి సతతసింతురు. ఈబ్రాహ్మణులు క్షేత్రములకు వచ్చుతీర్థవాసులపేళ్ళన్నియు వ్రాసికొని వంశపరంపరగాఁ దమ పుత్త్రపౌత్రుల కిచ్చిపోవు చుందురు. ఈబాబికాలలో మనపూర్వులెవ్వరు తీర్థయాత్రలు చేసికో వారినే స్మరింతును. ఇట్టిపండాలు, కాశిలోఁ, బ్రయాగలో, మథురలో, బృందావనములో ననేకులున్నారు.

ఆపండా కరచ్చందస్సిఁజెల్లిసమిత్ర మొకవంటలక్కనుఁ గుదిర్చిఁ గాని యాయప్ప యామెచేతినంట దిన నిష్టపడక స్వహస్తపాకము జేసికొని వితంతువులకు విధింపఁబడిన యేకభుక్తమును జరపెను. అందుచేత స్నానంటకత్తె పనికత్తె యగుటకు మాటు మునలమ్మకుఁ జెలిఁకత్తె వలె నుండి సాయ ముండుట కుపయోగించెను. ఇట్లు మూఁడురాత్రులు మూఁడుపగళ్ళు గడచుటయు మునలమ్మ నాలుగవనాఁ డుదయమున స్నానము జపము ముగిసినపిదపఁ గొడుకుం బంపివేయవలసి వచ్చినందుకు మిక్కిలి విచారగ్రస్థయై కొడుకుం గలిసి విశ్వేశ్వరాలయమునకుఁ జని దేవతాదర్శనకాలము సమీపించినదసి తెలుపుటకు హొర్రిఁగు చున్నహుంటానాదము విని తీర్థవాసులు మంచమంచలుగా లోనఁ జొరఁబడుచుండఁగా నాకొ లోని కరుగఁజాలక కొడుకున కెదురుగా నిలిచియుండి ముడుతలు వడినముదిచెక్కిలనుండి కన్నీరు సోనలుగాఁ బ్రవహింపఁ గొడుకాకసే పూగకుండి విశ్వేశ్వరు నుద్దేశించి యిట్లు వేఁడుకొనియె. ,,ఓవిశ్వేశ్వరా ! సంసారబంధములనుండి విడిపోవుట మిక్కిలికష్టము. ఈదీనురాలు నీపాదసేవలే యేమటిక సేయు నట్లు కటాక్షింపుము. ఈసేవకురాలియేకపుత్త్రుఁడు సంసారయాత్రలోఁ గష్టములపాలి బడకుండునట్లు దీవింపుము.,,

అంతట శరచ్చంద్రుడు తలపంచి తల్లియొడిలు నిలువబడు టయు నమూర్తాత్మదేవత కొడుకుతలపైఁ జేయి వైచి, నిమిరి, యాశీర్వ దించి యిట్లనియె "నాయనా! వెళ్ళు మీ నాయనగారు నడిచినధ ర్మమార్గములనే నడువుము కులగౌరవము పెద్దలపరువు ప్రతిష్టలు నిలువంబెట్టుము. పాపము మీ యమ్మకుఁ గాళి నోరు వాయి యొఱుగనిది దాని నేలాగున కనిపెట్టికవో. నేను నీకు వేఱే చెప్పనక్కఱలేదు. దాని భారమే నీది హేమచంద్రుడు, బింబ, సుధ నీతోఁ జిన్నప్ప టినుండియుఁ స్నేహము చేసినవారు కదా. వారంవతి కిష్టుఁడవై యొప్పటినలె నుండుము. వెళ్ళు నాయనా! వెళ్ళు ఈకాలఁపుచదువులు చదువుకొని, గొప్పవాఁడవై యుద్యోగములు చేసి, భీడ్డలతండ్రివై భగవంతుని పాదములే నమ్ముకొని యుండుము. అపరిభువే మన కన్ని కష్టములు బాటింపఁ గలవాఁడు నాయనా! మీ యమ్మనూట నీఁక తలపెట్టక యామె నీపుణ్యస్థలములో విడిచి పొమ్ము. మనశాస్త్రము లలోఁ బెద్దలు విధించినధర్మములను, జపతపములను జేసికొని, యీ గంగామృతమే పరితిదినము దాగి కాలక్షేపము చేసి మీ యమ్మ తన యస్థికల నీగంగలోనే కలుపుము. ఈండీగి! నీవెక్కడ నున్నను మీ యమ్మదీవనలు నీవెంటనచ్చి నిన్ను గాపాడును. అని మఱి యు నేదియో యనఁబోయెను కాని దుఃఖ మంతకన్న నామెను బలుకనిచ్చినది కాదు. శరచ్చంద్రుడు సహజముగ ధైర్యముగల పడుచువాఁడయ్యుఁ దల్లికడ సారివలుకులకుఁ బ్రత్యుత్తర మీయలేక యామెయడుగులపైఁ బడి వెక్కివెక్కి యేడువసాగెను. అంతలో విశ్వేశ్వరాలయములోనిగం టలు భంగుళంగని మ్రోగియఁ జొచ్చెను. వేదపంక్తినాదములతో గుడి ప్రతిధ్వనిం బిచ్చెను, అవి వినఁగానే తల్లికొడుకులహృదయములు దుఃఖమును విడిచి భక్తిపరవశము నందొందినను. తల్లి కన్నీరుఁదుడుచుకొని "కిట్టీడ్డా! నన్ను విడువుము. ఆపల స్వామిసేవాకాల మయినది. నేను

గుడిలోనికిఁ బోవలదనును. ధర్మము నెఱవేర్ప వలసినప్పుడు పిఱికికండ విడిచి ధైర్యమునఁ బూనుము. వయ గలవాఁడవై పదిమందిచే మంచి వాఁడనిపించికొమ్ము. మీపూర్వులపద్ధతులే యనుసరింపుము. పెద్దల యాచారములే నడుపు, మని పలికెను. అనఁపుడు మాతృభక్తి యాపే శింప శరచ్చందుఁడు డామె కిట్లనియె. ,,అమ్మా ! నీకోరికపరిఁకార మొల్ల స్పుడు నడుచుకొనియెదను. నీయిచ్ఛకు విరుద్ధముగా సంచరించునప్పుడు నేను బ్రతుకకపోవుదునుగాక !,, అని పలికి మరలఁ దల్లియడుగులకు మొక్కి యామె పాదములు కనుల నద్దుకొని యామెసెలవుఁ గైకొని తననిమిత్తము కనిపెట్టుకొనియున్న నావ నెక్కెను. పడవవాండు వెంటనే యానావం దోసిరి. అది క్షణములో నావలి యొడ్డుఁ జేరెను.

మరల దేవాలయఘంటానాదము, వైదికమంత్రధ్వనియు బయలు దేఱెను. కాని యవి యాపుత్రివత్సలకు శ్రవణగోచరములు గావయ్యె ! సంసారబంధమునకుఁ బిక్క యాయిల్లాలు భగవంతునిసేవకై తము మఱచిన దీయొక్క నారియే. ఆమెధ్యానమంతయు నామెభూలోకసౌఖ్యాధారమై, కన్నులచందమామ యైనయాపుత్రిరత్నము మీఁదనే యుండెను. కన్నీఁటిచే మాంద్యముఁ జెందినయామెదృష్టి కొడు కెక్కిన యాచిన్ననావ కంటి కగపడినంతవఱకు దానిమీఁదనే నిలిచెను. అనంతరము గంటలు మోఁగుట మానెను. వేదపనసోచ్చారణములు ముగిసెను. ఉదయపరిభాకరుఁడు గోపురములమీఁద దేవాలయములమీఁద దనకాంతి పర్వజేసెను. ఆయవ్వ యాలయముఁ జొచ్చునప్పటి కామెమనను మనములో లేక పోయెను. ఆయినను జాలసే పామె విశ్వేశ్వరస్వామిం బ్రార్థించి పుత్రివియోగమునఁ బరు వెక్కినహృదయముతో మెల్లఁగ బసకుఁ జనిదేఁగెను.

సుధాశరచ్చంద్రిమము.

రెండవభాగము

ఎనిమిదవ ప్రకరణము.

పట్టణము.

బిందు—సుధా! నీ వీలాగున నొకసారి వచ్చెదవా?

సుధ—అక్కయ్యా! పిలుచు చున్నావా?

బిందు—అక్కను. ఆచీర నుదికినాను. అది యింటివిూదఁ నార వేయుము. నూతిదగ్గఱి నీళ్ళు పోసిగొని నిప్పంటించెదను. పాలది వచ్చు వేళ యైనది. అబ్బా! ఈనూతిదగ్గఱి స్నానము చేయుట నా కెంతో కష్టముగా నున్నది. మనయూరిచెఱు వెంతమంచిదే! హాయిగ నీళ్ళకో దిగి స్నానముఁ జేసి వచ్చును.

సుధ—(చిఱునవ్వు నవ్వి) కలకత్తాలో నేదిచూచినను నీకుఁ గిట్టదు. నాకిక్కడ స్వర్గముగో నున్నట్లున్నది. ఇది యెంతేమంచిపట్ట ణమే! ఆహాహా! ఆబజాఱులు ఆదుకాణములు, ఆపెద్దపెద్దమేడలు, అం తములేనిపేథులు, వేలకొలఁది మనుష్యుల గుంపులు, ఆగుఱ్ఱపుబండ్లు చూచి యెవరు సంతోషింపరు? మనకొళ్ళిచెఱువులో నిట్టిజేపైన నున్నవా?

బిందు—బజాపులకు దుకాణములకేమిలే. పల్లెటూరైవను మనయూరు మనకోటాకులయిల్లు స్వర్గము కాదఁటే! అక్కడ హాయి గనిట్టట్టు దిరుగ నచ్చును. మంచిగాలి వెలుతురు. దొడ్డిలో కావలసిన

న్నిపాదులు కూరలు గదా? తోటలో పూపుండిచెట్లు. ఈకలకత్తా యింటిలో నవి యెక్కడున్నవే? గుజ్జనులు బడిపిల్లలు భాగ్యవంతుల కుఁగాని మన కెందుకు. మన తోపెద్దయియుకయించ్లోండుకే. సరిగా వెలు తురైన లేదు. శుభ్రమైన గాలి రాదు. చుట్టాలనెవరినైనం జూడవల యునంటే పల్లకీలెక్కి తేలుపులు మూసికొని వెళ్ళవలెను. మన మిక్కడ నుంజరుములోఁ జిలుకలవలె నున్నాము.

సుధ—అక్కయ్యా! మనము నయికి వెళ్ళునప్పు డెన్నిచిత్ర ములు చూచుచున్నామో యాలోచించు. మొన్న బావ మనలను బండిలోనుక్కించి మ్యూజియమునకుఁ దీసికొని పోయినాఁడా! ఆహా యెన్నిచిత్రవస్తువులు చూచినామే యక్కడ! అక్కడ నుండి అవేవో తోటలలోనికి వెళ్ళినామా! అక్కడ చిత్రమైనపక్షులు జంతువులు మనము చూడ లేదూ? ఫిల్లు కదిలినామంటే, అన్నీ చిత్రములే.

బిందు—నాకెల్లప్పుడు బండ్లమీఁద తిరుగుట యిష్టము లేదు. మనయూరిలో బండి యొక్కవలసినయునరకమే లేదు. ప్రతిదినము పోతూఁగ నడిచి చెఱువునకువెళ్ళి స్నానము చేయుఁగలముకదా. అక్క డంచతీసి మన మెఱుఁగుదుము. మనల నంచతెఱుఁగుదురు. అంచఱు మనలం జూడనత్తురు. మన మందఱిని జూడఁ బోదుము. అక్కడ మన కేగోపా లేదు. పట్టణ మన్న వేరేగాని యీమహారణ్యములో నొకరి నొకరెఱిఁగినట్లు కనఁబడదు.

మధ—అక్కయ్యా? కొంతకాల ముంటే, ఇక్కడమనుష్యు లు పరిచయ మగుదురు. మొన్నను దేవీప్రసన్నఁడుగారినొకఁడు వచ్చి వారియాఁడవాండ్రను జూచుటకు రమ్మని పిలవ లేదూ! చంద్ర నాథుఁడు నిన్ను కొన్నిపండ్లు మిఠాయిలుఁ బంపినాఁడు కదా!

బిందు—నాకే కొన్నాళ్ళుంటే, ఎవరోకొందఱు పరిచయులు కాక పోదు రాయేమిటి? వాళ్ళు భాగ్యవంతులు మనము పేదవా

ళ్ళము. వాళ్ళకు మనకు మన లెట్లుకలియఁగలదు. వారు మనతో గౌరవముగా మాట్లాడుటయే మనకు గొప్ప.

సుధ—ప్రతిరో జుదయమున శేరచ్చంద్రుఁడు మనయింటికి వచ్చి అందరిమనుష్యులనుగురించి యన్నిసంగతులంగుఱించి చిత్రిచిత్రి ముగఁ జెప్పుచుండునుగదా ! అతఁడు పుస్తకములం జదివి యర్థము జెప్పినపుడు నాకూరకే విన వలయు ననియే యుండును.

బిందు—శేరచ్చంద్రునంతమంచివానిని మనము సాధారణముగఁ జూడము. అతఁడు పగలెల్ల పరీక్షకుఁ జదువుకొని పాపము సాయంకాలము తప్పక మనలం జూడవచ్చును. ఆతఁ డంతసేపు మనవద్ద నెంపు కుండు మనుకొన్నాఁపు ! మన మొంటిగ నుండి పోదుమని. అతఁడిక్కడ నున్నంతసేపు పుస్తకము లవతల పాఱవేసి మన సౌఖ్యములనే జూచు చుండును. అతనికి డబ్బున్నవాఁడ నని చదువుకొన్నవాఁడ నని గర్వము లేదు. అతనిది చాలమెత్తనిమనసు. ఈకాలంపుకుఱ్ఱవాళ్ళలో నటువంటివా ళ్ళుండరు.

సుధ—అక్కయ్యా ! పాలది వచ్చినది.

బిందు—(పాలదానినిఁ జూచి) ఈవేళ నైన కొంచెముమంచి పాలు తెచ్చినాఁవా ? లేక నిన్నటిలాగు సగమునీళ్ళు సగముపాలునా? కలకత్తాలో కావలసినన్ని కుళాయిలున్నవి. నీళ్ళకుఁ గొదవ లేదు కదా. ఇఁక పాల కేమిగొదవ. నీవు తెచ్చినవి పాటుకాఁపు. పాలరంగు నీళ్ళు.

పాలది—అమ్మా ? కామందులింటి పిల్లాటివా శిక్షానాండి. మోంచేసి నూడండమ్మా ! నుంచిదొంగ చెడ్డదొంగ మీకే తెలుత్తాది

బిందు—అవునేపిల్లా ! నే నెఱుఁగుదును. మాయింటిదగ్గఱి మాఆవు మూఁడుసోలలపా లిచ్చునది. అవే మాపిల్లలకు సరిపోవునవి. నీవు నేరుపా లిచ్చినను సరిపోవుటయే లేదు. ఎన్నికాగిన పిల్లలకాఁ

కలి తీరుటయే లేదు. కాఁచుటకు కుంకలోఁ బోసినప్పుడు నీళ్ళు పోసి నట్లుండును కాని పాలుపోసిన ట్లుండదమ్మ.

పాలది—అయ్యా ! మీ యింటిపాలంటివి యిక్కడెల్లాగొస్తయితల్లీ ! అక్కడావులు బయలకెళ్ళి కడుపునిండా మేసొస్తాయి. మంచి పాలిస్తాయి. ఇక్కడ డాళ్ళులను సాల్లోకట్టిపెట్టి రోజుల్లు మేపుతాము. కమ్మంచి సుంచిపా లెల్లా గిస్తాయి ?

బిందు—నిన్న మంచిపెరుఁగు తెమ్మన్నాను. తెచ్చినావా ?

పాలది—ఇదిగో నమ్మా తెచ్చాను. (అని గుప్పిడంతపిడ. తీసి యిచ్చెను.)

బిందు—అబ్బో ! యింతపిడత నాలుగుడబ్బులా ?

పాలది—నాలుగుడబ్బులికి కుఱెంతొస్తదనుకున్నారూ ! మీ కాకర్ని చూళ్ళోకి పంపించి కనుక్కోండి. ఇంతక న్నొవరైన నెక్కువిత్తే యిదూరికేనే వుచ్చుకొండి. మీవాడికుంటేనేచాల్నని దేవుళ్ళాడుకాము, ముండాదగా మీదగ్గతే చేత్తామండి.

బిందు—నుథా మూఁడమ్మా ! మీడాబులకలకత్తాపెరుఁగు మూఁడు. ఇది నాలుగుడబ్బులపెరుఁ గఁట, కొంచెమునీళ్ళు కలిపిపో మ్మో. లేకపోతే నీకైన నరిపోదు, ఎవరువారు ? డానీదా యేమిటి.

దాని—(ఎదుటికివచ్చి) అవునమ్మా నేనే.

బిందు—ఓసీ ! ఈరోజున బజారుకు కొంచెము పెందలకడ పొమ్మ. ఈవేళ మావారు పదిగంటలకే దొక్కడకో పెళ్ళనలె నఁట. త్వరగా వంట గావలె నఁట. ఏచేపలు తీసికొని రాఁగలవు ? మంచి కోయిచేప లేగలవా !

దాని—లేకేమి యమ్మా ! అయి పీరం. పంచికోయికాఁవ రెండుమూఁడు నాలుగుడబ్బు లుంటది.

బిందు—ఏమిటి ? అయితే కలకత్తామనుష్యులు తిండిలేనకుండ

ఊరకే బండ్లెక్కి తిరుగు చుండురా యేమిటి?

దాసి—తిన కేమం డమ్మా; కరుచు చేసుకుంటారు తింటాము మేము నాలుగుడబ్బుల శాపలు తెచ్చుకుంటాగుంటి. అదే సందాలా పొద్దుక్క గడుపుకుంటాము.

బిందు—అయితే మాగరుచేసధర యెంత?

దాసి—మాగరూ నూత్తెకమ్మా? అదొక్కొక్కటి నాలుగు డబ్బులో అయిదు డబ్బులో అటుడబ్బులో. బజారు నుండి పోతుం దమ్మా. కొనలేదు. మేము పల్లెటూలోళ్ళమే, అక్కడున్నప్పుడు సంతలో శాపలు కొనుక్కునోళ్ళం. ఆదరకే కలకత్తాలో రమ్మంటే వత్తామా? కొండుపూటలూ పట్టెడన్నం యేల్లొస్తాడు గనుక మీసాదాల్నీడని బతుకుతూ వున్నాం గాని లేకమోతే ఋణముండ గల్నాండి

బిందు—పరే వెళ్ళు వెళ్ళు. మట్టగిడస కాని బొమ్మడాయి కాని నీకు తోచి నది మరేదో మంచిది తీసుకురా! ఒకడబ్బు రొయ్యలు తీసుకురా! వాటితో పులుసు కాచవలెను. ఒకడబ్బు తోట కూరకూడతీసుకురా, మాయూరిలోనున్నప్పుడు మూడొడ్డిలో గావల సినంత బచ్చలికూర, ఎంతమందికో పెట్టి మేము తినేవాళ్ళము. బం గాళాదుంప లిక్కడ చాలఖర్చుము అవిచాలా తీసికొనిరాకు; వాటి బదులు కందో పెండలమో చాలు, చిలగడదుంపలో తీసికొనిరా! కొంచె మరటిదూటఅరటిపువ్వు తీసికొనిరా! యేమిపాపడువచ్చినదే, అమ్మా! అరటిదూట అరటిపువ్వు డబ్బుపెట్టి కొనవలసివచ్చినది. మాయూరిలో వరటిచె ట్లడవిలాగున పెరుగు చుండును.

అని బిందు పాలదానివద్దనుండి పాలు పెరుగు తీసుకొని డబ్బు లిచ్చి దాసిని బజారు కంపి పాలుకాచి మేడమీదికి దీసికొని పోయెను. అప్పటి కామెబిడ్డ లిద్దరు లేచిరి. ఆబిడ్డల కన్నముపెట్టి

పాలుతాగనిచ్చి పక్కలెత్తి యాహెగది యూడుచుకొనును అంతలో బాసి బజారునుండి కూరలు తెచ్చినందున బిడ్డల నాడించుమని చాని కప్పగించి తాను వంటయిల్లు బ్రవేశించెను. సుధ నరకు లంచిచ్చి మొక్కగారికి సహాయురాలై పైపని చేయుచుండెను. అందుచేత నామె బియ్యము కడిగి యిచ్చి కూరలు కోరిగి నూనె యుప్పు మిరపకాయ తాళింపుమనాళాలు చుట్టుకుగా నందిచ్చెను. చిందు వంటఁజేసెను.

పైనంభాషణలంబట్టి హేమచంద్రుఁడు సుధా బిందులంబోడ్కాని కలకత్తా నగరమునకు వచ్చినట్లు చదువరులకుఁ దెలియును. గదా! అతఁడట్లు వచ్చి కొన్నిదినములు శరచ్చంద్రునియింట నుండి తరువాత రెండంతస్తుల మేడనద్దెకు పుచ్చుకొని యందులోఁ బ్రవేశించెను. వారిని వేరింటఁ గాఁపురముచేసి సొమ్ము పాడుచేసికొనక తనతోఁ గలిసి యుండుఁడని శరచ్చంద్రుఁడు బ్రతిమాలెను. క్షమయునికి యాతనిచదువునకు భంగము గలుఁగజేయునని తలంచి వారక్కడ నుండఁజాలరి. అందుచేత శరచ్చంద్రుఁడే వారి నిమిత్తము భవానీపుర ములో నెలకుఁ బదిరూపాయలయద్దె కొకయిల్లు కుదిర్చెను.

అచిట్టుపక్కల మనుష్యుల నసేకుల శరచ్చంద్రుఁడు డెఱుఁగును. అందుచేత హేమచంద్రుఁడుగూడ వారికిఁ బరిచితుఁడయ్యెను అందులోఁ గొందఱు కలకత్తా హైకోర్టులో ప్లీడర్లు కొందఱు గవర్నమెంటుకచ్చేరీలలోను తెల్లవారి వర్తకసంఘములలోను గుమస్తాలు, కొందఱేయుద్యోగములు లేక సొంతయాస్తి మీఁదఁ జీవించువారు. కొందఱు చీనాబజారులోను బారాబజారులోనుదుకాణములు పెట్టికొన్నవారు. వీరుగాక యసేకులు తగినజీవనాధారము లేకయెప్పటికప్పుడే పట్టెయాళలు గొలువు నాపుపట్టణమున కష్టపడి పొట్టగడుపుకొను చుండిరి. భవానీపురములో సున్నభాగ్యవంతులు పల్లెటూరినుండి వచ్చి మగుణసంపదయు గౌరవమును గల హేమచంద్రుని మిక్కిలి యాద

రించి తేను దివ్యభవనముల కప్పు డప్పుడతనిని బిలుచుచు హృదయ
పూర్వకమైన మైత్రితోడ, దయతో, నాతనిం బలుకరించుచువచ్చిరి.
అప్పుడప్పు డాయనను కొందఱు విందులకుఁ బిలుచుచు నచ్చిరి. ఈవిధ
ముగఁ బరిచయము కృమముగ నభివృద్ధి పొందుటకు నతఁ డక్కడ
కొందఱు మిత్రులఁ జేర్చుకొనిరి. హేమచంద్రుఁడు తనభార్యవలెనే తనపి
ల్లలూరుసౌఖ్యమును, స్వేచ్ఛ యిక్కడ లేదని విచారపడుచుండును.
కలకత్తాలోనున్న నంపడిగొడన వానికి గిట్టక పోవుటచేఁ దనయూరిస్నే
హితులతోఁ గలిసియుండుటకు తనయూరిగొడవలు విసుటకుఁ గుతూ
హలముపడజొచ్చెను. కొత్త మిత్రులు తనయెడఁ జూపినదయ కతఁడు
నంతసించెను. కాని మేడలవట్టణమని చెప్పఁదగినకలకత్తాలో గొప్ప
వారికి భాగ్యవంతులకు సాధ్యమయినంతనతి కతఁడు దూరముగానే
యుండెను. హిందూదేశపు రాజధానియైన యీనగరమున నున్నగొప్ప
కాపు దొరతనమువారివలన గౌరనములు బిరుదులుఁ మెప్పులుబడయుఁ
దలఁచి పడెడుపాటులను హేమచంద్రుఁ డొకమూల కాపుర ముం
డియు సూక్ష్మబుద్ధి యగుటచేఁ గనిపెట్టి యాశ్చర్య మొందుచు
నచ్చెను. ఎక్కడఁ జూచినను గొప్పవారికి విందులు, వనసమారాధనలు,
నాట్యములు, సభలు, ఎక్కడఁజూచిన గొప్పకార్యముల నిమిత్తము
చందాలు, ఎక్కడఁజూచిన నున్నతపురుషుల స్తోత్రపాఠములు. జనుల
కెడ తెగని వినోదములు మనోహరాముఁ బుట్టించు వ్యాపారములు
గదా! ఈపర్యుత్సవములఁ జేయఁజేయఁ, నోపిక గల వేటికానిగురి
తప్పక యోటు తగిలి పడెడుజింకలనే, మనోరథములైన బిరుదులు
మెప్పులు చిట్టచివర కపేక్షించినవారికి వచ్చు చుండును. హేమచం
ద్రున కట్టియాశలు లేమి యట్టిపోకలం బోక యాబిరుదుల వేట
కాండశ్రమమాత్రము మాత్రము కనిపెట్టి యుక్తిపడుచు వచ్చె
ను. ఆతనికి విశేష లోకానుభవమే యున్నపక్షమున నీయుత్సాహము

కలకత్తానగరమందెగాక ప్రపంచమునం బ్రతిస్థలమునం దుండు నది
యు జ్ఞానపంతులుఁ బ్రశాంతులు పరోపకార్థము తనవలెనే జీవుఁ
దలంచువా రు పందెపు పరుగులవంటి యీవ్యాపారములపొంతం బోపరని
యుఁ దెలిసికొని యుండును.

ఎప్పటివలెనే జూనునెలలో వర్షములుకురియ నారంభించెను.
ప్రపంచమునందలి యితరదేశము లందువలెనే హిందూదేశమునందు
నూడ గాలిమార్పులు విలక్షణముగ గన్పట్టు చుండును. శీతకాలమం
దు, అనఁగా నవంబరునెలమొదలు ఫిబ్రవరినెలవఱకు నాకాశము
నీలమై మంచుకురిసెడు చలిగాలితో నిండియుండును. ఆకాలమున
గోధుమలు మొదలగు ధాన్యములు పండును. పండుగులు వ్రతములు
నోములు తీర్థయాత్రలుఁ జేసికొనుచు జనులిత్తరి మహోసంభరితులై
యుందురు. సాధారణముగా మార్చినెలలో వేసవికాల మారంభమ
గును. పశ్చిమోత్తరగ్రామములందు వీచువేడిగాల్పులు భూములా
ర్చివేయును. నానాఁటికి సూర్యుఁడు మంటలంగ్రక్కునట్లు తీక్షణుఁ
డై గ్రామంబులఁ బట్టణంబులఁ దపాతపా నొందఁజేయును. పడమటి
భాగముల నెన్నయొడారులనుండి వేడిగాడ్పులు వీచి శరీరంబుల
శోషింపఁజేసి జంతుప్రపంచమును నడపీనుఁగులను జేయును, కూలివాండ్రిల
సిపోదురు. దుకాణదారులు కునికిపాట్లు పడుచుందురు. పంటకాఁపులు
పెచ్చనూర్చుచుందురు. సూర్యుఁడు సహస్ర కిరణములతో దేశములు
దగ్ధము సేయునట్లుండుకాలమున జంతుజాలమెల్ల చైతన్యము దక్కిన
ట్లుండును. బంగాళాదేశమందు వేడితక్కువే కాని తేమ యెక్కువగ
నుండుటచే నావేడియే మిక్కిలి బాధకరముగ నుండును. జూనునెల
లో వానలు పడియఁగానే దేశము చల్లఁబడును. ఈవర్షములు రమా
రమిసాలుగునెలలవఱకు ననఁగా కార్తికమాసమువఱకు గుంభవృష్టిగ

గురియగును. ఈవర్ష ములచేత బంగాళాదేశమందు వేలకోలదిమెళ్ళనేల జలప్లావితముగం దున్నట్లుండును. పల్లెలు నదులమధ్యమందలిదీవ్ర లవలె కానబడుచుండును. కొఱువులు మడుగులు సరస్సులు జలపూరి తము లగుచుండును. నదులు గట్లనీరాదనుండి పొరలి ప్రవహించును. ప్రతి గ్రామమునందు నీడ నొసంగెడిచెట్లతోపులు దట్టముగనుండును. వరి చేలు విశాలము లగుమైదానములనీరాద మొదట నాకుపచ్చగాను పండినవిదప బంగారు పోతబోసినట్లు పచ్చగాను దర్శనీయములై పంట కాపుల నానందవార్ధి నోలలాడించును. వానలు పట్టణవాసులకు విశే షసౌఖ్యకరములు కావు. కావున మేఘుచ్ఛన్నమై నల్లనైన యాకాశ మువలెనే హేయచిందుర్నిమ్నహృదయము విషాదపూరితమై యుండెను. తొలుత భయపడినట్లే యారాజధానిలోఁ జగినయుద్యోగము సంపా దించికొనవలయునని యతఁడు చేసినప్రయత్నములు నిష్ఫలములఁ లయ్యెను. జీవనాధారములు దొరకక గిజగిజ తన్నుకొనుచు సర్వప్రయ త్నములం జేయుచు నొండొరులం గెంటికొనుచు నానాక్లేశములం బొందు చుండుజనులమధ్య తనమొగము జూచువారు తనకుఁ దోడ్పడువారు దొరకరని యాతఁడు నిశ్చయించెఁ జెందెను.

ఆతఁడు పట్టణమునఁ జూడ వలసినవారినిం జూచి చేయఁ బ్రయ త్నముచేసి గృహాభిముఖుఁడు వచ్చునప్పటికిఁ బరమపతివ్రతయు సాధు శీలయు నగుబిందు భర్తనివిూత్తమేదో మంచివస్తువు చేసి యుంచును కొఱుకుముక్కలు పుచ్చకాయబద్దలు ఊరబోసిన యుసిరికాయలు నిమ్మ వంగారసమునఁ జక్కెరయు కలపినచల్లనినీరు సిద్ధముజేసి బిందుమగ్గనికి వేసవికాలశ్రమను దీర్చుచుండును. అవి లేని కాలమునఁ గేవలతీవ్రతాపమున దుఃఖితుఁడు మనోవిషాదములనెల్లఁ దొలఁగించెడుబిందుసంభాషణలను విని సకలవ్యథలను భంగపఱుచును. సాయంకాల మైనతో

డనే బిందు తనయిష్టవిభిడ్డలం దీసికొని డాబామీాదికిఁ బోయి భర్త నమీపమందుఁ గూర్చుండి తమ యూరిమాటలు చలపెట్టి పరిశాంత మైనయూగారిమమునకును మనుష్యులగుంపు లనెడుమహోతరంగముల తోసిండి యున్న యీపట్టణ మహోసముద్రమునకును గలభేదముఁ జెప్పుచు నాతని వినోద పెట్టుచుండును. ఆజె తనయూర నున్నప్పటి కంటెఁ గొంచెము చిక్కెను. కలకత్తాలో నెల్లప్పుడు గాలి లేనిగదు లలో నివసించుటచేత మొగము వివర్ణమై విభానశూన్య మయ్యెను.

పరమమిత్రిఁడగు శరచ్చంద్రిఁడుమాత్రిము పరిపాయంకా లము వారినిఁదప్పక చూడవచ్చును. ఆతఁడు వాఁగానే టీందు వంట యిల్లు విడిచి యాముదపుదీపము వెలిగించి చాపపఱచి యాతనిఁజఁ గూర్చుండును. శరచ్చంద్రిఁడు హాసుచంపరిఁడు సుధాబిందులఁ గలిసి యిష్టగోష్టిలో సాయంకాలము సుఖముగ గడుపఁ చుండును. శర చ్చంపరిఁడు చాకచక్య మధికముగఁ గలవాఁడు. కాలేజీలో నేప్పుబడి విద్యార్థులమనస్సులమీాఁద ముద్రితము లైనట్లు నాటుకొను పరికృతి శాస్త్రిములు దేశచరిత్రిములు మొదలగు నాంగ్లేయ విద్యలంగూర్చి యతఁడు వినుఁగు విరామము లేక వారితోఁ జెప్పుచుండును. అప్పుడ ప్పుడు కలకత్తానగరమునొక్క సంపదలు దారిద్ర్యములు మహాసౌఖ్య ములు దుఃఖములు వర్ణించి చనుశ్చాకారముగ నుపన్యసింపఁ చుండును. అందు ముఖ్యముగ వన దేశస్థులైన మహానీఁయులు లోక్లోపకారార్థమై పడెడుపాటులం గూర్చి యుపన్యసించునప్పు డవ్వఁడు కంఠమెత్తి తీవ్ర మైనసలుకులఁ బలుకు చుండును. ఆ లోక్లోపకారులలో ముఖ్యముగ నేమహానీయుఁడు సంఘసంస్కరణమునకు బంగాళాభాపాభివృద్ధికిఁ జన జీవితము ధారవోసెనో యాఁవిద్యాసాగరుని, తన్మిత్రమే శరీరసౌ ఖ్యము గోలుపోయి ప్రాణములర్పించిన యుష్ణాకుమారునిఁ బలుమా ఱులుపరిశంసించుచుండును. బంగాళాదేశమందు క్షీరరాజారామమోహా

నరాయణుడలెనే యుత్తరహిందూస్థానమందు బరిశుద్ధాస్తిక మతమును బోధిం - శిదయానందసన్వతినిగూడ శ్లాఘించు చుండును. బంగాళాభాషలో ని - తపచనగానవ్యములు వారిసిస బంకించంచరిచట జయు నమృతమైనకవిత్వమునుజెప్పినమధుసూదనదత్తు, విద్యావిషయమున జనులకు గొతరికొరిత్త చవులు కొలిపిరని మెచ్చుచుండును. మఱియుం బరిపంచమునందలి యితర భాగములలో బిరిటిషువారి పాలనకరిందనున్నజనుల కేస్వాతంతరిక్ష్యములు కలవో యవిహిందూ మనదేశస్థులకుం గూడ నంపాదింపఁ జాల బరియత్నించిన రామగోపాలుడు మొదలగువారిని ప్రశంసింపరిని యుపన్యాసములను హేముఁడు తమ్మునిమాటల కలరు నన్నవలెనే విని సంతసిల్లుచుండును. చిన్నప్పుడు తొళ్ళచెఱువుగ్రామమున మామిడికాయలు జామిపండ్లు దొంగిలించిన కుఱ్ఱిడగు శరచ్చందురిఁడు కలక త్తాలో బహువిద్యలనేర్చి యింతవాడైనాఁడని పక్షపాతబుద్ధిగమన, తోబుట్టువట్లు మొతనిమెచ్చి పరిజ్ఞకు బిందు సంతసించుచుండును. మక మకలాడుచున్న చిన్నదీపము గలయాగదితో శరచ్చందురిని యుపన్యాసములను బిందు హేముచందురిలే గాక మఱియొక్కరుగూడ వినుచుండును. వికాసవంతమైన శరచ్చందురినిమొగము కనఁబడినతోడనే సుధ నిదారిహారములు మఱిచి చెఱుకమూల కూర్చుండి యాతనిపలుకులే

వినుచు నాతనివంకనే చూచుచుండును. దేశసేవలఁజేసిన లోకోపకారులను మెచ్చుకొనుచు వారినలెనే తనజీవితమును గూడఁ బరోపకారార్థము, గడుపదలంచినట్లు పలికెను. శరచ్చంద్రిని మృదుమధుర సంభాషణలను సుధ విని సంగీతము విన్నంత హాయిజెంది పరవశ యగుచుండును.

శరచ్చంద్రిఁదు మేఁలేసి తనయుపన్యాసములు సంపడిఁ బడి యొకప్పుడు చమురంతయుఁగాలి దీప మాఱిపోవునటకు రమారమి రెండుజాములరాత్రివఱకు షారికడనుండి నిధిలేక వారివద్ద సెలవు వుచ్చుకొని యొన్నో క్షమార్పణలు చెప్పి బయలుదేఱి నడుతరికాంతులుమాత్రమే గలయీనిశీథసమయమున నిశ్శబ్దము లగుపురవీధులం బడి తనయింటికిఁ బోవుచుండును. అప్పుడు కీందు హోమపంక్తులు చాలసే పగుటచేతఁ జల్లబడి బిరుసెక్కినయన్నముఁ దిని పండుకొందురు. సుధ మధ్యమునలె పారవశ్యము నొందినను మహానందముతో నిద్రించును. నిదానసమయములోఁ గూడ నిశ్శబ్దములైన తక్కినరెండు జాములలో నాఁటి చెవులలో మనోహరుఁడైన యొకానొకపురుషుని శాశ్వత కంఠధ్వనిను లమృతబిందువులవలె పడుచుండును.

రెండవప్రకరణము

కాలము గడచినకొలఁది శరచ్చంద్రినకు నూతనచైతన్యము గలిగినట్లుండెను. విద్యాభ్యాసనిమిత్తము పట్టాభిరామునుండి పోయి కలకత్తాయెఱఁగు పట్టణములలో నుండెనుబాలురు మనోల్లాసము లేక దొంగతోవినుఁతో జీవితము గడుపుచుందురు, ఇరుగ్గాండులలో నున్నట్లు హిందూదేశములో విద్యార్థులకు విద్య నభ్యసించుకళాశాలలోనే బస లుండఁజేసి గాఢమున చిన్నతేనలుండె. ఉద్యోగంపుత్రులకు జుట్టాలకుసు

దూరులై విద్యార్థులు గృహసంబంధ మైనసౌఖ్యము కాని కుటుంబములతో గలిసియుండుటవలన జనించెడు లాభములను గాని పొందక బడివిడిచిపెట్టగానే సాయంకాలమున గొంచెముసే పాటలాడికొనో కసరతు జేసియో బనకుఁబోయి సంవత్సరాంతమునందు రాఁబోవు పరీక్షకుఁ జదువుచుందురు. ఈపరీక్షలో విజయము కలుగుటయే జీవన మొకొక్క భవిష్యన్నిర్ణయమునకు నాధారమై యుండెను. హిందూదేశములో, విద్యార్థులకు నుపాధ్యాయులకు కళాశాలలోనేకాని యిటి వంటి సంబంధముండదు పిల్లలు విద్యార్థులపరివర్తనముల కనిపెట్టి వారి సతతం దిద్దుట కవకాశముండదు. గురుశిష్యుల కనోన్యపరిచయ మెట్టిదనఁగా, పిల్లలు బాలురు కలసి మెలసి చర్చలుచేయుటకుఁ గాని యాటలు వినోదములం బొద్దుపుచ్చుటకుఁ గాని తగినసంఘములు లేవు. ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలలోనే కలిసికొని పాఠములు చెప్పుదురు. అనంతర మావిద్యార్థులు పెనుగొడవలు గల బజారువీధినో జనబాహుళ్యము లేని సందుగొందులనో యుండు తమబసలకుఁ బోయి రాత్రి పొద్దుపోవునవరకును దెల్లవారుజామునను శ్రమపడి చదివి భవిష్యద్వృద్ధి కాధారమైన పరీక్షయం దాతీపేటకుఁ దమశక్తిని శాలమును వినియోగింతురు. దుస్సహమైన యీవిద్యాపరిశ్రమచే ననేకులు బడుచుతనమం దే కాలధర్మము నొందుచుందురు. అనేకులు బ్రతికియుండి పరీక్షలయందుఁ గృతార్థులై జీవచ్ఛవంబుల వలె దొరకినమువారికొలువులలో నేచిన్నయుద్యోగమో సంపాదించుకొందురు. బలిష్ఠమైన స్వభావము పొసగినతమైనబుద్ధి గలకొందఱు దుస్సహమైన యీబాధలలో నడఁగిపోక మోకతి సజీవనములోనే యుత్సన్నమైన మూర్ఛము వెడకికొని యున్మాదపూరితులై యాదరిద్రస్థితులకోసే గొప్పయాశలను హృదయమున నంకురింపఁజేసికొని పెద్దలై సంసారయాత్రలోఁ బ్రవేశించినపిదప దమకాలము శరీరము దేశమునకు

త్త ముపయోగింతును. అటి మహానీయులు మృతజీవులై దేశచరిత్ర మందు గనఁబడు చున్నారు.

శరచ్చంద్రుడు పట్టణములో నేకాంతజీవనముచేత ననేకులవలె బలహీనుఁడుగాక దేహదార్ఢ్యమునను నోజాస్సుగలవాఁడై బాగుపడెను కాని తఱచుగా నెవ్వరితో మాటలాడుట కిష్టముఁ లేక నేదో యాలోచిం చువాఁడుపోలెఁ జూచువారలకగపడుచుండును. తాళ్ళచెఱువుగ్రామము నుండి బంధువియోగియై వచ్చినయీతఁడు వానికంటె కలకత్తానగర ములో నున్న విద్యార్థి లెక్కలు నెక్కున పరిశ్రమఁ జేసియుండును. ఈతనివలె నుల్లాసము లేనివారు నుండరు. విచారమే యాతని స్వభా వమున కచ్చునుగ నరిపోయినట్లుండును; సాయంకాలమునఁ దోడిపిచ్చా ర్థులు షికారునకుఁ బోవునప్పుడు సయితే మిత్రుఁడిల్లు కదలక దీపములు పెట్టకమునుపు కనుచీఁకటి వ్యాపించు చుండఁగ దనచీఁకటిగదితో నిట్టట్టు పచారులు చేయుచు నాంగ్లేయుపుస్తకములలోఁ దనకిష్టుఁడైన సత్కవి గ్రంథమునుండీ యావేశము దెప్పించునట్టి పంక్తులను గొన్ని టిని గట్టిగ వల్లించుకొను చుండును. ఇట్లు శరచ్చంద్రుఁడు తనరహా స్యములను మనోరథములను లోలోనఁ జించికొనుచు దాను వేరొక ప్రపంచమున నున్నట్లు జీవించుచుఁ గష్టపడి విద్యాభ్యాసము చేయు చుండెను. చిరకాలవియోగ మైనపిమ్మట వెండితము నొకసారి చిన్నతన మందున్నట్లై సుధాచంద్రహాసం గలిసి యుండెఁగాభాగ్య మొడగూడుటచే శరచ్చంద్రుని జీవనమునకు నూతనతేజము కలిగె ను. ఆతనియభిలాషములలో నొకపూర్ణ గలిగెను చక్కనిజనకాలిని లాన మొకాంతజీవనముచే లోలోనడఁగి యున్నదృఢానురాగము గలయనువ్యానికి మనసువిరాఁడ బసచేసినట్టితర మనుష్యునికి మనస్సు విరాఁద బనిచేయదు; స్త్రీజనస్వభావమైన దయతో నిండినయొక్కమా టు యతని హృదయమును మరల్చును. స్త్రీసామాన్యాకర్షణ మగునొ

క్కయాదరణ మతని నానందపరవశం జేయును బిందుయొక్క సాధు స్వభావము నామెయాదరణము నామె కాతనియందు నాతనిగుణముల యందుఁ గలమంచి యభిప్రాయము శరచ్చంద్రిన కదివఱకెన్నఁడే యాఁడదానియందు గుదురనిగౌరవ మామెయందుఁ గలిగించెను. ఆమెశాంత స్వభావము వానిమనస్సున కొకకొత్త విశ్వాసము గలిగించెను. పేదతనముఁబో నానందనిలయ మగు నామెగృహము శరచ్చంద్రినివసతి నాకర్షించెను ఇట్లనేకవిశ్వాసము లొండొకకొత్త యానందతరిపరిచయమున బొద్దులు గడపఁజొచ్చెను. జన్మమెత్తినతరువాత నతడు యోగ్యురాలగు స్త్రీయాదరణ మబ్బియెఱుఁగ నండఁ గాఁగుట కిదియొ ప్రథమము. హాసచంద్రినకుఁ గలకత్తానగరము గొత్త తానఱుట చేఁ దనయన్నవాఁడు నెచ్చెలియగు శరచ్చంద్రిని రాకకుఁబడు నలరి వానిం దమ్మునికరణి నాదరింప బొచ్చెను. సుహృన్నరములేని చీఱు నళ్ళ్ళు నవ్వుచు నింటికి వచ్చినప్పుడెల్ల నప్పబావలుఁ బోలె శరచ్చంద్రి నాదరించు చుండును.

క్షణ్ణు లప్రయత్నముగ నేసుధమీఁదమృదువైనయనురాగమూర్తి హృదయమునం బ్రవేశించెను. ప్రభాతకాలమున నతఁడు గడిపెఁ చదువునిమిత్తము కూర్చుండునప్పు డామెనుండఁగ విగ్రహము వానిక న్నులయెదుట నిలువంబడినట్లె కానఁబడుచుండ ను పుస్తకములమీఁద ధ్యానము లేకప్పు డామెకొఱకుఁ ధ్యానము నిలుపుచు వచ్చెను. సునో హరములుగ నుండని ప్రాచీనదేశచరిత్రముల నంతకంటె రుచిలేని యీకాలత త్త్వ శాస్త్రములను జదువ నతఁడు బ్రియపట్టించుసపుడు మనసు వాటిమీఁద కరుగదయ్యె. పుల కాంకురములు మేనంతయుఁ బొడమఁజొచ్చె. కాలేజీ దరిఁజేరి నతఁడొంటిగఁ దిరుగునప్పు డు చెవిలో మ్మనుమనైన స్వరము లాతనికి వినఁబడ జొచ్చెను. తనమ నోరథంబులకుఁ దనయనురాగంబులకు నిలయమైన యాగృహమునకు

బ్రతిసాయంకాల మతఁడు పోవుచుండ వారింజూడ వలయునను కోరి కగాక యంతకంటె నెక్కువదేదో యాతనిని ముందుకు గొంటబ్రాచ్చె ను స్వప్నసౌఖ్యప్రదమగు రహస్యాభిలాషను దీర్చికొన వలయునని మఱ చేదోసనిఁ జేసినప్పుడు సయితము దానిని మఱచిపోయి,పరోపకార మునిమిత్తమే పాటుబడుచున్నట్లు మన మప్పుడప్పుడు తలంచుకొను చుందుము గదా! అందుచేతనే ప్రతిదినము సాయంకాలము చదు వుచ గట్టిపెట్టి ప్రియజనదర్శనము చేయఁదలఁచి శరచ్చంద్రుఁడు భవా నీపురమునకుఁ బోవుసప్పుడెల్ల క్రొత్తపట్టణములో నెవ్వరి నెఱుఁగక నొంటిగ నున్న తనయూహాపాఠ కుపకారము సేయ బోయినట్లే భావిం చుకొను చుండును. ఆగృహాంబునుండి యర్ధరాత్రిమున నిర్మనుష్యము లగు వీధులలో నడిచి యాతఁడు బసకుఁ బోవునపుడు తనసహాయ మపేక్షించివచ్చుటాలనిమిత్తము కాను చదువై బయలుదేఱి వెళ్ళినట్లత్త మనస్సు నంతుష్టిఁ జెంది సంతోషముఁ జెందుచుండును

ఒకనాఁడు శరచ్చంద్రుఁడు సాయంకాలమున నిర్గృహాము కుఁబోయినప్పుడు హేమచంద్రుఁడప్పటి కింటికి రాలేదు. బిందు వం టయిఱటఁ బనిఁజేసికొను చుండెను సుధ డాబామీఁద శరచ్చంద్రుని సమీపమునఁ గూర్చుండెను. అప్పుడు నల్లని యాకాశమండలమున నక్షత్రములు పజ్రములవలె మెఱయుచుండెను. నులయుమాపతములు చెట్లయాకులలి గపుఁజొచ్చె. పగటియెండల తపాకపాం బడినవాకికి చల్లగాలి యెంతో సౌఖ్యప్రదమయ్యెను. చీకటులు తఱుముకొని వచ్చుటచేత వినవిసం బయువెత్తి డాఁగుకొనునో యనునట్లు సూర్య బింబ మప్పుడప్పుడె పశ్చిమసముద్రమునఁ గ్రుంకె. నిశ్శబ్దమైన యాస మయమున సుధ లెక్కకు మీఱినయానక్షత్రముల కాంతిని మిక్కిలి యక్కజముతోఁ జూచుచుండెను. అల్లరి చంద్రబింబమునలె మెఱ యుచున్న సుధ ముఖారవిందముఁ జూడ శరచ్చంద్రునకు వలపు

కైవులు తలకెక్కెను. అదివఱకు పలుమాఱులు తేజోరాసులగు నక్ష త్రములఁగాంతిఁగూర్చి వారిరువురు ముచ్చటించిరి. శరచ్చంద్రుఁడదివఱ కెన్నోసారులు గ్రహరాజగు సూర్యనిచుట్టుఁ దిరుగుచు గగనమండల మును తేజోవంతముగఁజేయు గ్రహముల నామధేయముల నామెకుఁ జెప్పి మూఁడువేల సంవత్సరముల క్రిందటనే మన పూర్వజ్యోతిశ్శా స్త్రజ్ఞు లీగ్రహసంచారమును మిక్కిలి నేర్పుతోఁగనిపెట్టిరని బోధించు చువచ్చెను. నుతియు నక్షత్రము లనంతకోటు లనియు మనకన్నులకుం గనఁబడునవిగాక కానఁబడనివి కోటానకోటు ల్గలున్నవనియు దక్షిణది క్కునుండి యుత్తరదిక్కునకు వ్యాపించి మనకన్నులకుఁ దెల్లగ నగప డురేఖనే మనపెద్ద లాకాశగంగ యని చెప్పుదురనియు బలుమాఱు చెప్పి జ్యోతిశ్శాస్త్ర సంబంధములైన మనపూర్వగాథల నశోకముల నెత్తిఁగించుచు వచ్చెను. మఱియు సర్వనియామకుఁడగు భగవంతుని శాసనంబునఁ దమతమ కర్తవ్యములలో నుండుచుఁ గ్రమముతప్పకపం చారములు చేయుననంతగ్రహములం గూర్చి యుపన్యసించి యాగ్ర హములలో చిత్రవిచిత్రములగు బంతుకోటు లున్నవనియు లేవనియుఁ బండితులు నేయువాదములఁగూర్చి ప్రసంగించి జ్యోతిశ్శాస్త్రవిషయ మునఁ బాలజ్ఞానమును గలిగించెను. ఈయుపన్యానమువలన సుధ కొం త ప్రపంచమునఁ జూచినట్లు పంతసించెను. నక్షత్రములంగూర్చి కథలనేకములు నేర్చికొనినది. ఈజ్ఞానముఁ గలిగించినజ్ఞాననిధాన మైన బాలకునిముందు మునుపటికంటె సిగ్గువపోయిమము నిలిచెను. అట్లు కోంతసేపు చుక్కలవంకఁజూచి యామె సంతసించి "ఈచాత్రి నీవ్రు నక్షత్రముల గుఱ్ఱించి చెప్పుట లేదేమి? వాటింగూర్చి నీవు చెప్పుచుం డఁగా నాకు వినవలెనని యున్నదని శరచ్చంద్రునిం బలుకరించెను. శరచ్చంద్రుఁడు కలగనుచు మేల్కొన్న వానివిధమున దెలివి దెచ్చి కొని చుక్కల వెలుతురున మెఱయుచున్న సుధ నేత్రములవంక జూచి

జేసీవేళ నట్టిత్రివముల గూర్చి యూ లోచించుట లేదని బదులుచెప్పెను. అనవుడు సుధ తన సహజమైన యమాయకత్వముతో ,,అట్లయిన నీవు జేసినికూర్చి యాలోచించు చున్నా,,వని యడిగెను. ,,నేనా! ఈ ప్రపంచమును గురించి, యందులో నాకుటుంబమును గురించి యాలోచించు చున్నానని బదులు చెప్పెను. ,,కుటుంబమును గూర్చి నీవాలోచింప వలసిన దేమున్నది? తల్లి అప్పగారు కావలసినంతమంది బంధువులు నీకున్నారు. మీ ఆయనగారిలో నీకు మంచియిల్లున్న,, దని సుధ నుడివెను. ,,మా ఆయన నాకు ఎక్కువ ప్రియమైనదే కాని రెండవ న్నను నాదింకను సంపూర్ణమైన కుటుంబము కాదు గదా? అప్పలు చెల్లెండ్రు తల్లిదండ్రులు మొదలగు చుట్టములవలన, గలిగెడు సౌఖ్యముగాక మనుష్యున కితరసౌఖ్యములు గూడ కలవుగదా,, యనెను. ,,అనగానే సుధ క్షణమూరకుండి యతడేవిషయమును మాటలాడు చున్నాడో యది తెలిసికొనలేక ననుమానము లేని మనస్సుతో ,,నీవన్నది నాకుదెలిసినది లే. నీవు మంచియదృష్ట వంతుడవు. నీకు మంచికుటుంబసౌఖ్యమే కలుగును. నీకు త్వరలోనే పెండ్లియగును. నీ పెండ్లామంత యదృష్టవంతురా లెవ్వరితెయు నుండదు. నీపెండ్లియైన తరువాత మేమందరము మీ ఆయింటికి వచ్చి నీపెండ్లామును జూచుచుండు,, మని సుధ మాటుపలికెను. అప్పుడు సుధ పలికిన పలుకులకు తగినయుత్తరము తనమనంబున దోపమి శరచ్చంద్రిడు మొగమవ్వలవరిక్రకుం దిరిపి తనచేతికొ నామెచేయిం బట్టుకొనెను. అప్పటికిని సుధ యాతని మనోభావము గ్రహింపలేక ,,చేమేమోయి! నీచేతులు చల్లగ నున్నవేమి. మాటాడవేమి, నాదిూద కోపము వచ్చినదా యేమి. లేక నాకు జెప్పగ గూడదని దీర్ఘాలోచన యేమైన నున్నదా,, యని ప్రశ్న వై చెను. వై చుటయుగూడ జిరగాలమునుండి మనంబునందడగి యుండినయభిలాష బొంగి పొరలి నేడోయొకమాట యనదలచిచ

"అందునా మానుదునా" అని యక్కడు క్షలవరము పడజొచ్చెను. ఎట్టకేలకు మాటయు నోటి చివరకు వచ్చెను కాని యాకాలము స్థలము వానయెడ శత్రుభావము వహించెను. అంతలో డాబా మెట్లక్కొనుచప్పుడు వినబడెను.

హేమచంద్రుడు డింటికి బ్రొద్దుపోయి వచ్చి బిందుమాధవుని డాబామీదికి వచ్చెను. బిందు మాధవుడు హేమచంద్రులజూచి మగనితో "చూడండీ! యీకుట్టివాండ్రు. ఈనటనత్రయముల గోడవలో బడి యన్నమునగూడ మటిచిపోయినా" అని పలికెను. ఆదంపతులు మెట్లెక్కివచ్చుచున్న జాడ గనిపెట్టి దొంగవలె సుధాసదనము విడిచి డాబా చివరకు పోయి యేమియు నెఱుగనివానివలె నటనత్రయులు జూడ నారంభించెను. అతని గుండెలు తటతట గొట్టుకొనెను. అతనికాళ్ళు వణకసాగెను. అప్పుడతడు మనసులో "అమ్మయ్యా! దేవునిదయవల్ల నీటిచివరకు వచ్చినమాట జారవిడువ లేదు నయమే భగవదనుగ్రహమువలన పరువు తక్కినది కాని లేకున్న కొంప తగిలించుకొని పోవును. నమ్మి చనువిచ్చినవారియింట నేను ద్రోహము దలపకుండ దైవము కాపాడె" నని తలంచి తనకీమాపద గడువంబెట్టివల్లడుకు భగవంతుని నొక్క నిమిసము ప్రార్థించి మనస్సు కుదుకు పరచుకొని బిందుకడకు వచ్చి యామెతో మెల్లగ నిట్లు మాటాడెను.

"బిందు వదినె! ఔను. నీవన్నట్లు వటనత్రములవంక జూచుచు నింక నవకతవక ప్రసంగముల జేయుచు తిండి మరచిపోయి కాలము వ్యర్థంగా పాడుచేయుచున్నాను. ఇంకనైన జాగ్రత్తగ నుండ వలయును. పరీక్ష దగ్గరకు వచ్చుచున్నది. పరీక్షలో దేఱిపలెవన్న గట్టిగాం గృషిచేయవలెను. మీకీయిల్లు ప్రస్తుతము సుఖముగ నున్నదిగద! మీకేవైన సదుపాయములు కావలసివచ్చినప్పుడు మీరు నాతోఁ జెప్పండి. ఇంకముందు మునుపటివలె ప్రతిసాయంకాలము, బహిశ్శౌ

కారమునకొకసారియైన వచ్చుటకు వీలుండదు అనవుడు హేమచం
ద్రుడిట్లనియె. "అదియుంచిపని. నీకాలము యీమూలమున వృధయైపో
చున్నదని మేము తలుచుచూ ననుకొని భయపడుచున్నాము. మాకే
మికావలసినను దప్పక నీకువర్తమాన మంపెదము. మాకునీకు చేయు
పనిపని యేమున్నను నీసహాయము తప్పక పొందుదుము. మేముమరి
యొక లాగున ననుకొందుమని తలంపకు. మన మన్నదమ్ములవంటి
వాళ్ళమే! పరీక్షకుమాత్రము గట్టిగా జదువుము. నీవు చదువుదుము
దు వృద్ధి కాగలవాడవు వీపనిమాత్రము మానుకొనవద్దు. తనకువిధా
యినధర్మము కలదా!, అనిన తత్క్షణమే వారు విడిపోయిరి. శరచ్చంద్రు
డు సుధవంక మఱియొకమాఱు చూచి మఱేమియుం బలుకక వీధిలో
వికిఁబోయి చీకటి యనుమహాసముద్రమునబడి బసకు బోవజొచ్చెను.
అతఁడు మెట్లదికి వెళ్ళినతోడనే "అక్కయ్య! శరచ్చంద్రునకు మన
మీఁద నెందుకైన గోపము రాలేదు కదా?, యని వ్యాకులచిత్తము
తోఁ బలికెను. పలుకుటయు బిందు "అబ్బే! కోపమెందుకే, అతఁడు
తనపరీక్ష తీమగునో యని బెంగఁ బెట్టుకొన్నాఁడని బదులు చెప్పెను
అనంతర మొకగంటతరువాత హేమచంద్రుడు భోజనము జేసి తన
యెప్పటివాడుకచొప్పున వీథిలోనికి షికారుబోయెను; సుధాబిందులు
విదర్భపోయిరి అప్పటికి జందోర్దయ మయ్యెను. పెన్నెలతో "నిండిన
వీథులు కలకల నవ్వునట్లుండెను. హేముడు తనలో ఖానీదో యూ
హించుకొనుచు రమారమి యొకగంటసేపు తిరిగెను.

కలకత్తాలో నిశ్శబ్దములైన వీథులన్నియు జందోర్దయమున
కీతములయ్యెను. హేముడు భవానీపురము దాటి చాలదూరము
పోయి బాలిగంజియను పేట బ్రవేశించునప్పటి కొక గుఱ్ఱపుబండి
తప్పుదువలన నతని యాలోచన కంతరాయము గలిగెను. అప్పుడతఁ
డు పైనుకకు దిరిగి చూడ ధగధగ మెఱయుచున్న జోడుదీపములు గల

తెల్లని జోడుగుఱ్ఱములబండి యొకటి వాని కగపడెను. హేముఁడు ప్రక్క శాలత్తిగిలి నిలువఁబడెను. ఆబండి యాశాలి ప్రక్కనుండి గయ్యుగఁ బోయి మందిదీపములచేత నలంకృతంబై తోఁటనడుమనున్న యొకగృహమువద్ద నిలిచెను ఆబండి, క్షణక్షణమునకు నన్నగుఱ్ఱములు గలనుఱియొకబండి వచ్చి యాబారికిఁ బోయి యాతోఁటనే బ్రవేశించెను. ఆబండి నడుము చుంచఁగా హేమచంద్రునకు లోపల కూర్చుండిన స్త్రీలనవ్వులు వినఁబడెను. అది యేమో తెలిసికొనఁగోరి యాతఁడు తోటద్వారముకడకుఁ బోవ నక్కడ గుమ్మమునందర చిట్టలు దిరుగుచున్న దీర్ఘకృష్ణకాయుఁడు పగనుమనుష్యుఁడొకఁడు కనఁబడెను. శాలల నడచుటకుఁ జక్కగఁ నిర్మపబడిన బాటను కలిగి నానావిధములగు మొక్కలు గలిగి యక్కడక్కడ పుష్పితకవిగ్రహములు కలిగి చిత్రవిచిత్రముగ నీటిం బయిఁ బడఁజల్లు ఫౌరాయుంత్రములు గలిగి యతి మనోహర మగునొకయుద్యానవనము గనఁబడెను. అందుండుభవనమునలో వెలిఁగించినదీపకుల కాంతి పరిత్రగవాక్షముండి సూటిగా బయిఁ గనఁబడు చుండెను. అవి యన్నియుం జూచి హేముఁడు మెల్లఁగాను వినయముగాను నద్వారపాలకుఁడు చేతికోల గడ్డము బీరాపడు నటించికొని యిట్లనియె రము చెప్పెను ,,అయ్యా! యీతోఁటయిల్లు నెవరిదో యెఱుఁగవా! ఈపట్టణమునం దున్నగొప్పవా రందఱిలోఁటయిల్లె కాఁగలదు. అందఱు నిందు విందాఁరగించినవారే! నీవుకొత్తవాఁడవని తోఁచుచున్నది,, అవును నీ సిద్ధాంతమునే నాకడకు వచ్చినాను. కాని యీవైపెప్పుడు రాలేదని హేముఁడు బదులు చెప్పెను ,,అంతేకావచ్చును వినుము నీచుట్టుపక్కల నున్నవారందఱు నీయిల్లెఱుఁగుదురు. గొప్ప చిరుదులు పొందినవారు జమీందారులు, పెద్దలు, పండితులు వీ రయితే యేల? కలకత్తాలో నున్నగొప్పవా రంద ఱీతోఁటలోనికి వచ్చి పోవలె

చుండుటని ద్వారపాలకుఁ డుత్తరము జెప్పెను. "నీవు చెప్పినదినిజమే. నేను వేరవాఁడ నగుటచేత నీయుద్యానవనముసంగతియు దీనియజమానునిసంగతియు నాకంతగాఁ దెలియదని హేముఁడు పలికెను. అనపుడు ద్వారపాలకుఁడు చిఱునవ్వు నవ్వి రాజుకవిత వైనతేవితో "అవును మాయజమానుఁడు మీవంటి బీదవానిని వీలుచునా? ఈ రాత్రి మంచిమేజువాణీ యున్నది. మాయజమానునిస్నేహితులం దఱవు వచ్చుచున్నారు. ఈయయోధ్యానాటకశాలలో నాట్యముసకు మిక్కిలిన్ని సిద్ధి కెక్కిన దొడ్డకుక యామేజువాణీ జూచుటకు దయచేయును. కలకత్తాలో నున్న పెద్దమనుష్యు లనేకులు దానినగుమోమూ జూచివ హూత్రిమునసే తరింపఁ గల మని డాసికోసమే వత్తురని పలికెను. "మీరాఁటయజమానుఁ డెవరో చెప్పవైతి,, వని హేముఁడు వానిని మఱల నడుగ వాఁడు నవ్వుచు నిట్లనియెఁ. "ఓయి వెఱ్ఱివాడా! నీవు నిజముగ నెఱుఁగనే యెఱుఁగవా? ధనపురపుజమీందారు లైనధనంజయ పరిభుగ్గారి పేరోఁట. ఈమాటలు వినఁగానే హేమచంద్రుఁడు పిడుగుపాటున నడగినట్లు భయపడి చప్పాచప్పున వీధిసరిక్కనున్న రాయికయరుఁగుమీఁద చతికిలంబడి తనరెండుచేతులం బట్టుకొని కూర్చుండెను. అన్నా డనినికి నిమిష మొకయుగమువలె దోఁచె. కన్నుల నుండి తోరఁగుబాష్పములు నేల శ్రవంబొచ్చె. అప్పుడు కొండొక నేపువగచి నిట్టూర్పు విడిచి యాతఁడు తనలో నిట్లనుకొనియెను. "అయోశ్యా! ఉమా! భాగ్యము మేడలు మిద్దెలు నల్లగుఱ్ఱములు తెల్ల గుఱ్ఱములు సౌఖ్యము నీకుఁబాలవు గదా? ఇందుచేతనే నీవెల్లప్పు డెంతో చిన్నబోయి మనసులో నేదో బాధపడుచున్నట్లు కనఁబడుచుండుదువు. ఇట్లు తలంచుచు హేమచంద్రుఁడు దరిగంటసేపు నోటమాటనాక విచారించి యెటకేల నొక్కఁడొక దృఢనిశ్చయముఁ జేసికొనెను. ధనంజయుఁడు వివాహమైనప్పటినుండి కాళ్ళచెఱువు గ్రామమునకు

నచ్చుచు బోవు చుండుటఁజేసి హేఁచందర్శనకుఁ బరిచితుఁడగుట
యేఁగాక యాతనియెడ గౌరవము జూపుచు వచ్చెను. అంతచేత నాతఁ
నికి మంచినలఱి నిచ్చి దురాచారములనుండి యాతనిం దిర్పఁ బలుఁ
చెను. ఇట్లు చేయుచు శారాత్రియే యానందడిలోనే ధనంజయునిఁ
జూచి మాటాడుట యందిదని హేమ్ముఁడు తలంచెను. తలచి లేచి
ద్వారముకడకుఁ బోవ నీకేమి కానలయునయ్యా! చాలసేపటినుండి
యేమిపనిపాటలు లేకుండా నీవీ చుట్టుపర్శక్కలనే తిరుగు చున్నా వని
ద్వారపాలకుఁ డడిగెను. ఁనేను మాయజమానునిఁ జూడనలయును.
లోనికి బోవచ్చునా?, ఱని హేమ్ముఁడు మరల నడిగెను. అనఖ్ఖుఁడు
ద్వారపాలకుఁ డిట్లనియెను. ఁఈవిందువకు మిమ్మును బిలువలేదని నే
తలంచుచున్నాను. ఇటువంటి మహోత్సవసమయములయందు మీవం
టివారిని సాధారణముగ బిలువరు. మీరు లోపలికిఁ బోవుట మాయజ
మానున కిష్టముండదు; అన హేమ్ముఁ డిట్లనియె. నాపేరు హేమ్ము
ఁడనియు నేను కాళ్ళచెఱువునుండి వచ్చితి ననియు మాయజమానుని
తో జెప్పుము. చెప్పగానే యాయన నాకు దర్శనమిచ్చును. అప్పలుకు
లకు ద్వారపాలకుఁడిట్లు బదులు చెప్పెను. చాలమంది పల్లెటూళ్ళ
వారు కాళ్ళచెఱువునుండి గీళ్ళచెఱువునుండి మాయజమానునిఁ జూడ
వచ్చుచుందురు. ఆలాటివారిని జూచుట కాయన కీమెద్దపట్టణములోఁ
దిరుబడియే యుండదు. అన హేమ్ముఁ డిక్కించి తెలుంగున బా
దులుచెప్పెను. దర్వాంజీ! మాయజమానుని యత్తవారు కాళ్ళచెఱు
వు. అందుచేత బాల్యమునుండి యెఱిఁగినవాఁడ నగుటన్ను లోపలికిఁ
రానియ్యకపోఁడు. ఈమాటలు వినఁగానే ద్వారపాలకునకుఁ గొంచెము
జంకు పొడమ ఁనీయనను లోపలకు పోనిత్తునా, యని తలంచి సంజే
సంచి మరల తనలో ఁఈయన మాయమ్మగారి పుట్టినింటినంకవాఁడై
నప్పటికిని నీయన కగౌరవము జేసితినని మాయజమానుఁడు కోపింప

దుచీటుల విషయమున నాయనమాట ధర్మశాస్త్రమే. ఆయన యుప
న్యాసము లిచ్చుటలో మేటి. ఆయన వెనుక నొకసారి హిందూజాతీ
యత్వము హిందుపులసదాచారముల శ్రేష్ఠత్వము ననువిషయములం
గూర్చి నగరమందిరమం దిచ్చినయుపన్యాసములు విని పుర్రజనులు చుహా
నంద భరితులైరి. ఆయన యదృష్ట మేమోకాని పదుచువాండ్రికం
దఱి కాయనమాట గురి. భాగ్యవంతుల కాయన పరమమిత్రుడు.
వివాహసంబంధములు గావలసిన వారి కాయన యభిప్రాయ మత్యా
వశ్యకము.

ఆయన వెనుకపూర్వపద్ధతిలోని వాండగుహారిశం కరుండుకూ
ర్చుండెను. పెల్లలకోటు, కోటుజేబున కంచి తళతళ మెరయు గున్న దట్టము
గు బంగారపు గొలుసుగల పూర్వపద్ధతివేషము నాయన ధరించెను
ఈయన పూర్వకాలపు వాండగుటచే నూహలు మాటలు పూర్వకాల
పువైయుండెను. ఆయన కింగ్లీషు భాషలోగల జ్ఞానము విశేషమైన
దికాదు. కాని తెలివి మాత్రము సాధారణమైనది. కొన్ని బుద్ధిపూ
ర్వకతకు తేరువడిన పదుచువాండ్రినేకులు హరిశంకరుండు సుఖముగా
జేసిదుజీవయాత్రను జూచి తమ కట్టిది సంభవింప దయ్యెనని విచార
పడుచు వచ్చిరి. నవనాగరకు లనునీకాలపు బంగాళీలవలె బోడితలతో
నీయన కచేరీలకు వెళ్ళక సన్ననిపాగ చుట్టకుదురులాగున జుట్టి తలపై
పెట్టుకొని పోవుచుండును. ఈయన మాటిలాడునట్టి యింగ్లీషు కూడ
పూర్వకాలపు వారియింగ్లీషువలె మిక్కిలి యేసగానుండును. అందుచే
త కొత్తపద్ధతులు నేర్చికొని పాడు గాక యున్నపూర్వాచార పరా
యణుడని యీయనయందు లతనివిరోధ దయ గలిగియుండిరి. అంతి
యె గాక పూర్వాచారములకు మతవిషయములకు నతడే పరిపూర్ణ
మనియు నవనాగరకులై పెద్దఖిన్న శారతమ్యము లెరుగక తెల్లవారి
యెడ వినయమును జూపక యుండునట్టి యీనాటి పదుచుబంగాళీ లంద

తాయనం జూచిమర్యాదలు సేర్చుకొన నలసిన దనియు యూరోపియ
ను లభిప్రాయపడుచువచ్చిరి. హరిశంకరుఁడు లోక వ్యవహారవేదియై
పూర్వకాలవేషములా భసాటి వ్యవహారమని తోచి
నందున దానిసే యవలంబించెను. అనువుచేత హిందుస్థులు తెల్లవారి
వేషభాషల నవంలబించుట యిష్టము లేనియూరోపియనులు హరిశంక
రుఁడు స్వశంతుర్రాఁ డనియుఁబొడుకానివాఁడనియు మెచ్చుకొని మాత
సికంటె తక్కువకైలిచి, యెక్కువ చిరకాలానుభవము గలయుద్యోగ
స్థుల ననేకులను మూలకు దొర్రిసి యీయనకే జీతము వృద్ధిజేయుచు
వచ్చిరి. ఈయనయు నలుగురతోడిపాటు స్నేహితులు హెచ్చరించు
చుండ నొకగ్లాను చీకటిగదిలోఁ బుచ్చుకొని యప్పటికి గృహామునకుఁ
బోయి పిదప పూర్వాచార పరాయణులు కడువు చక్కలుగ నభ్యస
ట్లు నాటిరాత్రి యచ్చట జరిగిన వినోదములెల్ల రనపుష్టిగఁజెప్పి క్రొ
గుబోతులను హెక్కిరించెను.

హరిశంకరుని పక్కను పశ్చిమఖండాచారములు సరోత్తమ
ములని, కంకణము గట్టుకొన్నవానివలె వాదించు కర్ణకారుఁడు కూ
ర్చుండెను. ఈకర్ణకారుఁడు యూరపు ఖండమునకుఁ బోయి యచ్చటి
వాగనకత పంతను దనతోఁ దెచ్చెనో యన్నట్లు ముడుతలు లేనికోటు
మొడవట్టి క్రొత్తమాదిరి నులోచనములజోడు దాల్చెను. యూరపుఖం
డములో నేక్రొత్తసారాయి బయలుదేతినను దాల నితఁడు చవిచూచి
తీరవలసినదే. అతని యాంగ్లేయ భాషోచ్చారణము నిర్దిష్టమైనది. ఆయ
నయింగ్లీషు పద్ధతులు చిత్రములైనవి వేయేల? ఆయన యింగ్లీషువారి
కంటె నెక్కువయింగ్లీషువాఁడు. ఆయనపద్ధతులు చేష్టలు చూచి
యాయనకంటె తక్కువ చదువుకొన్న మిత్రులు హెచ్చికొని యాటము
చు వచ్చిరి. అజ్ఞానాంధకారమయమైన మనదేశమునికాఁద నీయన పడ
మటిఖండమునుండి తెచ్చిన బానతేజస్సును వెదజల్లు చున్నట్లు తోం

దఱు తలంచిరి. ఒకరిననుసరించు నిష్టముగల కుటిలాంశుని కర్ణకారు వియభినయములు సంభాషణలుఁ గొంతవరకు పట్టుకొని శాము నాగ రకతలో మిక్కిలి వృద్ధిపొందినట్లు తలంచుచు వచ్చిరి.

హారికంకరుని రెండవపద్యమును దిగంబరుడు విశ్వంభరుఁడునుఁ కూర్చుండిరి. వీరు తోఁటకు జట్టుపద్యముల నున్నవారిలో గొప్పవారు గొప్పవర్తకులకు ముక్తియారులు, వారివెనుక సన్నని తెల్లకోటులు పట్టురుమాళ్ళు దాల్చి వృద్ధకరీషములు గల పడుచువాండ్రు కొందఱు కూర్చుండిరి. కమ్మసి కావియు మకరందముఁ గల పుష్పగుచ్ఛము విూఁదఁ దుమ్మెదలు వాలునట్లు సొమ్ము నిష్పయోజనముగాఁ బాడుచేయుటలో మిగి యెఱుఁగని ధనపురపు చిన్న జమీందారుని చుట్టు నానాపద్ధతుల మనుష్యులు చేరిరి. ఈవిధములైన కలయికలు వీండులు మన పల్లెటూళ్ళ విడిచిపోయి చూచితిమా యితరఖండము లయందు మేఱలేక కానఁబడు చుండును.

ఆటువంటి సభలోఁ బాపము హేమచంద్రుఁడు ధనపురపు జమీందారున కెట్లు సలహా చెప్పఁగలదు? అయున కెట్లుచీవాట్లు పెట్ట గలదు? ఆయున హితముపదేశింపఁ బ్రయత్నించి వాని కుపోద్ఘాతము గా హేమచంద్రుఁడు తోఁట? తోఁటలోని మేడలు మిక్కిలి దగ్గనీ యములై యున్ననని పలికెను. పలుకుటయు నచట చేరిన మిత్రులం దఱు క్రొత్తగ గొన్నమేడలు దివ్యసుందరములుగా నున్నవని బళిబళి యని పెచ్చిరి. ధనంజయుఁడుగూడ నాతనిపలుకుల కలరి కొంచెమునే వుంకి జరుగఁబలచిన మేజువాణి జూచి పోవలసినదని హేముని గోరె ను. హేముఁడాసందర్భమున నుమయొక్క తండ్రి మాటయుఁ దాళ్ప చెఱుపుగ్రామము మాటయు నించుక తలపెట్టెను. వేదబంధువుల మాట తలపెట్టుట ధనంజయునకు బొత్తుగ నిష్టము లేక పోయెను. జ్ఞానసంపన్నులైన యీతనిమిత్రులు హేముని వచభాషణలను ధనంజ

యునికంటె నెక్కువనుసహ్యించు కొనిరి. కాలము వృథయగుచున్న దని యెంచి యంతట లేచిరి. సమయోచిత గుణముగ శృంగారవేష ములు ధరించిన నవవిలాసినుల నవ్వులు ప్రక్కగదినుండి వినంబడి యన్నిహారసికులకు వీనుల విందొనరించెను. ఆసభాసదులలో నొకడు వీణపై జేయివై చెను. మఱియొకడు సారాయిపోసి కారిగెడు గ్లాసుల వంక నుప్పిళ్ళులూఱుచుఁ జూడ సాగెను. వేరొకడు గడియారమువంక జూచెను. అనూచన లెఱింగి హేమచంద్రుఁడు ధనంజయునిఁ ద్రిప్పి వచ్చుకొని విచారగ్రస్థుఁడై పోయెను. ఇప్పటికి పాపము హేమునకుఁ గొంతప్రపంచ జ్ఞానము కలుగబోలు. అతఁడు గృహమునకుఁ బోవునప్పటికి రెండుజాముల రాత్రి దాటెను ఇల్లుజేరి యతఁడు భార్యతో మాటలాడక పండుకొనెను. పాపము దుఃఖాతిశయముచేత నత్తఁడు పలుకలేక పోయెను.

తొమ్మిదవ ప్రకరణము

తెల్లవారఁగానే హేమచంద్రుఁడు మేలుకాంచి తన మనోగత వృత్తాంతము నెవ్వరికిం జెప్పక దాచినందునఁ బ్రయోజనము లేదని గ్రహించి తనలో నిట్లనుకొనియెను. ఁకష్టములు వచ్చినప్పు డాఁడవాండ్ర కాఁడవాండ్రే సహాయము చేయువలయును. కావున నాకుఁ దెలిసిన దంతయు నాభార్య కెఱిఁగించెద. ఆవిడ యేమిచేయవలయునో యది చేయును,, అనియాఁడు తలచుచుండఁగానే బుద్ధిసంతుఁగా బగు బిందు విసానమునిమొడు నీడచే నావరింపఁబడిన మొగమును జూచి భయపడి ఁఏమైన దుర్వార్త తెలిసినదా?,, యని యడిగెను. హేమచంద్రుఁడు కడచిన రాత్రి తాను కన్నులార్ఁ జూచిన వృత్తాంతమంతయుఁ బూసగ్రుచ్చినట్లు భార్యకు వినిపించి చాల విచారపడెను అంత సతీపతులిట్లు మాట్లాడిరి.

హేమ—ధనంజయుండ కెలివిమాలిపదుచుతనముచేతఁ బెదుక్రొత్త కలలోఁ బడి పాడ్డినాఁడు. అతనిచుట్టు పచ్చిదొంగలవఁటి మోసగాండ్రు చేరినారు అతనిచూస్తి యతని స్వాధీనములో నెంతోగాల ముండదేమో యని భయపడుచున్నాను. పాపము భార్య యొంటిక త్తెయై యేసంశోషము లేక బెంగఁపెట్టుకొని క్రమముగాఁ జిక్కి చచ్చిపోవు నను నాకు విచారముగా నున్నది.

బిందు—(ఈమాటలు భర్తనోట వెడలఁగానే కన్నుల నీరు పెట్టుకొని కొంతసేపటికి దన చీరకొంగుతో నీద్ది) ఇంతమట్టుకు వచ్చు నని నే నెరుంగుదు. నేనీకాదు పాపము! ఉమకూడ నెరుంగును.

హేమ—కలకత్తాకు రాకముఁ దాము యెట్లెరిఁగి యుండును

బిందు—అది నేను చెప్పఁజాలను. ఇక్కడికి రాకముందె యీమెకు మగని దురాచారములు కొన్ని తెలిసి యుండును. కాని యీమె గంభీరమైనది. గనుక మనోవ్యథలు పైకిఁ జెప్పుకొనుట కిష్టము పడినది కాదు. వెనుక తాళ్ళచెరువు గ్రామము విడిచి వెళ్లునప్పు డామె తన ముందుస్థితి విచార కరముగా నుండునని కొంచెము గ్రహించినట్లు తోఁచుచున్నది. ఏ మంటే ఊరు విడిచి వెళ్ళినప్పు డేదో పెద్దబెంగ పెట్టుకొన్నటాళ్ళేడ్చిన ట్లేడ్చినది.

హేమ—ఖియిన నిప్పుడు మన మేమిచేయఁ గలము. నేను విన్నదానిని బట్టి చూడఁగా ధనంజయును కొద్దికాలములోనే వైశ్వి కీ మంతయుఁ బోగొట్టుకొనును. విశేషించి రోగిష్టివాఁడగును అప్పు డు పాపము అంతచక్కని యీ సుడబ్బు కిబ్బందిపడి నానాబాధలు పడ వలసి వచ్చును.

బిందు—మీరు చెప్పుడో రెండేండ్లక్రిందటి సంగతిని గూర్చి విచారించు చున్నారు. నేను దానిప్రస్తుత బాధము గురించి విచారించు చున్నాను. ఈమె యెంతో యభిమానము గలది. మగఁడు చేసెడు నిరాదర

మెట్లు భరించు చున్నడో గదా! ధనపురములో నున్నప్పు డెంతో మంచి చుట్టాలత్తో గూడి మెలసి యది యుంటినను. ఈకలకత్తాలో రెండవ యింటాడుదాకా మొగమైనఁ జూడ కుండ ప్రదులో నున్నట్లేలా గున నున్నడోగదా! పోనీ వాళ్ళ గొడవలోఁ బడియుండుటకు బిడలు పాపలు లేరుగదా! కొంచెమునేపు, టీబును పుచ్చుకొనుటకు చుట్టాలు పక్కాలు లేరుగదా మనసులో నున్న కష్టము సుఖము వెళ్ళబుచ్చు కుంటసుంటే ఆప్తులు లేరుగదా. పోనీ మీరైన వెళ్ళి రొయికపర్యాయ ము దాని నెందుకు మాడలేదూ?

హేమ—ఓహ్! తోఁటలో సంగతులు కన్నులారఁ జూచినత రువాత నాకు మరిటికి వెళ్ళుటకు మనస్కరించుట లేదు. పోనీ నీవు వెళ్ళి కొంచె మాదార్చు. తరువాత భగవంతుఁ డున్నాఁడు

ఆదివారమే మధ్యాహ్న భోజనము లైన తరువాత బిడ్డలను మధ కప్పగించి బిందు సవారిలో గూర్చుండి తలుపులు మూసికొని భాగ్య వంతురాల్లేవ యును జూడబోయెను. మధయు నుమను జూడవల యునని ముచ్చట డెను. కాని బిందు యిూవేళ గాదు. వీలైనప్పుడు నురియొక సారిమ్మనిన్ను దీసికొని వెళ్ళెదనులే,, యని చెల్లెలను మాటిం చెను బిందు కూర్చున్నసవారీ ధనపురపుజమీందారు రున్న యింటివీధిగు మ్మము జాలి తిన్నగా లోపలికిఁ బోయెను. హిందూదేశములో జిర కాలము వచ్చిమ్మదీయుల పరిపాలనము నిలిచినందున స్త్రీలకు ఘోషా పద్ధబలుపుగా నీచేతస్త్రీలు ముఖ్యముగా పృష్ఠరహిందుస్థాన స్త్రీలు సాధారణముగా నౌకరినౌకరు చూడనలయునన్న నిదే పద్ధతి. దక్షిణ హిందూస్థానములో స్త్రీల కింత పరిబలమైన ఘోషాపద్ధతి లేదు. బిందు సవారీదిగి మెల్లిగిక్కి మేడమీఁదికిఁ బోయి విశాల మైనవసడక లోఁ గించి యందు తలదువ్వుకొనుచుఁ గూర్చుండినయమను గన పడెను. కనుగొనినతోడనే భయముచే బిందు మేనించుక వడక

...ఏమిరా! మీ యయ్యారిలోను జేశమంతటను జక్కఁజెచుక్క యని పేరువ
డిన యమయేనా యిది,, యని నందియం పడెను.

ఏల యన నామెముఖము తెల్లఁబడి జబ్బుగా నుండెను. కన్ను
లుపూర్వలావణ్యము నెడబాసి విషాదమును నూచించుచుండెను. భుజ
ములదొమకి లగపడుచుండెను. చక్కఁదనమునకు నిలయమైనయా
మెశరీరము శల్యచర్మావశిష్టమై యుండెను. అప్పటికినాలుగుమాసముల
క్రింబట నవనాడ్నేహము గలిగి హాయలు గొలుపుచుండిన యా బా
లికయప్పుడు జబ్బుగానుండినలువదిదినములవలెఁ గనఁబడెను. పట్టెమ
వదులై మెఱవిడాఁవఁ బడు చుండెను. నుష్కించిత్ వాస్తములకు
మురుగులు నదులయ్యెను మెట్లవిడాఁవనుండి పైకి లేచుచున్నవ్యాడు
చున్నాడు విని యమ తలదొత్తి బిందుంజూచి లేచి కూర్చోయి మొ
గమున గొంతవంతోషము మొలక లెత్తఁ గన చిన్నవాఁటి శిలమిక
త్తెను గాఁగిలించికొనెను. అంతట వారి క్రిందివంక్తామణము జరిగెను.

ఉమ—చిట్టచివరకు మీరిక్కడికి వచ్చివారాని ఈనాలుగు
మాసములనుండి నేనెన్నిమాట్లు నిన్ను దలఁచికొన్నానని చెప్పను. నీవు
మంచముగా నున్నావా? పిల్లలు బాగున్నారా?

బిందు—(ఉమయొంక్కస్థితి యాకొనముచర్యను దీర్ఘచింతా
క్రిలియఁజేయు మాటలవల్లను దెలిసికొని తన మనోవిచారము నడ
చుకొని) అమ్మాయి! మేము బాగున్నాము నీవేలాగున్నావమ్మా. నీ
వింతచిక్కిపోయినా వేమే..

ఉమ—దాని కేమిలే. నేను కలకత్తాకు రాఁగానే నిటికి
చేతఁ గొంచెము జబ్బుపడినాను. ఇప్పుడు నెమ్మదిగానున్నది. ఇం
దగ్గ అన్నఁడవ్వామ వచ్చుచున్నది. ఈయూరినీరు పడదేమో మళ్ళానే
యము. ధవపురపుగాలి యింతకంటె మంచిది.

పదం

బిందు—ఇంతలో నీవు ధనపురము పోవ్వటగాని మనయూరు వెళ్లుటగాని లేదా యేమి? మేము దేవీపూజలనాటి కక్కడికి పోదుము మీరు రాకూ?

ఉమ—బిందక్కయ్యా! అమ్మాట నే నేలాగునఁ జెప్పఁగలనే మామావారు నన్ను వెళ్ళనిత్తురా?

బిందు—అయిన నీసంగతిఁ బిక్కడ కనుఁగొనువారెవరు? మే మొక్కడో దూరమున నున్నాము. పిల్లలనువదలిపెట్టి వచ్చుట చాల కష్టము. నీకు పాడుదగ్గు పట్టుకొన్నది చిక్కిశల్యమై పోయినావు. నిన్ను చూచువారెవరు ఉమా?

ఉమ—మీఁమామగారిచే డాక్టరును బిలుచుకొని వచ్చినారు. ఆయన ప్రతిదినమువచ్చి చూచుచున్నారు. ఆయన యిచ్చినమందు శ్రుచ్చుగాను చున్నాను.

బిందు—కావచ్చును. దాని కేమి. ఇప్పటి నీస్థితిలో నెవరో యొకరు చుట్టాలో మఱొకరో నిన్ను గనిపెట్టుకొని యుండవలెను. మీమాయమ్మకుత్తర మెందుకు వ్రాసినావు కాని? వ్రాసినపత్రమున నావిడ వచ్చి కొన్నవారములు నీవద్ద నుండును గాదూ? ఉండి కొంచెమునీకు జన్ని చేరినతరువాత నిన్ను తాళ్ళిచెఱువు తీసికొని వెళ్ళును. స్థలము మార్చుటవల్ల కొంతజబ్బు పడుర వచ్చును.

ఉమ—మాయమ్మ నెందుకుకష్ట పెట్టవలెను? డాక్టరు వచ్చి యేమో మందిచ్చు చున్నాఁడు గదా? కానలసినంతమంది నౌకరు లున్నారు. వాళ్ళే కనిపెట్టఁ గలరు. ఏమో నా కేలోటు లేదు గదా! ఆవిడకు నన్ను మాన పుచ్చుట యెందులకు? విచారము గలుగఁజేయుట యెందుకు?

బిందు—నీకు వైద్యులు లేకపోలేదు. నౌకర్లు లేకపోలేదు. తల్లి సంరక్షణము వంటిది మరియొకటి కాదు. ఇలాటిపరిస్థితి నీకిప్పుడు

త్పక యుండి తీరవలయును. నాకవులే గాని, మీవారు కనుగొనుట లేదా?

ఉమ—(నెమ్మదిగా) కనుగొన కేమి. కావలసిన వస్తు వు లియ్యనే యిచ్చుచున్నారు.

అనఁగానే తన మనోగత విచారమును లోకమం దెవ్వరికిని శ్రీనివాసమిత్రుల కైనను జెప్పక యుమ లోలోన బాధపడు చున్నదని బిందు కనిపెట్టెను. "ఈమానమును నే నెట్లు భేదింతు నీమానస్యమునెట్లు తెలిసికొందు నీమె కెట్లు సౌఖ్యము నొడఁగూర్తు" నని బిందు తపలో వితర్కించు కొని సోదరీ స్నేహము పురికొల్ప వెంటనే నిట్లనియె. "ఉమా నామాట వినవే మీయమ్మ వచ్చి కొంతకాలము నీవద్దనుం డుట మంచిదని నాకుఁదోఁచు చున్నది. అప్పు డప్పుడు మనము రోగ ములచేత దుఃఖములచేత బాధపడక మానము అప్పుడప్పు డమ్మ బంధువుల యాదరణము మన శరీర రోగములను మనోరోగములను మాన్పును. నీవు మిక్కిలి జబ్బుగాఁ గనఁబడు చున్నావు. ఆపద్గుండ గూడదు నీవు శరీర విషయమై జాగ్రత్త పుచ్చుకొన వలెను. మీయమ్మ కీసేవ జాబు వాసియాము. లేదా యింటికి బోయిన పిదప నన్ను వాసియని మ్ము లిమ్మాయి! కొన్ని నెలల కిందట నేను నిన్ను జూచినపుడు నీవెంతో బాగుంటివి. ఇప్పుడా మనిషివే కానని తోఁచు చుంటివి. ఎంత మారిపోయినావే తల్లీ" అని యామె మొగము మీఁద చేయి వైచి యామెతల తన హృదయమునకు దగ్గఱగఁ జేర్చుకొనియెను శోకమును భేదించుటకు మిక్కిలి ప్రశస్తము లైన చులకని మాటలను స్త్రీలే యెఱుఁగుదురు గదా! అందుచేత నను శ్రీనివాస రహిత మైనబిందు పరివంగముచే మెత్తవడియెను. జలధారసశీతలములై న యటువంటి పలుకుల నామెమనసు చిరకాల మైనది. ఆపలుకులతో నా మెహృదయము నిండిపోవఁ గన్నులు దడిసెను. అంత వా రిట్లు పరిసం నించిరి.

ఉమ—బిందక్కయ్యా ! చిన్నప్పటినుండి నీకు నేనంటే ప్రాణములు గదా ! అమ్మా! (అని మఱి మాటాడ లేక కన్నీరు చీఱికొంగుతో చుడుచుకొనఁ జొచ్చెను.)

బిందు—పెట్టిపిల్లా! నీకు నేనంటేమాత్రమా ప్రాణప్రేమను చిన్నప్పటినుండి లేదా; ఇప్పుడు లేదా?

ఉమ—అక్కయ్యా! నీవంటే మా కాలాగే యున్నదీ, నాకంత ముద్దో ప్రాణముస్నంత కాలము నీమీఁద ప్రేమ నాకు పోదన్నను బోదు.

బిందు—అయిన నీమీఁద నెంతోప్రేమ నాకున్నప్పుడు నా మీఁద నెంతోదయ నీకున్నప్పుడు నీకడుపుతోబాధ నాకు తెలియకుండా దాఁచవలె ననుప్రయత్నము నీకెందుకే? నీమనములో నెంత తోఁచపడు చున్నావో నాకు తెలియదూ? నీయాశలన్నియు నసుఁగంటి పోయిన ననియు వివిధాదు తెగిఁచి యున్నావనియు నేను తెలిసికొన్న లేదనుకొన్నావు? నీవు క్రొత్తగాఁ గాఁపురమునకు వెళ్ళినప్పుడు నీమ గఁడునిన్ను నేల నడుపనీయకుండ నెంతోగారాబముతోఁ జూచుచుం డువాఁడని సంతోషము కమువులో బట్టలేక నీవెవ్వినారులో నాకెవి లో రహస్యముగాఁ జెప్పితివి. జ్ఞాపాట లిప్పుడు జ్ఞాపకము లేవా! ఆనం తోష మునితయు నేఁడు నన్నగిల్లి పోయినదని నేను కనిపెట్ట లేదనుకొ న్నావా? ఇప్పటికి నావగ్గఱి నీగుట్టు దాఁచఁ దలఁచుచున్నావా? అమ్మాయిగా! నేను నీవు క్రొత్తవాళ్ళవలె యొకరిగట్టూరిన్న దాఁచు కొన్నపక్షమున మన కిక్కడ తల్లికోడు ఎవ రుందురుగా?

ఈవలుకులు హృదయమును బయించుటఁ జేసి ఉమ కా ళ లేక పోయెను మానసము భేదిల్లెను అంతట నుమ తనమొగము కిందుకడు పులో బెట్టుకొని కన్నీరువిడిచి కడుపుపగిలికొంతసేవేడ్చి యవస్థలమొగ మెత్తి యిట్లనియె బిందక్కయ్యా! నీదివటి కెన్నఁడు నాగుట్టు నీవ

కాదు ఇంకముందు దాచడం మలచుకోలేదు నామాటవినియీ వేళ కూరుకో! ఈమాటు వచ్చినప్పుడు నాకథ సంతయుసీకుఁ జెప్పెదను.

బిందు—కాదు కాదు నీకథంతయు నాకిప్పుడే చెప్పి తీరవలయును. కడుపులో దిగమ్రింగినపట్టమున బాధలు దుఃఖము మనస్సును దహించివేయును. తల్లితోడుతో కష్టసుఖములు చెప్పుకొన్నపట్టమున కొంత మనస్సునకుఁ జెఱుపిగానుండదుసుఁ.

ఉమ—బిందక్కయ్యా! నీ కేమియు దాఁచను నీదగ్గఱ దాఁచవలసినదేమియు లేదు.

బిందు—ఉమా! నీశరీరములో నింతబబ్బుగా నున్నదిగదా! నీమగఁడు, ఈస్థితిలోఁ గనుఁగొనవలసినంతనరిగాఁ గనుగొని నిన్నాదరించుచున్నాఁడా?

ఉమ—నాకు కావలసిన దంతయు నిచ్చుచున్నారు నా చికిత్స నిమిత్తమొక వైద్యుని పెట్టినారు.

బిందు—ఉమా! ఈలాగున, ఆకును అంటదకుండా పోఁకను పొందకుండా రేవో రెండు కల్లబొల్లిమాటలు వేసి నన్ను పంపివేయుఁదలఁచుకొన్నావా? నేను గొత్తవాన ననుకొన్నావా? అన్నమ్మ, బట్ట, వైద్యుఁడు ఇవిరేసా మనము భర్తలను కోరదగినవి? నే నివన్నియునిన్నడుగ్గలేదు నీవుగొత్తగాఁ గాఁపురమునకు వెళ్ళినప్పుడు నీమొహమచూచినంతవయఁ నీభర్తగారెప్పుడు నీమొఁదఁ జూపు చున్నారా? అదినాకు కావలసినమాట! ఆఁడది యాఁడదానికి నింతకన్న స్పష్టముగా నఱుగవలెనఁటే? మగనియనుగ్రహమే భాగ్యవంతురాలికిఁ గూడ భాగ్యము. వేదరాలికిఁ బెన్నిధానము ఆఁడవ శ్శ్కి కందఱికుఁబలి యను గ్రహమే ప్రాణాధారము, బ్రహ్మానందము అటువంటి యనుగ్రహము నీమొఁద నీభర్తగారికిఁ గలదా? అనవుడు ఉమ నోటినుండి మాట

రాక తలయూఁచి బిందుకడుపులోఁ జేర్చును బిందు చెల్లెలియున్నఁ జూచి విషాదపూరితయై మెల్లన నిట్లనియె ఉమా! పతియనుగ్రహము పోగొట్టుకోఁదగినది కాదు. పెనిమిటికి నీమీఁద దయతప్పి పోకుండ శక్తివంచన లేక నీవు పలసిన ప్రయత్నములన్నియు జేసితివా?

ఉమ— అక్కయ్యా! ఆయనదయ నిలువుకొనుటకు నేపడిన పాట్లు పరమాత్ముఁడొఱుఁగునే ఆయనకు నామీఁద ననుగ్రహము తప్పి నను నాకాయనమీఁద దయపోలేదు. ఆయన నొక్కసారి కన్నులారఁ జూడవలయునని నే నెంతో తపనపడుచుందు పాపమాయనకు నామీఁద విసుగుపుట్టినది కాఁబోలు (ఈకడపటిపలుకులకునప్పు డుమ యెంతో చిత్తక్షోభము నొందెను)

బిందు—నీకాయనమీఁద ప్రేమ యున్నదన్నమాట చెప్పవలయునఁటే తల్లీ నాకు తెలియదా? నీమనను నేనెఱుఁగుదును నికంత ముల్లోఁ బ్రాణ ముండగా నీకాయఁగమీఁద ప్రేమ తీసివేసుకోలేవు కాని ఆఁడదానికి భర్తమీఁదప్రేమయున్నంత మాత్రమున్జేత చాలదు. మగవాఁడుకూడ, ఆడుదానివద్దనుండి యొక్క ప్రేమమాత్రమే మేఁలోరఁడు గుంభన యెందుకు ఆడది ఆఁడదానితో మాట్లాడినపుడు తోడఁబుట్టినది తోడఁబుట్టినదానితోమాటలాడి నట్లానేనునీతోమాట్లాడెదను పెనిమిటిని సంతోష పెట్టుటకు, ఆయనకటాక్షము కనుపించ దస్థిరముగా నిలుపుకొనుటకు, ఆఁడది యెన్నో నేర్పులు నేర్పులలయును ఒక్కప్రేమతో జాలదు.

ఉమ—అక్కయ్యా! చెప్పుచెప్పు వినుచున్నాను.

బిందు—ఉమా! నీకు తెలియునిది నేనిప్పు డేమియుజెప్పలేను నీకేగాదు ఈజ్ఞాన మూడఁబొళ్ళ కంచరకుప్పతిస్సిద్ధముగానున్నదే మగఁడు మనకు ప్రాణస్నేహితుఁడు సహకారి గనుక ఆయనవచ్చునప్పటికిల్లు కలకలాడుచుండునటులు సతతోషము కాంచడమ మొదటిపని

మున్లు, ఆయనమనసులో నుండువిచారము లన్నియుఁ బోవునట్లు మనము చక్కఁజేసి యుంచనలెను. పతికిఁ గోపము వచ్చినప్పుడు మనము శాంతము వహించనలెను. చీవాట్లు పెట్టినప్పుడు మన మవి నుఱి చిపోవలెను. ప్రతిదినము వచ్చునట్టి కష్టనిష్ఠురములకుఁ మనము మఁడస్సు పాడుచేసికొనక భక్తి, వినయముఁగలిగి యుండనలెను. ఈస్వల్ప విషయములు మనము నేర్చికొన్నపక్షమున మనయిల్లు సంతోషముసకు వుట్టినిల్లయి యుండును. ఇవి నేర్చికొనకపోతిమా బ్రతుకు పాడుబ్రతుకై యుండును. ఉమా! అతిభాగ్యములో నుండుటచేత లోకవ్యవహారము నీకంతచక్కఁగాఁ బీలియదు. నేదసంసారము కలదాన నగుటచే లోకానుభవము నాకెక్కువగాఁ గలదు. నిష్కళంక చరిత్రలు గలమగవానిని పరమపతివ్రత లైనయాఁడువారిని దెందరనో దెలుం గుదును. పరస్పరప్రేమతోను వారికిఁ గొఱఁత లేదు. కాని వారిదాంపత్యములు వగ్గపటలములైనవి. ఎందుచేతనో వారు పడునట్టిక్లేశ యింతేంతగాదు. ఎల్లప్పుడు మగవాని దొంగము మటమటు. ఆఁడుదాని దొంగము కొఱకొఱ. వారిగృహములు సంతోషరహితములై దగ్ధమై పోయినసౌఖ్యానురాగముల స్మశానములట్లు కనఁబడు చుండును. రవంతయోరిమి జీవనమునకెంతోవికాశమును దెచ్చును.ఓరిమిలేకపోయె నాయిల్లు చీకటికోణమట్లుండును. మనస్సులుఁడీపోయినతరువాత కార్యము లేదు. ఎంతినమోక్షైనను జిగురించును గానీ విరిగినమలన్నులతుకొనవు. ఆశ లడుగంటిపోయినవెనుక అనురాగము లకాలమందే యంతరించిన వెనుకభార్యాభర్తలుతమతప్పులు దెలిసికొని ,,అయ్యో మాలో నెవరివద్దనైన గొంచెముకాంత మున్నపటిమున సంసార మింత నిస్సారము గాకుండ, నీదినము లన్నియు నెంతోసౌఖ్యముగా దెల్సునుగదా,, యని పశ్చాత్తాపము నొందుచుందురు. పొందినగార్య మేమి? పాశము ముదిరిపోయినతరువాత దేహయాత్ర నడపుట మరి

యొకసారి యాడి చూచుట కాట గాదు. గతించినది గతించుటయే. యీవనము మరలీదు. పోయిన సంసారము కుదురుపడదు.

ఉమ—అక్కయ్యా! నీవు చెప్పినది కతినముగానున్నను సత్యమే. ఈవర్షించము వనేకగృహములు గతించిన యనురాగములయొక్క ఛాయలచే నల్లబడి కేవలము స్మశానములవలె నున్నవి. మనచిన్న తనమందు పుస్తకములలో సీతారామబలయొక్క దాంపత్యము, సావిత్రిసత్యవంతుల యనురాగము వదివి వివాహము లైనతరువాత మన జీవనములుగూడ నావిధముగానే యొడలేని సౌఖ్యసరంపసు లైయుండు నని యెంతెంతో యాట లూరితిమి కాని పెద్దవాళ్ళకై లోకవ్యవహారములు చక్కగా దెలిసికొన్న తరువాత వెనుకటి వనకోరికలు స్వప్నము లని తెలియుచున్నవి. ఇప్పటికి కన్నులు తెరచినా మని తెలిసికొనగ లము. శాంతసంతోషములు తప్పక నిలుచు నని తలచిన చోట్ల ఎడతెగని వైరము నిలుచుట చూడగా శరీరము వణకునుగదా అధికారము కొరకు, డాబులుకొట్టుకు ఆడవాళ్ళు, మగవాళ్ళు గొడవపడి తన్నుకొని చచ్చుట నూడగా ప్రపంచమునీద వినుగువుట్టును సజ్జనుల మంచితనములు కనిపెట్టి తాము సౌఖ్యపడు దుష్టమతులు మనము చూచుచుందుము. స్వలాభము జూచుకొనని యోగుక్తులయొక్క నెత్తురు పీల్చువేయునట్టి యపాత్రలాభపరాయణుల కూడ వినము చూచుచుందుము. లేంపు లేని యీకయ్యము లొండ్లుగవచ్చినకొలది మరింతదట్టమై భయంకరిమగుచు చిట్టచివర కీశ్వరిలో నెవరో యొకరు చచ్చి బూడిదయైన తరువాత కలహమంత మగును, అప్పుడు కొంప విడిచి పెంకులెగిరిపోవునట్లు లేనుపులు, పెడబొబ్బలు, బయలుదేరును చచ్చినవాని కన్నులు చేరడేసి యన్నట్లు పోయినవారలను వేయినోళ్ళ బొగడుచు కొనని రాగములు దీయుచుందురు. చచ్చినతరువాత జేసెడు విలాపములకంటె బ్రతికియున్నప్పుడు రవంతకనికరము జూపిన

ను, ఒక్క మంచిమాట యాడినను, యెంతో బాగుండి యుండునుగ దా యని యప్పుడు పయివారికిఁ దోఁచును. బ్రతికియున్నప్పుడు కట్టు కొనుటకు బట్ట లియ్యనివారు చచ్చినతరువాత బ్రాహ్మభోక్తలకు వ స్త్రము లిత్తురు, బ్రతికియున్నప్పుడు తిన్నగాఁ దిండి యైనఁబెట్టనివా రు చచ్చినతరువాత భోక్తలకు మూఁకుడిపప్పు గడ్డించి పంచభక్ష్యప రమాన్నములత్రో భోజనమిడుదురు ఇది మన బ్రతుకులలో నున్నవి చారభాగము. మన పూర్వకవీశ్వరు లిటువంటికథల నెప్పుడు వర్ణించి యెఱుఁగరు. వారేగాదు ఈనాటి పరిబంధవేత్తలు గూడ నీకథలవారి యరు. ఇది వారియటకు వీఁకలేనంత యరుచిగా నుండునని గాఁబో వారు వీటిని ముట్టరు.

బింబ—ఉమా! నీవు చిత్రముగా మాటలాడు చున్నావేమి? నామాటలకు నీవు తప్పర్థము చేసికొన్నట్లు తోఁచు చున్నది. కవులు పరిగ్రహమందుఁ గలరు. కొన్నిండ్లలో నవి ముఖ్యముగ సంతోష మును గూకటివేళ్ళతోఁ బెల్లగించివేయును. ఇప్పుడు నేను చెప్పిన వి నూట నాఁట నొకటిగాని యెల్ల సంసారములలోను జరుగువవిగావు. లోకములో నాఁడవారిదు మగవాండ్రు పరిపూర్ణులుగారు. కావున ఒ గొన్ని లోపములుండును. అయినను సంసారములో నొకరికొకరు సహా యముఁ జేసికొనవలసియున్నారు. కాబట్టి యోరిమి గలిగి యొకరిత ప్పుల నొకరు తమించుకొనుచు జేరాయాత్ర నడపవలయును. ఉమా! నీవు చాల బాధలుపడినావు. అందుచేత సంసారము నిస్సార మని త లంచు చున్నావు. నీమాటలు వినఁగా నాకు భయమగు చున్నది. నీ సంగతి నాకు బోధపడినట్లే లేదు.

ఉమ—అక్కయ్యా! నాసంగతి నీకు బోధపడునట్టికాలము రాకపోవుటయే మేలు. జాలిగుండె గలవానిభార్యవు నీవు అయోమా యములవలె నున్న వసంసారముల సంగతి నెట్లు తెలిసికొనగలవు? కాళ్ళ

పెఱువులో నున్న విశాలాటీయూకుల యిల్లు భూలోకస్వర్గము. వేయేం డ్లకు నది యాలాగునన్నే యుండవలెను. నాఅదృష్టమువేరు, నేను నీ వలెఁ బెనిమిటి కనుకూలముగా నడచుకొనుదాని నైనాను. ఆయన గూడ నీభర్తవలె శాంతమూర్తిగారు. బిందక్కయ్యా! ఇన్నిందులకు? మాగొడవలు తఱిచి తఱిచి యడుగకు. ఈసంసారపుపందెము మేము గూడ నొక్కసారి వేసిచూచినాము. అందులో గట్టిదెబ్బ తిని తొలగి పోయినాము.

బిందు—ఉమా! ఓడిపోయినట్లు నీవనుకొను చున్నావు కాని నీవోడిపోలేదు. ఏదో మగఁడు చిన్నతనముచేతఁ గొంచెముతప్పుతోఁ వపటినాఁడని యిరువదియేండ్ల పిన్నవ్రత సహస్రము మునిఁగిపోయినదాని వలె నన్నియు వదలుకొని కూర్చుండుట బాగులేదు. ఇది నేనొప్పి కోను. నీకు కావలసినంతయదృష్టము పట్టుదలఁచి యున్నది ఏదో సాధనము చేసికొనుటకు వీలులేని యాపదలు లేవు సరియైనపరియత్న ముఁ జేసినయెడల మంచిమార్గమునకుఁ దిరుగనిమగవాఁడు లేఁడు. ఎడ తెగనిపేరిమచేతను, బతిభక్తిచేతను, ఆఁచుది నుప్పుపఱిచుకొనుటకు వీలులేని సంసారముండదు. మన యజమానులు అనఁగా మగవాఁడు తము కుక్కలవిధాఁడ నూపించినన్నే చిఱుచప్పుళ్లు నవ్వుచు నొకప్పు డనురాగమును జూపుదురు మఱియొకప్పుడు మనము వారిపాదములఁ బైఁబడి వేఁడుకొను చున్నను ఆపాదపద్మములతోఁ దన్ని వేయుదురు.

బిందు—పైవిధమున నెంతబ్రతిమాలుచున్నను మనమ్ము మా త్రమ్ము కలకాలమందున నామెమాట బన్నియు నప్రియములై దెలు పుచుండెను. ఉమకు గలిగినయవమానముల నామె నోటినుడీ చెప్పిం చి యామెకు బాధ గలిగించిచండుకు బిందు మిక్కిలి విచారించెను. వీలయిన నుమ సహజముగ గర్వముగాంభీర్యముగలది గావ్రువ ణసయ వద్ద నెవ్వరికిఁ దెలుపుట కిష్టము లేనిదై యుండెను. అట్లు కొంతసేప

నేవు విచారించి బిందు మతికొంతసేపు మాపుమాటాడఁ జాలకపో
యెను. అయిన నుమవిూఁద నామె కధికప్రేమ యుండుటచేతను, ఆమె
మనస్సు స్వస్థపరచగల ననునమ్మకముండుట చేతను దనకు దగ్గఱచు
ట్టముఁ బ్రియసఖియు సైనతమామెను దుఃఖమహారణ్యసుధాక్షమునవిడిచి
పోవుట కిష్టములేక యామెను మతింత దగ్గఱదీసి యక్కునఁ జేర్చి
తలవిూఁదఁ జేయివైచి నిమిరెను. ఉనుయు మిక్కిలి యలసిపోయిన
చంటిబిడ్డవలె తల కడుపుకోఁజేర్చి యామె యొడిలోఁ బండుకొనెను.
అప్పుడు బిందు మెల్లగ నిట్లనియె "అమ్మాయీ! ఉమా! నీవీలాటి
మాట లాడఁకే. నీమాటలు వినఁగా నాకెంతో బాధగానున్నది బాధ
లుదుఃఖములు మన కంవరకు వచ్చును. మనస్థితిగతు లెట్లున్న నాకష్ట
ములను ధైర్యముతో నెదుర్కొని మనము వాటిని జయింపవలెను.
పూర్వకాలములో నాఁడవాళ్ళు అత్తమామలలోను, ఆడబిడ్డలలోను,
గ్రామపురములు చేయుచుండెడివారు కొడుకులు తమ సంపాదన మంత
యుఁ దెచ్చి తండ్రిచేతిలోఁ బోసెడివారు. కోడళ్ళందఱు నత్తగారు
చెప్పినట్లు నడచుకొని పనిపాటలు చేసెడివారు. తల్లిదండ్రుల పెత్తన
మంతయు వారిందరనుండి సంసారము లెంతోగుట్టుగా గౌరవముగా జరిగిపోవు
చుండెడివి. ఈమాయుకాలములో పెండ్లాలు కాపురానికి రాఁగానేయ
త్తమామలయదుపాజ్ఞలు లేకుండ, మగఁడు పెండ్లాము వేరేయుండవలె
నని బుద్ధులు పుట్టుచున్నవి. అన్నదమ్ములు వేరేయుండుటయేగాని మను
షులాగునఁ గలిసి యున్నకుటుంబ మొక్కటియు లేదు గదా. ఇది
యొకందుచేత మంచిదేయై యుండువచ్చును. కాని క్రొత్త కాపురం
ములు పెట్టినపుడు మగవాఁడు ఇల్లు దిద్దుకొనుటకు సమర్థుఁడై యుండ
వలెను. ఆఁడది గృహకృత్యములు నేర్చి యుండవలెను. ఉబలాటపడి
క్రొత్త కాపురములు పెట్టుటయే గాని మనవాళ్ళవిమాత్రము నేర్చి
కొనుట లేదు. అందుచేత ననురాగ ముండవలసినచోట నలజడి, ద్వై

కనుత్సా హము లండవలసినచోట్ల నత్యుత్సాహములు బయలుదేఱుచున్నవి నాహాటపడ్డాము. మన సుఖదుఃఖములకు మనబుద్ధులు మనము కర్త లము గాని యదృష్టలోపములు గావు.

ఉమ—(కొంతవరకు మనస్సు కలకడేర) అక్కయ్యా! చూ. డగా నాబుద్ధికి మన పూర్వపుబుద్ధులే యింతకన్న సౌఖ్యములుగాఁ గనఁబడుచున్నవి. పెద్దవారికి జడిసి పడుచుమగవాళ్ళు భయభక్తులు గలిగి యుండెడివారు. బోడిల్లు పనిసాటులు శ్రద్ధగలిగి చేసెడివారు.

బిందు—అవున్నిజమే! మన మాడవాళ్ళము. తమంచిచెడ్డలు విచారింపఁ దగినవాళ్ళము మనము కాము. పరిపంచ మంతటఁ బూర్వ పద్ధతు లణగి పోవుచున్ననియు నిప్పటి పద్ధతిపరిణామము మంగఁడు మొం డ్డాము వేరుగానుండి తమభార్య కొంకరికి బగలనీయకుండఁ బరపక్ష సుఖములకుఁ దమరే ప్రాచీపడి సంసారభేదోదయమ్మవఁగను జేయుటవల్ల ధైర్యసాహసములు గలిగి యుండవలెనని మీబావగారు తరుచుగాఁ జెప్పుచుండురు. ఇదియే గాక మఱియొకటికూడ నున్నది శ్వశురకుటుం బములనుండి బంధువర్గములనుండి విడిపోయి వచ్చేదో నకార్యమును మీరాఁ దవేసికొని దానినిమిత్తమయి తమయాపచ్చికి వినియోగించు వారనే కులు కలరు. సకలసంసారబంధములు దెగఁగోసి యీశ్వరారాధనము నిమిత్తమే పాటుపడువారు కొందఱు గలరు.

ఉమ—అక్కయ్యా! ఈశ్వరారాధమునకై తమజన్మము వినియోగించెడువారు ధన్యులుగదా. అటువంటి మహానుభావులు సంసా రమును వదలిపేసి చేతనైనంతనట్టుకూ కోడలు కుసకారములు చేయు చు నొకచోట నిలువక దేశాటనము జేయుచు నెల్లప్పుడు బ్రహ్మానం ద మనుభవించు చుండు రనియు మారు వచ్చినను మిగిలిన వెనుక నా యాయాశముగఁ బరమపదము పొందుదురనియు మహాత్ములు చె

చుకొని మాయింటి కప్పుడప్పుడు యోగులు యోగినులు వచ్చుచుండ
టివారు నేను వారిని బఱిచుగా జూచెడిదానను. అప్పుడు నేను వారి
నెంతో గౌరవించి భోజనముపెట్టి వారు చూచినదివ్య స్థలములను
గురించి దేవాలయములను గురించి చిత్రవిచిత్రములుగ వర్ణించి వారు
చెప్పుచుండఁగా రాత్రి పొద్దుపోయెడివరకు మేలుకొని యెంతో
ఆశక్తితో వినుచుండెడిదానను. జ్ఞానులైన మన పెద్దలు దుఃఖభారము
చేతఁ గ్రుంగిపోయినపారి కటువంటి జీవనమే యుత్తమ మని చెప్పుతో
వున్నారు. అటువంటి నెమ్మది నాకుఁ గూడఁ గలిగిన బాగుండును.

బిందు.—ఉమా! వారు ధన్యులన్న మాట నిజమే. కాని యది
మనవంటివారి కొర కేర్పడినదిగాదు. ఈలోకములో మనవంటివారము
కూడ ధన్యుల మగుటకుఁ గొన్ని ధర్మము లేర్పడి యున్నవి. అవి ము
ఖ్య నిత్యకృత్యములలోనే యున్నవి. ఈకృతనిత్యములను మనము భక్తి
శ్రద్ధలతోఁ జేసితిమా మనము లోటు లేకుండ భగవంతునారాధించి
నవారమే యగుదుము. దయాళుఁడైన భగవంతుఁడు మహోకునుల
యొక్క, ఋషులయొక్క కార్యములు నెంతయాదరించునో మనచిన్న
చిన్నపనులఁ గూడ నంతగానే యాదరించును. ఈవిధముగా శ్రద్ధపడి
మనధర్మముల మనము నిరవేర్చితిమా యవసానకాలమందు గతదిన
ములలో మనము జేసిన చర్యల నన్నిటి జ్ఞాపకము దెచ్చుకొని నిర్భయ
ముగా మనము శరీరము విడువ వచ్చును. సర్వసాక్షి అయిన భగవంతు
డు గూడ మన చర్యలను మెచ్చును.

ఉమ—చెప్పు. అక్కయ్యా! చెప్పు. (అని బాష్పములతో నిం
డిన తనకన్నులెత్తి యాతనివంకఁ జూచి) సంతాపము నొందినవానిమా
న్నులకు నీమాట లమృతమువలె నున్నవి. చిన్నవుడు నీమాటలు నే
నెంతో ప్రీతిగా వినుచుండెడిదానను. ఇప్పుడు పెద్దదాన నైనతరువా
తఁగూడ నీమాటలు వినలేకే కావలసినదాన నైతిని. నేను వట్టి తె

లేవి శక్యమవమొద్దుగా. హాస్యాలీ నీకు దండము పెట్టుదును. గాని నేను చేయఁబడినపని యేమిటో తెలిపిపజెప్పి నన్ను నీకడపులోఁ బెట్టు కోవమ్మా.

బిందు—ఓసీ! ఉమా! ఆలాగంటివా నీకున్నాదరకము లేదను కొనవలసి వచ్చును నీవంటిసిగరున్ని కిలుస్నారఁ బే నీకున్న భాగ్యము, నీకున్నతీవి నుఱొకరికిఁగన్న పతిమున జన్మపటి స్నేహితులతో, అందు లో మాపంటి పేదవాళ్ళతో పల్లెత్తి మాటలాడుదురా? ఇంత మంచి మనస్సున్న యాఁడుది అన్నికష్టములు పాటి గట్టెక్కి తప్పక మఱపడ గలదు. ప్రస్తుతము నీకున్న బాధలను బోఁ గొట్టుకొనుటకుఁ బ్రియ త్నించు, తొడదాని కుండవలసినశాంతము, విశ్వాసము నీమనస్సులో నుంచుకో. అటుపిన్నట పెనిమిటి గుణమును మెచ్చించినభార్యవై కు మారాళ్ళ తల్లివై యెంతో అధిక సుఖ పడుదువు,, ఈమాటలు వినఁగా నే యుమయొక్క పెదవులమీఁద నవ్వచ్చియు రానిజిపనగత్ర కొంచెము మొ లాత్తెను. కాని యామె మానికిఁ బ్రత్యుత్తరముమాత్ర మీయ లేదు. ఇంతలోఁ చలవాఁటి ఘట్టిపుబండి చప్పుడు నౌకరుల పరుగు లు గడబిడలు వినవచ్చెను. ఆథ్వనివిఁగొమో పెనుకటి యనుభవమునుబ టి యము చక్కఁగా నెఱుఁగును. అంతట నామె తన పినతండ్రి కూ తురువంక జూచి లోలోపలనుండి వచ్చుచున్న గుబులు కపఁచుగొని మిక్కిలి మెల్లఁగా నామెతో "విన్లనియె ఁబిందక్కఁహొన్లా! ఆకిటికీలో నుండి యొక్క మారు చూఁడు. మానసంనారసౌఖ్యము కొంతసీకగువ మును,, అనప్రభు బిం దానిఁ జూచెను. చూడఁగానే యామెగుండె నడవడలాడెను. ధనంజయుఁడు తొటిలోపలుండి యిటికి వచ్చెను. ఆ చేమకట్టినవస్త్రములు చెదిరిపోయి యుండెను. ఒంటిమీఁద గుడ్డలో ఱుగక స్నానము లేక యున్నతోఁబుట్టుప విగ్రహమును నేఁకులు ప ట్టుకొని మేడమీఁదికి దీసికొనిపోయి కాఁగిన సారామత్తు నిద్రలో ఉ

గిపోవుటకై పండుకొనఁబెట్టిరి. ఆసువస్థఁ జూడఁగానే బింబకన్నులు బాష్పపూరితములు కాఁగా సమవర్తికు వచ్చి కొగలించుకొ

ఉమా! ఆపఁది పడవలసినబాధలు ననుభవింపఁదగినవి యనుభవములు ననుభవించు చున్నావే అమ్మా! నీవెంతేబాధపడు చున్నావో దేవున కుఁ దెలియవలెను. నాలుగుమాఁడు మాసములలోనే యెంతో మారిపోయినావు నీవుచిక్కి మారిపోయి యున్నావు. అయితే అయినదిలే అమ్మా! తొందరపడకు. కోపగించుకొనకు. ఎంతేదుఃఖము వచ్చిన నంతదుఃఖము పడకు. ఈబాములన్నియు నెంతో యోపికతో సహము. యిప్పటికిని, ఆయనను నంతోషపెట్టుటకుమంచిమార్గమున దిద్దుకొనుటకుఁ బ్రయత్నముఁజేయుము. ఇంతకంటె దుర్వ్యసనములతోఁ బగిలి తిన్న గా భర్తృలైన పోయి తిరిగి బాగుపడి పుత్రులైన సంతానసౌఖ్యమును మరగి నడచుకొన్నవారి నెందఱినో యెఱుంగుదును. పరికాశమానమై న నీబ్రతుకున కడ్డమువచ్చిన దుఃఖమేఘములను దొలగింపజేయు మని నేను దైవమును వేయివిధములఁ బ్రార్థించెదను. ఇదిభగవంతుఁడే చేయవలెను. మనుష్యమాత్రునివలనఁ గాదు.

ఉమ—భగవంతుఁడు గాదు. నామరణమే యీదుఃఖమును దీర్చును. అని మెల్లగాఁదనలో ననుకొను చుండఁగా బింబ వెళ్లుదునని చెప్పి కన్నులనుండి బాష్పములు దొరగ నాయెను వదలివెళ్ళెను.

పదియవ పరికరణము.

దేవీనవరాత్రములు.

దేవీనవరాత్రములు నవినోపించినవి. దేశ మంతయు నవనవ వికాసముతో నిండియుండెను. స్త్రీలు పురుషులు తమకు బిడ్డలకు నూత నవస్త్రములు సంపాదించి యలిథరించుట కెంతో ముచ్చటపడుచుం డిరి. పాఠశాలలు కట్టివేసిరి. పూజలు జరుగుచున్న గృహములలో

నాటకము లాడుటకు, జాతరలు చేయుటకు సేరాపాటు చేయఁబడెను. సింహావ హాసము నెక్కిన వీరరసాధిదేవతయగు కాళికా దేవియొక్క విగ్రహాములు కుమ్మరవాండ్రి వేలకొలఁది చేసి యలంకరించి యమ్మఁ జొచ్చిరి. గృహాయజమానురాండ్రు భోజనపదార్థములు సంగ్రహించుట మొదలగు పర్యయత్నములు వివిగా జేయఁజొచ్చిరి. పెండ్లికూతుళ్ళ గలతల్లులు తమయల్లుళ్ళనిమిత్తమై మంచి మంచి పిండివంటలు పంచి సిద్ధముచేసిరి. దూరదేశములలో పదోద్యోగములు చేయుచున్న పడుచువాండ్రిభార్యలు పుట్టినయిండ్లనుండి యీఁడుగతుఁబట్ట కతమభర్తలు వత్తురని నిశ్చయించుకొని దినములు లెక్కపెట్టుకొనఁ జొచ్చిరి. "నాపుగసుకి సెలవుదొరకునా? దొరగా రాయనను ఇక్కడికి రానిత్తురా? ఎందుకు రాఁడీఁడు? ఆదొరలుమాత్రమిము తనుస్వదేశములో నున్నతమభార్యలను చూడఁపలయునని అప్పుడప్పుడు తలఁచుకోరా?" అని భర్తలయాగమనమును బ్రతీక్షించుచున్నయుపతులెంతోఁ దలంపఁ జొచ్చిరి.

భాగ్యవంతులకు విలాసవంతులకు భోగ మనుభవించు కాలమిదె. రహస్యస్నేహములు గలపడుచువాండ్రితమపిరానురాండ్రితో గలిసి పడవషికారు వెళ్ళుటకై నావలద్దెకు వుచ్చుకొనికి నాటకశాలలో నృత్యగానములు వినుటకై తగినయేర్పాటులు చేయఁబడెను. ఈమహోత్సవమునకు సర్వవిధపర్యయత్నములు జరుగును గనుక ఇది యున్నదా అది యున్నదా అని వేరుగ నడుగనక్కరలేదు ఈఁడు గనంతోమము పట్టణములలోకంటెఁ బల్లెలలో విశేషముగా నుండును. భగవతియైనభూదేవి కరతాఁకులపుపంటలను శోభనమున కొనంగెను. రైతులు చేలుకోసి కుప్పలు నూర్చికొని భూయజమానులకు శిస్తులిచ్చివేసి ఋణదాతలకు బాకీమొత్తములు తీర్చి ధాన్యములు గాదులలోను పురులలోను బోసికొనిరి. మంచిసంటలు పండించిన కాఁపులుపడుచు

భార్యలు గాదులలోనిధాన్యము కొంత చాటుగ దీసికొని పగ్గకసం తలకుఁ బోయి ఆధాన్యమిచ్చి అంచుచీరలు, నల్లపూసలు, గాజులు కొనితెచ్చికొనిరి. స్త్రీలుఁ బురుషులు తమతమస్థితికిం దగ్గట్లు పోడిమిగఁ బంటపండుగలు చేసికొనిరి. మొత్తముమీఁద నీదేశములో నున్నట్లు పోడిమిగ తనివిగలిగి జీవించుసంటకాఁళ్లలు లోకమందెక్కడను లేరు.

వానలు వెనుకబట్టినవి. మునుపు పదిదలకొలఁది మైళ్ళస్థలము నాక్రమించి పెచ్చుపెరిగి గట్లకెగదాసిన మహానదులు ప్రవాహములు కాలక్రమమున నన్నగిలి నిజగర్భముల మాత్రమే యాక్రమించుకొని యుండెను. భూదేవియుఁ బావనస్నానముజేసి కొత్తబట్ట కట్టుకొన్న దానివలెఁ బచ్చఁదనము దాల్చి రమణీయముగఁ గనఁబడెను. పనోహరమైన యాశరత్కాలమందు చంద్రమండలము సంపూర్ణప్రభాసం తతమై పొలములమీఁదను బురములమీఁదను గ్రామములమీఁదను ఆరామములమీఁదను దనకిరణములం బ్రసరింపఁజేసి వెన్నెలలఁ గురి యుచు మహానందజనక మయ్యెను. వాయువ్యాలు నిశ్చలమునను జలి యును లేక సుఖముగ శరీరములఁ స్పృశియించుచు భోగ్యములై యుం డెను. వేయేల! ప్రతివత్సరపు పండుగదినములలో నుండవలసినవిధముగ సుఖప్రదముగ శుభసూచకముగనుండెను. గ్రామములయందలి ప్రతి గృహమందు ధాన్యరాశులను దంత్రీటవలన పొరుగూటనలనఁ గలుగు చప్పుడుఁ వినఁబడుచు వచ్చెను. గుడిసెలలోఁ గాఁపురము సేయుపే దలు గడ్డితోఁ దమయిండ్లను నేసికొనిరి. ఈశరత్కాలపుపూజ పంట కాఁళ్లపూజయే యని చెప్పవచ్చును. వీల యన సింహరాశిగానుక వచ్చెడు కన్యారాశిని సింహాముమీఁదనెక్కి వచ్చెడు పర్వతకన్యయైన పార్వతిగ జనులు భావించిరని తోఁచుచున్నది. సలక్షణమైన ఈనందుగదినములు సయితము, ఉమకు సంతోషమును గలిగింపఁగ

దేవ్యా. స్వభావమునుచేత నామె మిత్రభాషిణి. దానికిం దోడుగ మ
యూకావరణమునను పునోరభభగ్నత్రయ నామె హృదయమున లోతు
ప లనుకొనియెను. ధనంజయుడను ఉన్నతచిత్త యైనయామెకంట నె
డుపడిన నొకవిధమైన సిగ్గును జిన్నతనమును బొందఁజొచ్చెను. క
యంతవిపద్ద మున్నమంచిమాఁడ మనసు పొప్పుకొన వలయును. దప్పుప
ర్గములను బట్టి సాముద్రి వన్నుచేయుచున్న యాదూబ యసహ్యాకర
ప్రవ ను దుర్వ్యసనములు మానసులయా మనియు మానలేమున్న నథ
పత్యము పైకంతషూరోపముగఁగనఁబడకుండనుండవలయుననియు మా
పడాపకుండనుండవలయుననియుఁ గొన్నినాళ్ళుసహియత్నించెను కాని
ఁడను దుర్బలుఁడనఁ బ్రాణేశుఁడను వగుబచేతఁ జిరకాలమునుండి చ
శ్రాంచిన మనంగ్లానమును సహియత్నముల నడఁగఁదొక్కి
డి మాయుఁడగాక, ప్రతిదినము బ్రతికి, అతనిమిత్తుపఁ బీల్చుచున్న స్నే
ప్రబలమై కాకపోయి యుండి మృగినను విరిచి చానిని తీణ
ట్టుపడిపోవుఁడు బొచ్చిగి కుండుచేత సహజమై తీణకాలు. మన
ప్రకృతమున నిట్లు చిక్కుపడి యుండుటకంటె నెక్కువనయ
తమాట్లో దుఃఖకరము కాదు. దానిపతియు, ధనంజయుకు మ
వంటి కలుగుఁబడిన యట్లు మొదలు నిచ్చి స్నేహము పొందుచు వచ్చి
ను యథాపూర్వమున భార్య యనుచు, బోధించుచుండెను. ఈ విధమున
మానుకొనెను. ఉనిసి సంభవించిన దుఃఖమును వదలి యోలోపల కు
ను, మనకు ప్రియులమే గాని మనకు ప్రియులు కారు. ఎవరికి
ట్టుకొని యేడ్చుచున్నారో వారు మనకు ప్రియులు కారు. వీరు మన
ప్రేమ మనకు ప్రియులమే గాని మనకు ప్రియులు కారు. మనకు
నను మనకు ప్రియులమే గాని మనకు ప్రియులు కారు. మనకు
కొనుచు నమ్మ ఉన్నులు సేరి బోధించుచుండగా అప్పుడప్పుడు

తోషముగాను మాటలాడుచు వచ్చెను. ఇదియుఁ గాక, ఆమె పుచి గలవంటకము లెన్నో స్వహస్తముతోనే వండి, యనురాగబంధమునఁ బెనఁవేసి లోపలికి రానొల్లనియాక్షీని తేశ్వరునికొఱకై చూడఁజొచ్చినకిఁ బంపుచుండును.

అట శరచ్చంద్రుఁడు హేమచంద్రసిలింటికి తరచుగ వచ్చుటమానెను. అప్పుడప్పుడు బిందుమాత్రి మతని నొకనాఁ డమ్మని వర్తమాన మంపుచు వచ్చెను. ప్రతిదినము మధ్యాహ్నమున బిందు యొక్కపనికత్తె కోసినచెఱుకుముక్కలు, పంచదార పట్టినఁ యనాసపండు ముక్కలు మఱికొన్నిభక్ష్యములు శరచ్చంద్రునిమిత్తము కష్టపడి సుధ సిద్ధము చేయుచున్నదని యహూతఁడు స్వల్పకాలములోనే గ్రహించెను. ఈపాప మీమాయాఁడువాఁడు నానిమిత్త మింతకష్ట మేల పడునల యును? నానిమిత్త మింటమీఁద నీవస్తువుల దీసికొని రావ్యవసి యక్కఁ డొకటిరెండుసారు లాపనికత్తెత్తోఁ జెప్పుచువచ్చెను. అట్లనుటయె గాని తెచ్చినప్పుడెల్ల నొక్కముక్కయైన మిగుల కుండ నతఁడు భక్షింపుచు వచ్చినందున నాబెట్టుసరి పైపయిదే గాని మనఃపూరక మైనదిగాదని యాపనికత్తె గ్రహించి యెప్పటియట్లె ప్రతిదినము ఫలహారములఁ దెచ్చి పెట్టుచు వచ్చెను.

ఇట్లు కొన్నివారములు గడువ దేవీనవరాత్రములు వచ్చెను. భవానీపురమందు మిక్కిలి సంపన్నుఁడయిన దేవీప్రసన్ననిని గృహమందు గొప్పయుత్సవములు జరిగెను. ఆగృహమందు గొప్ప దుర్గావిగ్రహము పూజింపబడెను. అహోరాత్రము లెడతెరపిలేక గానములు జరిగెను. అచ్చటి జాతరలు నాటకములు చూచుటకు జనులు గుంపులు గుంపులుగ వచ్చిరి. దేవీప్రసన్ననిభార్య ముంజువసారాలో నొక తెర వెనుక గూర్చుండి మూఁడు రాత్రులు పీసములు పెట్టినదిమొదలు తెల్లవారువరకు మేలుకొని కన్ను మూయక జాతరలు చూచెను. ఇరు

గుపొరుగున నున్నగౌరవము గలయింట్లలో స్త్రీలందరు వచ్చి యామె చుట్టునుఁ గూర్చుండి యాయుత్సవములం జూచిరి. అక్కడి నాటకపు కథలు రాధాకృష్ణుల శృంగారకథలనుండితీసికొని వ్రాసినవి. చూడినపాటలెంతోరమ్యముగా పరవశముచేయునవి గా నుండెను. చూడవచ్చిన స్త్రీలు తమబిడ్డలను గూడ దీసుకొనివచ్చి రాత్రియంతయుఁ దమపాకుల నమలుచు, కథాభాగముఁ జెవులు దొరబెట్టుకొని వినిరి. ఆనాటకప్రయోగమందు విరహాక్రోపముచేత బాధపడు చున్నరాధ యను రాగ బద్ధుఁడయ్యుఁ దన్నువంచనజేసి పోయిన యాటక్కరిగోపాలకృష్ణునిలీలలను గూర్చిగానము జేసి యేడ్చినప్పుడు, చూడవచ్చిన స్త్రీలందరు విశేషముగ నమ్మఖించిరి. జేవీపర్వనున్ననిభార్య బిందుమగూడ బిలిచినందున వెళ్ళకపోవుట నుంచిడిగాదని యామె కూడ నుత్సవము నకుఁ బోఁ దలఁచి రెండునాటిరాత్రి బిడ్డల నిద్దరను నుధ కప్పఁజెప్పి మళ్ళి రాధాకృష్ణనాటకమును జూచెను. ఆమె తిరిగి నచ్చి భర్తతోఁ గలిసి మాటలాడునప్పటికి తెల్లవారెను. ,,నాటకము చక్కగా నున్నది. ముఖ్యముగాఁ దనమీఁద మహాకోపము దాల్చినరాధను శ్రీకృష్ణుఁడు బతిమాలినకథపట్టు మిక్కిలి బా గున్నది మీరొకరాత్రి వెళ్ళి యెందుకు చూచి రాఁగూడదు! అని బిందుభర్తతోఁ బలికెను. ,,చాలుచాలు; రాత్రి గాఁ గాపురమునకు వచ్చినప్పుడు నారాధను నేను బతిమాలునప్పటికే నాపాణము విసికిపోయినది. అయనుభవము మఱొకసారి నాకక్కరలేదు. అని సోమచరిదనుఁడు పరిహాసముగా బదులు చెప్పెను. ,,జేసిపోనిశపథములు కల్పించకండి. నానెత్తిమీద నపవాదులు వేయకండి. మీకు పాపము రాఁగలదు.,, అని తనచేయి మగనినోటి కడ్డము పెట్టెను.

దేవీపూజ, ఆశ్వీయుజ శుద్ధ దశమినాటితో సమాప్త మయ్యెను ఆదినమున గొప్పయుత్సవము జరిగెను. క్రిక్కిరిసిన వీధులలోను, గృ

హాసులతోను కూడుకొని మొదటగా బ్రహ్మోత్సవములోను చదీతీరమునను మృదంగాది వాద్యములు ధ్వనులు పిక్కటిల్లినవి. స్త్రీలు పురుషులు తమకుఁగలసమస్తాభరణములను ధరించియేచిన స్త్రీములను గట్టుకొని సము ద్రతరఁగములవలె వెనుకకు ముందుకుఁ బోవుచు వీథులు నిండిరి. వేదలలోఁ జేరలుకూడ నెట్లో సంపాదించి కొత్త బట్టలఁ గట్టుకొని భాగ్యవంతులు వైభవములచేతను బూజామహిమచేతను వసుధాగ్యములు బ్రకటించిరి. జేవీవిగ్రహమును పోకిమృదువాది వాద్యములతోను సంగీతములతోను వీథులఁబెంబడి నూరేఁగించిరి. నాయురాలుకూఁ గానే యీయాయూరేగింపులు కొగడాలతోను, కైదీపములతోను బచ్చదీపములతోను జరిగెను. ఊరేగింపు బాఁగానే బ్రహ్మరథోత్సవ మది లో బాఁజేయఁబడెను. అనంతరము చిత్ర్మమై సంగీతోపన్యాసాలాపనాదేశసుందమ మూతెర్చిన నాట్యశాలయందు యథాచారము జరిగెను. అదియేరకఁగా గొన్నమాసములు కీర్తనలచే చదవబడును. కీర్తనలను మిత్రులు బంధుబృందము, తల్లిదండ్రులు, బిడ్డలు, అన్నదమ్ములు, అక్కచెల్లెండ్రు నొక్కనాఁడు కలిసికొని పరస్పరయోగక్షేమము లడిగి తెలిసి కొనుట కొక్కొక్క యైదయూఁబదిమందిమాత్రము కూలియుండుదురు. వీరిలో భక్తిమతి బెద్దలకుఁ బుత్రికమ్మలు చిన్నపిల్లలు నాట్యాలు పాటలు వాద్యములు వీనిని గూర్చి బంధుబృందమును గోరఁడి కొందరి వారు బహుమతులు లభ్యపరచిరి. అక్కడికిఁ గొన్నదినములు మిగిలినవారు వారివారిపురములకుఁ బోయిరి. మిగిలినవారు వారివారిలో [illegible] ముఖముగా నుండవలయును., మిలువ గలదమ్ము

లు ధరించి వచ్చి తమపాపములకు భక్తితో మొక్కిన చిన్నపిల్లల
ను, తలలు నరసిననృత్తస్త్రీలుకొందరు పైవిధమున మహాపూర్వకముగా
దీవించిరి. ఈయుత్సాహములోఁ బూర్వము మనస్సులో నాటుకొని
యున్న కోపము, ఖేదాయ మొదలగునవి యంతరించిపోయెను. అనే
కసంవత్సరములనుండి మనస్సులు దిరిగిపోయి మాటలులేక యున్నచు
ట్టములు స్నేహితులు ఆనాఁటిరాత్రి సమాధానపడిసట్లును, తల్లిపం
పుల్రలమీఁద కోపగించి యిల్లు విడిచి పోచిపోయినపెంకి పిల్లలు పశ్చా
త్తాపపడి యెంతో వినయముతో మరల కూతాతిలను జేరినట్లును
అనేకనిదర్శనములు గలవు. నిర్వ్యాజ సంతోషకర మైనయాదివ మనే
శాభిపాల్యయ ధేనములను నణఁచి వేయును. అనేకహృదయవ్రణములు
ను మాన్పువేయును మరియు వైరములు శాశ్వతమోఁ కావనియు
పొందు గలిగి యున్నయెడల లాభము గలవనియు స్త్రీలకు బాలుషుల
కుఁ దెలియఁజేయును.

బిందు రాత్రి భోజనము ముగించునప్పటికి రవిశారమి పదియెమి
కంపుగంట లయ్యెను. బిడ్డలు నిదరిపోయిరి. నుధయు భోజనముచేసి
పండుకొనఁబోయెను. హేమచందుర్రీడుగూడఁ బండుకొనెను. హేమ
దూగృహములలో నున్న వాడుకపర్రికము గృహాయజమానురా
లొక్కతెయే భోజనముజేసెను. పనికత్తెయుఁ బగలెల్ల పనిచేసి యింటి
కిపోయెను. భోజనానంతరము బిందు వంటయింటితలుపుమూసి గొళ్లె
ముపేసి మేడమీఁదికిఁ బోవఁబలఁచు చుండఁగా నెవరో తలుపుఁ దట్టి
నట్లు చప్పుడు వినఁబడెను ,,ఇంత పొద్దుపోయినతరువాత వచ్చువా
రెవరు చెప్పుమా,, అని సతిదేహించి బిందు తలుపుఁదీయక యూరక
యుండెను. అంతలో నాచప్పుడు రెండవమారయ్యెను ,,ఎవరాతలుపు
దగ్గర,, అని యామె బిగ్గరగా నడిగెను. అందుకుఁ బ్రత్యుత్తరములేదు.
భర్తకొరకెవరైనవచ్చి యుందురేమోయని యాయన నొకపాది యూ

మంతేగాదలఁచెను. కాని హేమచంద్రుఁడు మిక్కిలియలసిఁ పంపుకొని నిద్రిపోవుటచేత వచ్చిన మనుష్యునిపేరు తెలియకుండ మగనిని లేపుట కామె యిష్టపడదయ్యెను. ఇష్టపడక మెల్లమెల్లఁగా నడుగులు పెట్టుకొనుచు వీధితలుపువద్దకు వెళ్ళి నెమ్మదిగాఁ దలుపుతీసెను. తీయఁగానే యొక మనుష్యుఁడు లోపలఁ బ్రవేశించెను. అతఁడెవరో చీఁకటి లోబిందునకుఁ దెలియ లేదు కాని యొకనిమిషములోనే వచ్చిన యతఁడు శరచ్చంద్రుఁడని యామె తెలుసుకొనెను. కాని యతఁడొంటితో మార్పుచెంది యుండెను. అతని తలవెంట్రుకలు చాలకాలమునుండి కత్తిరించుకొనగపోవుటచేత మొగమున పైఁ బడఁ జొచ్చెను. అతనికన్ను లెప్పటియట్లుండక మునుపటికంటె మెరయుచుండెను. అతని మొగము తెల్లఁబడెను. శరీరము మిక్కిలి శుష్కించి యుండెను. భుజములపై నున్న యుత్తరీయము ఉండవలసినంత పరిశుభ్రముగా లేదు.

"బిందూ! ఇంతకాలమునుండి నిన్నుజూచుటకు రానందుకు నీవు నన్నుక్షమింపవలెను. ఈవేళ ఆశ్వయుజశుద్ధదశమి యగుటచేత నీకు నమస్కారములు చేసి పోవలెనని వచ్చితిని," అని శరచ్చంద్రుఁడు పలికెను.

"అబ్బాయి! నీవు చిరంజీవివై త్వరగాఁ బెండ్లికొడుకువుగమ్ము, నేను బ్రతికియుండగా నీవు ఒకయింటివాఁడవై హాయిగా నున్నప్పుడు నిన్ను చూడవలెననియున్నది. అప్పుగాను తమ్ముని కింతకంటె నాకువదీవన లేమి యివ్వగలదు," అని బిందు బదులుచెప్పెను.

అందుకు శరచ్చంద్రుఁడేమియు నుత్తర మీయక వంగి బిందుపాదములకు నమస్కారముచేసెను. బిందు వానిని మరల దీవించి లేవనెత్తెను. అప్పుడు వారిట్లు మాటాడిరి.

బిందు—నీకీ సువర్తమానము మేము పరిణయదినము వినుచుండుటచేతను మాకు కేదైన చిక్కు సంభవించినయెడల నీవు తప్పకవచ్చి

సహాయము చేయుచుండుమని నమ్మియుండుటచేతను నీవిన్నాళ్ళినుండి మాయింటికి రాలేదని నాకుఁ గోపము లేదన్న కాని నాయన్నా! రాత్రి పగ లొక్కటేనరుఁడను బదివి శరీరము పాడుచేసుకొనుచున్నావేమి? ప్రాణములకంటెఁ బున్నకము లెక్కువా? నీకండ్లు గుంటలుపట్టినవి. మొగము పాల్లబడినది. నీవు రాత్రి చాల పొద్దుపోయినయనుక మేలు గాను చున్నానని తోఁచుచున్నది. నీవు చిన్నప్పటినుండి యుక్తాయుక్తములు తక్కువగా నెరిఁగినవాఁడవు. నీకు నేను చెప్ప వలసినయవసరమున్నదా? నామాటవిను. రాత్రులు సరిగా నిదురిపో. అన్నము వేళపట్టున తిను. నీవంటి తెలివితేటలు గలవాఁడు పరీక్షలను గురించి భయపడనక్కరలేదు.,,

శర—(చిఱునవ్వుతో) బిందూ! పరీక్షలలో జేలుటవల్ల మనుష్యునికి సౌఖ్యము కలుగునా? మన హేమచంద్రుఁడు ఏపరీక్షలయందు తేలినాడు? అతఁడు పొందెడు సౌఖ్యములలో నూరవవంతైనఁ బొందెడివా రెందరున్నారు?

బిందు—ఇన్ని సంగతులు తెలిసినవాఁడవు పరీక్షకోపము బెంగపెట్టుకొని శరీరము చెడగొట్టుకోవలసిన యవసర మేమున్నది.

శర—పరీక్షను గురించి నాకు బెంగ లేదమ్మా!

బిందు—అట్లైన నీ కీమనోవేదన, బెంగయెందువల్ల కలిగినది?

అందుకు శరచ్చంద్రుఁడు ప్రత్యుత్తరము చెప్పక దొంతగాను న్న చప్టామీఁద బిందును గూర్చుండఁబెట్టి యామె ప్రక్కను దాను కూర్చుండి యామెరెండు చేతులు పట్టుకొని తన మొగమామీఁదఁ బెట్టుకొనెను.

బిందు—ఇదేమి టోయి! కంటనీరు పెట్టుగొనుచున్నావా యేమి? నేను వినకూడనిబెంగ యేదైన నీమనమ్మిలో నున్నదా

యేమి?

శర—నునయిన్దరము ఎ ప్ప శేవమ్మ్ణాడు పెరిగినట్లు పెరిగినాడు సీవు విడగూడని బెంగలు నాహృదయములో నేమియు లేవు. నీవు నమ్మలో నున్నది. మర్మము లేకుండ నీవు నాతో జెప్పుదువు. అలాగే నేను నీతో జెప్పుదును.

బిందు—అది తెలిసియుండియు మన చిరకాల స్నేహము మున్ను వన్న గొరిత్తదానిపట్ల జూపుట నీకు ధర్మమా?

శర—నీ వే గొరిత్తనాడవైతే ఇంక నీలోకములో నాపాళ్ళు అను శబ్దము నాకుండనే యుండదు. నాకడుపులోనున్నది. దాచక నీదగ్గఱ వెళ్ళుకొనుటకే వచ్చినాను. కాని నేను పట్టి దురదృష్ట వంతుడను. నిర్భాగ్యుడను (అని ఆతడు గొంచెము వడకెను అత్త ని కన్నులెఱ్ఱబడెను.)

బిందు—(ఆతురతతో మెల్లగా) భయపడకు. నీమనమ్మనాతో నున్నవంతయు అప్పగారివంటిదాన వగునాతోడజెప్పు.

శర—చెప్పనా? కాని నామనస్సు పాడుమనస్సు అయిపోయినది. నేను స్నేహమున్నచోట దోహము చేసినపాపాత్ముడనైనాను మాఅప్పవంటిదానవు నీవు కడుబరచిన దయకు విశ్వాసఘాతుకుడనైతిని. నాహృదయము చీకటిదై నల్లగానున్నది. ఇటువంటి పాపహృదయము నీకుమాత్రి మెల్లి వెల్లడిచేయగలను! (అని యతడు ఆహె మ్రోళ్ళు ఎర్రబడునట్లు రంపుచేతులు గట్టిగా బట్టుకొనెను.)

శరచ్చంద్రుడు అట్లటిగ గడగడ వడకుచుండెను. అతనికన్నులు చిరుతనిన్నీలవలె నెర్రిడడెను. ఇటువంటి స్థితిలో నతని నెన్నడును బిందు చూచి యెఱుగదు చిన్నతనమునుండియు వానిని పోవ ప్రభావముతో జూచుచున్న తనవిషయమున నతడు చెడతలంపులు తలచుచుండునా యని యామె యొకసారి సందేహించి, అటువంటిది

స్వప్నమందైన జనుగదసి మరల నిశ్చయించుకొని మరల భయంగా కారముతో నొడలు తెలియనియట్లు లున్నయూహాదుచ్చవానిని జూచి మనస్సులో భయపడి యాభయమును నివారింప బ్రయత్నించి ముఖ పటిపలెఁ జనువుతోఁగాక కొంచెము కలెనముగా ,,నేఁ నిన్ను చిన్న ప్పటినుండి వాతమ్మునివలె జూచినాను. మీయప్పవలె నీవు నన్ను చూచినాఫ్ట. అందుచేత అప్పగారితోఁ దమ్ముఁడు చెప్పనెలసిన విష యమైన యెడల నీ మనస్సులో నున్న సంగతి తప్పక చెప్పుము,, అని పలికెను.

శర—అయ్యో! నామనస్సులో నున్న యూహలు అప్పగారి తోఁ జెప్పఁదగినవి కావే.

బిందు—అయినఁ జెప్పకు. ఆఁడుదాని చేతులీసడికారముగాఁ నీవు పట్టుకొన గూడదు. అప్పగారియెడల నెంతగౌరవ ముండవలెనో యంతగౌరవముతో మాటాడుము. (అని కోపముతోను దుఃఖముతో ను బదులు చెప్పెను.)

అంతట శరచ్చంద్రిఁ డామె చేతులు వదలివైచి తల వంచుకొ నియెను. బిందుతత్తరపడి ,,అంతట వయోభఁడై అంతటి సత్యానంకు డై అంత శాంతస్వభావుఁ డై యున్న యీచిన్నవాఁడు అట్టి చెడ తలంపులను మనస్సులోఁ బెట్టుకొని యుండునాఁ,, యనిమరల వితర్కించి నందేహమునుండి విముక్తురాలై ధైర్యముతో నిట్లనియె. ,,అబ్బాయీ! నేను వినఁగూఁడనిది నీమనస్సులో నేదియు నుండదు. నీమనసులో నున్నది స్వేచ్ఛగాఁ జెప్పుము, నేను వినఁ బలచుకొన్నాను,,

శర—ఈవయఁ జూపినందుకు భగవంతుఁడు నీకు సకల సౌఖ్య ములిచ్చుగాక! నేనుసుర్మయువిడిచి నామనస్సులో నున్నది నీతోఁ జెప్పె దను గాని నేను చెప్పకయునుపు నాకొక అభయప్రదానమిమ్ము. ఈనా కోరిక సరవేరకభగ్నమై పోయినయెడలనామాటలు నీహృదయములో

నే స్థాపితములై యుండ వలయును. గాని యెన్నటికినిఁ బైకి రాఁ గూడదు.

ఆశ లడుగంటిపోవ, దీర్ఘవిచారమగ్నుఁడనై, బ్రతుక వలసిన వర్గతి నాకుఁ బట్టువచ్చును. కాని నేను వానికి సరకుచేయను. నాంపె పవిత్రమైన, గౌరవార్హమైన పదవిని నలంకరించి లోకులు కాకులన్నుం బోలికమాట బాడుట నాకిష్టములేదు.

"శరచ్చంద్రుఁడా! నీవు నామాట వినుము. నేను నీరహస్యమును బయటఁ బెట్టను,, అని బిందు ప్రత్యుత్తరమును జెప్పెను.

అంతట శరచ్చంద్రుఁడు తన యంతరంగ సంక్షోభము నడఁచుకోయనఁ జేతులను హృదయము విడువఁబెట్టి యదుముకొని ప్రార్థనపూర్వకముగా బిందు హస్తమును బట్టుకొని శవమొగమాపెకగవడకుండ చేయుటకై తలనంచికొని స్పష్టముగా వినఁబడని సన్న మొలుగుతో నిట్లనియె. "నీచెల్లెలు, నిర్మలహృదయము గలయావితంతు మధ, భూలోకమునకుం దిగివచ్చిన యచ్చర. ఆమె నాభార్యయ గనట్లనుగ్రహింపుము.

శరచ్చంద్రుని హృదయమునుండలి మోహపు జడివాన నిప్పుడు బిందు గుర్తెరిఁగెను. కడచినయీరుమాసముల చిత్రచరిత్ర యామెక స్పష్టమయ్యెను, శోకావితంతువు వివాహము బరమపాతకము, లోక నింద, ఆలోచించుటకు వీలు లేని పెట్టిదనంపు.

అప్పటిగియు నతఁడు చంచలమైన యామోహము పలికించిన ఘోరపు నిట్లుపలుకఁ జొచ్చెను. "అక్కా! బిందూ! నామాట వినుము. తమ్మునందుకు ద్రోహము చేసిన దుర్మార్గునిమాట వినుము. విధవ యాశ్రయించిన యాశ్రయణకుఁ కృతజ్ఞత లేక విశ్వాసఘాతుకుఁ డైనవానిమాట వినుము. కాల్పుకారుగాళ్ళమున మీయింట వితంతువై యుండి మీ విశ్వాసమును మధను నేను చూచి యాకృత్యమునకు దెగబడితి నన్న

తోడనే నాలోకొత్త జీవనము పైలుదేరినట్లు నేను తెలిసికొంటిని. అంతకుముందు నే నేకాకియగు విద్యార్థిని. పుస్తకములుతప్ప నాకు మిత్రులులేరు. చదువు తప్ప వేఱేవ్యాపారములేదు. పదుచువాండ్ర యనోభినాన్యానురాగములంగూర్చి నేనుపుస్తకములలో మాత్రమే చదివితిని. కామునులు రంగస్థలము మీాదినటు లని తలంచితిని. ఈశ్వరవత్తము లైన సహజసౌందర్యములు కలిగి తన వైధన్యమం దభాగ్యత యేనాడు గుర్తెఱుంగక యుండిన యీవాఁగుమాయకురాలిని, ఆనవసీతచ్ఛాయరాలిని, ఆడిన్నదానిని నేను మూచినవ్వుడు నాకది వఱి కెన్నఁడు గలుగనియట్టిదని వర్ణింపరానియొక మనోవికారము కలి గెను. కాలమే కర్మకర్మముగ నట్టివికారము నడంచు నని నేను నమ్మి యుంటిని. నావిద్యాగోష్ఠి, తత్సంబంధముగు వ్యాపారములు దానిని తుడిచివేయునని విశ్వసించియుంటిని. కాని నేను కలకత్తాకు వచ్చినత రువాత, దినదిన మామెను జూచుచున్నకొరువాత అవిమ మంతకంతకు నాతలకెక్కినది అక్కా! బిందూ! దినదినముమీాయింటికివచ్చినప్పుడు నన్ను సోదరప్రేమముజూపి సమాదరించితివి. తమునిగారాబము నేయునట్టి యన్నవలెనే హేముఁడు నన్ను గారవించెను. హృదయ మందు మోహాగ్ని రవులుకొల్పుచు, మాటలయందు మాయసేయుచు నేను విశాపవిత్రగృహాముఁ జొచ్చితిని. అతిమానుషసౌందర్యము గల యాదివ్యవిగ్రహమును కనులపండువుగా నేను చూచినకొలఁది నిమీ షమైన యాప్రేమురనమును నేను జతుకొన నారంభించితిని. పలుమా ఱులు సాయంకాలమం దిక్కడకువచ్చి నక్షత్రము లాకాశమున జ్యో తిలవలె బ్రకాశించువరకు నేనాకాప్రక్కను గూర్చుండుచు వచ్చితిని. ఱపుడు నాపనన్నున పైలుదేఱినవిశ్వాసము నాయంతరంగము నట్టిమాత మాపుచువచ్చెను. నీవు దయాకలతో నిచ్చివాని విపరీతభావములను మీ రుంపుము. నమ్మినవారియెడ దు చేసిన మోసమును దూరాలోచ

నలను మన్నింపుము.,, అని శరచ్చంద్రుఁడాగెను. ఆగుటయు బాష్ప శూన్యములైన యాతని నేత్రికలు తళతళ మెరసెను. అట్లొకనిమిష మాగి పరిశాంతస్వీరముతో మఁచల నిట్లనియె.

ఒకనాఁటి సాయంకాలమున నేను కన్నులు తెరచితిని. నేనొక పెద్దగోతిలోఁ బడుచుంటినని తెలిసికొంటిని. నేను నుధనుకూడ బాధించుచుంటి నేమోయను భయమునఁ బిచ్చియెత్తినట్లయితిని. నాయొనర్చినయపరాధమునుండి పాపమునుండి భగవంతుఁడొమెను గాపాడవని నేను నమ్మి నామనస్సులో నేపడుచున్న యపారబాధ యించుకేనియు నామెకుఁ దెలియకుండఁ జేసితిని. అదినము మొదలుకొని నేను మీయిల్లు వదలిపెట్టితిరిగి గుమ్మమువొ త్రొక్కిచూడలేదు. మరచిపోవుటకై పరియత్నించితిని గాని నాపరియత్నములు వ్యర్థమయ్యెను. ప్రాణమంతోనే గాని తుడిచివేయుటకు వీలులేనిభావములు కొన్నియుండును. పసిబిడ్డఁడు చేతులెత్తి ప్రవాహము నాపుటకుఁ బరియత్నములు చేసినట్లు నేనీరెండుమానములు నాయనురాగ ప్రవాహము నాపఁ బరియత్నించి వ్యర్థుఁడనైతి. నామనస్సు పుస్తకములమీఁద స్థిరముగ నిలువుటకుఁ బరియత్నించితినేని. నాట్యరంగములకుఁ బోయి నాపుస్సును వేఱొకమార్గమునకుఁ ద్రిప్పనమకట్టితిని. కొలవుదినములలో నాకళాశాలలోని విద్యార్థులతోఁ గలసి మెలసి, యాడితిని; పాడితిని, ముచ్చటించితిని. ఎన్నోసంగీత సభలకరిగి గానమునువింటిని కాని యొక్క దినము కాదు కదా యొక్కనిమిషమైన నేనీతలంపుల మరవఁజాలనైతిని.

ఈరెండుమాసముల చరిత్రము చెప్పి నీకు విసుగుపుట్టింపఁ దలఁచుకొనలేదు. తలదాఁచుకొనుటకు నీడలేక వీధిలోనే కాలక్షేపము చేయు విరాగ్యుఁడనైతిని గాపడిన పాటులు పడియుంటఁడు.

ఆకాశ! బిందు! నామనస్సులోనున్న మున్నెన్నడు చెప్పుటకు నీవు మమతించితివి గావున నేను నిర్ణయము బలికితిని దోషిని గర్హిం

చిన్నిన్ గర్వించక నామీఁద మనుపు చూపిన పేరిమి చూపుము. నైతి త్రిప్పింపకుము. నే నెంతో పాపము చేసితిని. నీను నిన్ను వంచించితి వనుమాట పరమేశ్వరుఁడెరుఁగును. నీవునాయెడల దిరస్కారమూ జూపువాఁడవు వేని, ప్రపంచములో నీకన్న నామీఁద నభిమానము జూపువారెవరు ? నేను మనుపు గట్టి మనోస్థైర్యము కలవాఁడ వనుకొంటిని నీ నిమ్మిడు పసిబిడ్డకన్న బలహీనుఁడను. అక్కా ! బిందు వన్నపుడ్రోహివి వుము. నన్ను దిరస్కరింపకుము.,,

ఆ వలుకుల కేమని బిందు ప్రత్యుత్తర మీయఁగ లేదు ? 'హిందూ వితంతువు కొకఁడు వివాహము తాఁచుకొనుటయే పెద్ద. ఆకార్యము మహాపాతకము కంటెఘోరకృత్యమని హిందూ ప్రపంచ మంతయు మీఁద పడును. ఆమాట బిందు కెట్లెఱుఁగఁ కన్నుఁడెన్న వచ్చును గదుఁగ ? ఆకొఁభంగము చేత నా పడుచువాఁడు ఘోరకృత్య మేదయినఁ గావించుకొనవచ్చును లేదా బ్రహ్మకియుంచఁగానే పరిత్యజా కొఁభంగముచేత నుశ్శాన్తా మెల్ల డిలుగడి మరణదుఃఖ మనుభవించి నచ్చును.

కాని యీ యువతి, యువతీజన సామాన్యమైన విజ్ఞానము, వివేకము మెఱయ, లేనిధైర్యంబుఁ దెచ్చిపెట్టుకొని దానితో నాపన యముఁగ నిట్లు పలికెను.

,,శరచ్చంద్రుఁడా! దుఃఖపడకుము. బాధ చేసితినని, నేరము చేసితినని నిన్ను నీవు నిందించుకొనకుము. చిన్ననాఁటినుండియు నాకు మ్మనివలె నిన్నుఁ జూచుకొన్నదానను నేను నిన్నుఁ దిరస్కరింతునా? భగవంతుఁడు నాకన్నవమ్మల నియ్యలేదు. ఆపేరిమి విడనాడి యిన్ని దినములు నిన్ను దిరస్కరింతునా? నేనాలాగున చేయలేను. సాధువైన యాఁడుదిగాని మగవాఁడుగాని తిరస్కరించిన వలసినంత మహాపాపము నీవు చేసిన పీడియు లేదు. సంసుసంస్కర్తలు కొందఱు పైలుచేసి

యీనడుమ వితంతు వివాహములను గుఱించి నుపన్యసించినను, మనయా చారములు వితంతు వివాహములను నంగీకరింపవు. అబ్బాయీ! నీవు కోరిన కోరిక మిక్కిలి యసాధ్యమైనది. నేనీవిషయమై భర్తగారితో మాటలాడి, యాయనయిష్టప్రకారము నిర్ణయింపవలెను. కావున దుఃఖింపకుము. నాభర్తగారు దీనిని నమ్మతించినను నమ్మతింపకపోయి నను మేము బ్రదికి యున్నంతకాలము నీమీఁద మాకు మునుపటికంటె నురాగమే. మునుపటి దయయే, మునుపటిమైత్రియే యుండునని నిశ్చయముగా నమ్ముము.,,

శరచ్చంద్రుఁడు—అక్కా! నీవింతదయగా మాటలాడినందు లకు పరమేశ్వరుని యనుగ్రహవర్షము నీపైఁ గురియుగాక! నేను నా పాదములను దాపక యొప్పుకొనిన యాపాడుదినమున నాస్నేహితు రాలు మహాకోపమున మొగము తిప్పుకొనక యొప్పటి మైత్రినే నాపై నెఱపునట్లు చేసిన యీవాగ్దానమును నేనెన్నఁడు మఱి వను.,,

బిందు—ఁనీవు మాపైఁ జూపిన ప్రేమకు, మామీఁద గురిసిన దయావర్షమునకు మేము కృతజ్ఞులమై యుండక, యీమాత్రమున నే కోపించి మొగములు తిప్పుకొన్నచో మేము నాశనమై పోవలసినదే. గాని యీరాత్రి యాసంగతి మఱిలఁ దలపెట్టకుము. మఱియొక ప్రసంగము చేయుదుము. నీవు భోజనము చేసినట్లు లేదు. ఏమైనా తిందువా? మావారినిమిత్తము పలుచనియట్లు పోసినాము. అందులోఁ గొన్ని మిగిలినవి. కాళ్ళు చేతులు కడుగుకొని నాలుగట్టు భక్ష్యములు తిని యింటికి వెళ్ళుదువు గాని.,,

శర—అక్కా! నన్ను క్షమింపుము. నాకేమియుఁ దినవలెనని లేదు. తింటినా జబ్బుచేయును. నేనింటికి వెళ్ళుదును. నేను కొంచెము విశ్రమించవలెను.

బిందు—అట్లయిన రే హృదయమున వచ్చి మా వారితో నా లోచింపుము. నీ మనస్సులో నున్న దంత మా రి యెదుట వాదించి చెప్పుము.

శర—"హేమునికి యెఱుక నా పక్షమున నీవే వకీలించి వా దింపుము. అంతయు నీకే వనలివేసితిని. ఈవిషయ మేదో తేలువరకు నే నతనినిఁ గలుసు కొనఁ జాలను.,,

బిందు—"ఇది లోకముతో లేని వ్యవహారము గనుక మీవా రు దీసి నిటో యిటో తేల్చుటకుఁ గొంత కాలము పట్టును తలోపు న నీవెప్పటి వలెనే యుప్పు డప్పుడు మా యింటికి వచ్చుచుఁ బోవ్చుచుం డుము.,,

శర—ఈ వ్యవహారము తేలువరకు హేమునిగాని సుధనుగాని నేను చూడ దలఁచుకొనలేదు. నన్ను తలపింపుఁగాఁ కాని యీసంగతి పొరబాటున నైనను. ఆమె చెవిఁ జేరనీయకుము. ఆశాభంగము చే తను, దుఃఖము చేతను గుందవలసి నట్లు నావిధి యుండవచ్చును. కా ని సుధ బాధ పడవలసిన యవసరము లేదు.,,

"బిందు—అయితే సరే. నీవె వచ్చి మమ్ముఁ జూచుట కష్ట ము లేక పోయిన పక్షమున మీవారేమి నిర్ణయింతురో నీకు జాబు వ్రాసి తెలియఁజేసెదను.,,

శర—"నట్లు, వ్రాయవద్దు నేనే యెప్పుడో వచ్చి యీసంగ తి రహస్యముగా దెలుసు కొని పోదును. నే నెప్పుడు రావచ్చునో, రాఁప్పుడు మీనిర్ణయము తెలిసి నానుటకు వీలుగా నుండునో. చెప్పు ము.,,

బిందు—"అబ్బాయి! నే నెట్లు చెప్పఁగలను? ఒక ఘడి యు రెండు పూటలలో నిర్ణయించ గల విషయము కాదు గదా యిది! ఇది జాగ్రత్తగా నాలోచించ వలసిన విషయము. అందులో మీవారు

యోచన చేయుటకుఁ జాల కాలము పట్టును. రెండు మూఁడు వార
ములు తరువాత వత్తువా?,,

శర—,ఆలాగే కానిమ్ము. అది దీపాలమూవాళ్యి యగును.
ఆదినమున వత్తును.,,

పదునొకండవపరిచ్ఛేదము.

అమ్మలక్కల సంభాషణము.

శశిచ్చంద్రుఁడు బిందుగృహము విడిచి వెళ్ళుచుండఁగా చేపి
ట్రినన్నుని గృహమునుండి పనికత్తె యొకర్తు చేపికి నివేదనమును చేసి
న భక్ష్యములు కొన్ని తీసికొని లోపలికి వచ్చెను

అప్పుడు బిందుకు దానికి నీకిందినంభాషణము జరిగెను.

పనికత్తె—మా అమ్మగారు నిన్నటినుండి చాలాబా"లా అడిగి
నానని చెప్పి దేవికి నైవేద్యము పెట్టిన పిండివంటలు కొన్ని మీకిమ్మ
ని పంపినది. పోను మీరాయింటికే గాక చాలాయింట్లకు వెళ్ళి వచ్చినా
ను. అందుచేత ఆలస్యమైనది.

బిందు—ఆపళ్ళెము లోఁ బెట్టు. మీపళ్ళెము రేపుఁబంపెదను.
పనికత్తె యట్లు చేసి తనమేలిముసుఁకు సవరించుకొని, మొగ
మావలిపక్కకుఁ దిప్పి, యేనో భావగర్భితముగాఁ జిన్నగవ్వు
నవ్వెను.

బిందు—నీకెందుకే నవ్వుచున్నావు? పూజాదినములలో
మీరాయింట నేమైన వినోదములుగాని చమత్కారములు గాని యున్న
వా యేమి?

పని—పోనెఁగినంతమట్టుకు మాఅమ్మగారింట్లో అట్టువంటి
వేమియులేవు. (అని బిందుకు వినఁబడవలెనని కొంచెము మెల్లఁగావన
లోఁ దానిట్లనుచొనెను.) ఇదే గొప్ప వినోదము. గొప్పవా రిటువంటి

పనులు చేసిరా అది వినోదము. మాపంటి పేదవాడు చేసిరా అమ్మల క్క లాడిపోసికొందురు.

బిందు—నీవేమిటి గొణుగు చున్నావు? వినోద మేమిటి?

పని—కాదమ్మా! కాదు మేము కడుపుకూటికి పనిచేసికొను పేదవాళ్ళము. మాజీతములు తెచ్చికొని మాపొట్టి పోసికొందుమే గాని గొప్పవారి గొడవలెత్తుటకు మాకేమి హక్కున్నదమ్మా!

బిందు—ఆమాట కర్థమేమిటి? స్పష్టముగా చెప్పలేవటే పిల్లా!

పని—(మతిచ మేలిముసుఁ గొకప్రక్కకుఁ దొలఁగించి విమ లునవ్వు నవ్వి) లేదమ్మా! మఁ జేమి లేదు. ఇప్పుడే నిద్రలోవలినుండి వెళ్ళిన పడుచాయన యెవరు? పొద్దుపోయిన తరువాత ఈలాటప్పుడు ఎవరైన స్నేహితుఁడు మిమ్ము చూడవచ్చి నాఁడా యేమిటి?

బిందు—(కొంచెము భయపడి తనలో) వీధితలుపు తీసియున్నది కరచ్చందుగ్రీనకు నాకు జరిగిన సంభాషణ పొంచుండి యిదివిని యుండునా? (ప్రకాశముగఁ దొటుకొనుచు) ఏమే? నీకన్నులు పోయినచా యేమిటి? కరచ్చందుగ్రిని నీవెఱుఁగవా? ఎటిఁగియుండి యెఱుఁగనట్లు నటించు చున్నావా?

పని—లేదమ్మా! లేదు. మీదయవల్ల నాకన్నులు పోలేదు. కరచ్చందుగ్రీడు గారే అనుకొన్నావమ్మా! కాని తల్లీ! గొప్పయింటి పడుచబ్బాయిలు ఈలాగున చేయవచ్చునా? మీయూరివద్దతు లేమో నాకుఁ దెలియవమ్మా! కలకత్తాలో నే నిరువది తొమ్మిదితొండ్లు పని చేసినాను. కాని యిటువంటిసంగతి నేనెక్కడను జూడలేదు. గొప్ప వారి పద్ధతులతో మాకేమిపని తల్లీ! మాజీకాలు, రెండుపూటల భోజనాలు మాకు సరిగా నుంటేచాలు. పొద్దున్న, సాయంకాలము

మాకడుపునిండ కూడు దొరికినన్నాళ్లు మాచుట్టుపక్కల నేమిజరు గునో చూడవలసిన యవసరము మాకేమున్నది?

దేవీప్రసన్నుని యింటిసనికత్తెలు పెంకెతనమునకుఁ బేరుపడి నట్లు బిందు మునుపే యెఱుఁగును. కాని యిటువంటి యాశ్చర్యకార్యములు పలుకునని యామె యెన్నఁడు తలఁచియుండలేదు. అయి నను అటువంటి సమయమున శాంతమువిడిచి కోపించుట వ్యవహారము మఱొక పాడుచేయుట యని చూచెగ్రహించి లేనిచిఱువవ్వు తెచ్చి పెట్టుకొన పలికెను

బిందు—ఏమే పిల్లా! శరచ్చంద్రప్రసక్తులు పిచ్చినని నీకెఱుఁగవా? అతఁడు కుఱ్ఱివాఁడు. వివాహము కాలేదు. దీక్షగాఁ జదువుట చేతను, ఏకాకిలాగున నొక్కఁడే యుండుటచేతను మతి చెడినది. అత వివాటలు, చేతలు లక్ష్యపెట్టనక్కరలేదు.

పని—అమ్మా! మతిపడిపోవచ్చును దానికేమి. కాని యిట్లా గునఁ జేయువచ్చునా? పెండ్లిపిచ్చ యెత్తినవఱకును వెల్లి వివాహ మాడవలెను. కాని నీవుందర ఈవిధముగ వెఱ్ఱివెఱ్ఱి ప్రేలాపనలు ప్రేలుట మంచిదా? అమ్మా! ఆయనకునిన్ను పెండ్లి చేసికొనవలెనని లేదుకద?

బిందు—ఛీ! నీమొగము మండ! యిట్లాటిమాట లాడుటకు నీకు సిగ్గు లేదఁటే? కాదే పిల్లా! ఆతఁడొక చక్కని పిల్లని చూచినాడు. దానిని పెండ్లిచేసికొనవలెనని కోరుచున్నాఁడు తల్లి కాశీలోనున్న దిగనుక ఆమెతోఁ జెప్పుటకు వీలులేక నాతోజెప్పుటకు వచ్చినాఁడు.

పని—అమ్మా! ఎవరా పిల్ల!

బిందు—వివాహము స్థిరపడినతరువాత నీకే తెలియఁగలదు

పని—అమ్మా! దాపటికేల మెందుకు? చెవులు లేవా కన్నులు లేవా మాకు! కవఁబడకపోవుటకు వినఁబడకపోవుటకు మాకంత ము

సలితనము రాలేదు. గుండె పగిలి పోభ్రమేమో యన్నట్లు విరాసుధ కోసమాయన మొఱపెట్టుట నే వినలేదనుకొంటివా? వచ్చే. వచ్చే. దానుకోత్తల్లీ! కాకపోతే యింటిగుట్టు బైటపెట్టుకొని అవకీర్తి కొనితెచ్చుకొనువారు గలరా లేదాకుటి? ముంచమోసిన పిల్లకు పెండ్లా? పేదవాని కొడుపులో పుట్టినా కులమహాత్మ్యముండ జేరి ఈ టకి కష్ట పట్టరా? ఆధీనము కెప్పినపిల్లకు పెండ్లా? చాకలి కొంపల్లో పంగలికొంపల్లో సైతమిటువంటి మహాత్మ్యము లేదు.

ఈమాటకు రోవినీ ఒడ్డగానే బిందు మొదటిసారి భయపడెను. శరచ్చంద్రోదయము తనయెడల జూపిన మోహమునకు మూర్ఛి ఆపాదు పనికత్తె మాటలాడినంతనేవ్రీ లజ్జయు లేక పోయెను. ఒక పెంకిదాని మాటవల్ల తననిమ్మళంక జీవనమునకు మచ్చ కలుగవనియు, కేవల దాచార సంపత్తి జగద్విదిత మగుటచే పట్టి దెవ్వరు నమ్మరనియు నామె యెఱుంగును. కాని సుధాశరచ్చంద్రుల లవేళ్ళవిరోధ మపనిందాచ్ఛాయయైన వారిలెనా, అది కాఱుచిచ్చు వలె వ్యాపించి బాలికను, దానికీర్తిని నాశనము చేయును.

క్షణక్షణమునకు కామెనుతనన్ను మిక్కిలిబాధిన బాధపడెను. బిందు మనోధైర్యమించు కేనియు కదలక చిక్కబట్టి పెట్టె తెరచి యొకనాణెము తీసి యిచ్చెను. భక్ష్యములు మొదలగు మూడిటలు తెచ్చిన పనికత్తెలకు రెండుమూడురూపాయలు బహుమాన మిచ్చుట సాంప్రదాయ సిద్ధము. ఆమెచేబెట్టి బిందు రూపాయతీసి చూరాత్రి దాని చేతిలోబెట్టి యిట్లనియె. "నీవు దేవీస్థానమ్మందు గారియింట చిరకాలమునుండి పనిచేసిన పనికత్తెవు ఈవనచరాత్రిములలో ఈరూపాయపెట్టి

క్రొత్తచీరకొని కట్టుకో. శరత్తుపిమయమో సీవు విన్నది కన్నది రెండవ కంటివారికిఁ దెలియనీయకు. తెలివితేటలుగల స్త్రీలు పిచ్చివానిమాట లుపాటి సేయరు. ఈవివాహము జరుగుటకాదు. పితంతువునకు వివా హమన్నదికన్నచా, విన్నదా? కులస్తులలోఇంతో అంతో పేరుగ్రహించ్చ గలఖాళ్ళము. మావారంటే క్షరుగు పారుగువారికి, స్నేహితులకు నితి మీతిన గౌరవము. శరచ్చంద్రునితల్లి భూదేవతయని మహాపతివ్రత యని కాశిలో వారుసైత మాముసెంతో గౌరవము చేయుచున్నారు. ఆతని చెల్లెలను ఆచార వ్యవహారములు, మంచి సాంప్రదాయము గల గొప్పయింటివారు చేసికొన్నారు. అన్నిమర్యాద లతుగటఁ దొరికిక్క యిటువంటిపెండ్లి చేయుటకు తరమా? లోకానుభవము గల వారు పిచ్చివాని వేర్రిలాపనలు లెక్కసేయరు. అతని పిచ్చిచేష్టలు నీవు రెండవ కంటివానికిఁ దెలియనిమ్యఁగూడదు. సుమా!"

ఆపసకత్తె బిళ్ళకుడుమలాగున తెల్లనిరూపాయ చేలిలోఁ బడఁ గానే శాంతించి వెనుకటిప్రసంగము మఱచిపోయెను. ఒక్కనిమిసము లోనే మారి యామె యెంతో వినయముతో బిందుతో మాట లాడెను.

పనికత్తె—అమ్మా! మీరన్నమాట నిజము, పిచ్చివానిమాట లెవరు పాటిచేయుదురు? శరచ్చంద్రఁడుగారు నేటిరాత్రి కొంచెము సిద్ధిపుచ్చుకొన్నారేమో? అది మనలో ఆచారమే కాని తప్పుకాదు. మాయింటిలోమాత్రము పడుచువారేమిచేయుచున్నా రనుకొన్నారు? వారు రాత్రి చాటుగా బాలివారిసారాలు తెచ్చి తప్పుకాగుదురు. అమ్మా! వారిగఁతులు, కేకలు నేనేమని మనవి చేయగలను! పిల్లలు తల్లిదండ్రులమాట వినరు. చుట్టాలయెదుట, పెద్దలయెదుట, ఇటువం టిపనులు చేసినందుకు సిగ్గుపడరు. పాడుకాలము వచ్చినదమ్మా! పడు చువారు తమరు చేయవలసిన పనులు మఱచిపోయి చెడిపోయి అల్లరి

గఁ దియగుచున్నాను. శకత్తుగారిమీఁద నేనెందుకు నింద మోపవలె? ఆయనవడతను గుఱించి నేనొకరితో కొండెము లెందుకు చెప్పవలె? నామాట నమ్మకపోతివి! నేనిది బయలుపుచ్చుదునని మీమనసులో బెం గపెట్టుకొనవద్దు.,,

ఆపనికత్తె మిక్కిలి సంతుష్టిఁజెంది యాయిల్లు విడిచిపోయెను. కాని గుర్తిను పెట్టుటకు సిద్ధముగానున్న కోడిపెట్టవలెనే యీరహస్యమెక్కడ కక్కేకుక్కదునా యని యామె తల్లడిల్లఁ జొచ్చెను. దానిస్వభావము తెలిసికొని కైలిఖిగలిగి రూపాయ పాడుచేసికొనక పోయినపక్షమున మిక్కిలి బాగుండును. ఎందుచేతననఁగా దాసిదానికి రహస్యము చెప్పి జూచుమనుట విరివిగా పెళ్లాడిచేయుటకు మొదటిసాధనము. కలకత్తాలో గృహములయుండలి పనికత్తెలు తమ యజమానులగుట్టు మట్టు బైలుపెట్టునంత మహావేగమున విశ్వప్రపంచమందలి నానాభాగములయుండుండు కొలిగాప్రతీఁగలు బహిరంగ వార్తలనై తము వెల్లడిచేయఁజాలవు.

దేవీప్రసన్ననిభార్య యటునాఁ డుదయమునఁ దనయింట నొక చాపమీఁద గూర్చుండి ఇద్దఱు వృద్ధవితంతువులతో మాటలాడఁ జొచ్చెను. స్త్రీసామాన్యమునకు సహజమైన లోకనింద యామె పల్లవిగా నెత్తికొని, యంతము లేనివ్యాఖ్యానము చేయుచు, నిచ్చవచ్చిన తెఱఁగున ముచ్చటించెను.

,,అక్కలారా! సరిగా నేననుకొన్నట్లే జరుగుచున్నదమ్మా! ఈసంగతి జరుగునని నే నెఱుఁగుదు. ఏమంటే ఈదినములలో గొప్ప యింటివాళ్ళకుసీచులకు భేదమేది? అడ్డమైనది. ఆపల్లెనుండి ఈపల్లెనుండి వచ్చినేనుకాయస్థజాతిదానననిచెప్పుకొని కాయస్థులతోఁగలసిమెలసితిరుగుచుండును. వీళ్ళందఱుపరుపుప్రతిష్ఠలుగలకాయస్థులా తల్లీ! పదిపడు నాలుగుతరములకో వీళ్ళెప్పుడైన గొప్పకాయస్థకుటుంబములతో సం

బరితపముబు చేసినారా యేమిటి? ఆలాటివాండ్లతోఁ గటుసిసందులకు మానోటిలో గడ్డిపెట్టవలెను గాని వాండ్లతఁ బ్పేమున్న దమ్మా! మా వారు కచేరినుండి సాయంకాల మింటికి రానియ్యి. ఆయనతోనే సీసం గతి చెప్పకమానను. అమ్మా! ఇదితెందుకు? తనబ్రతా, తనగొప్ప, తన పటువు, తనప్రతిష్ఠ మూటాపు గుర్తెఱుఁగకున్నారు గాని యెఱిఁగిపఱ్ఱు మును ఇటువంటివారిఁతో కలసికొలసి. యుండుట కష్టదుడుగాఁ ఇది ఈలాగున జరుగునని నే నెన్నాళ్ళక్రిందటనో తెలిసికొన్నాను. వాండ్రి భవానీపురములో కాపురము చేయుటకు వచ్చినక్రొత్తలో, మా యింటికి వచ్చి నమ్మొక్కమాటు చూచుటకే తీరుబడి లేక పోయిరదఁట. వానినిబట్టి నారెటువంటివారో నాకు తెలిసిపోయింది. అంత కన్న చిత్రమైనసంగతి చూచినారా! ఆవిధవపిల్ల అంచుచీలు కట్టు కొని మగనితో కాఁపురము చేయుచున్నదానివలె నున్నదమ్మా! అయ్యో! అయ్యో! ఇది యంతేయు జరుగునని నే నెఱుఁగుదునమ్మా! ఏమంటే మర్యాదలు పుట్టుకతో రానలెనుగాని నేర్చికొంటే రావ మ్మా! కిరస్తానులలోనుతురకలలోను విధవవాండ్రికు వివాహములున్న వఁట గాదు? అమ్మా! ఆఁహాగే అచ్చముగా ఆలాగే! తురకలకన్న, కిర స్తానులకన్న మనవాళ్ళ కేమంతమర్యాద మండిపోయినది.

అనవుడు వృద్ధవితంతువులలో శ్యామబల్లి యిట్లనసియె. «నిజమే అమ్మా! నిజమే. ఇంతెందుకు? విధవపిల్ల అఖ్ఖునా! పంచివిచంతువు లందఱు చేసినట్లు ఆపిల్ల ఏకాదశినా ఉపవాస ముండదునుమా! పుణ్యస్త్రీలవలె చేపలుకూడ ఆపిల్ల తినునఁట! ఈ వేళ శుద్ధ ఏకాదశి కదా, మన మీరాతిరి పగలు రేపుసాయంకాలమువఱకు కూడ నన్న ముగిళ్ళు ముట్టుకోమన్నప్పటికి మనము ముట్టుకొంతుమా?,,

ఇంతలో భామితల్లి యందుకొని యిట్లనపలికెను. అక్కా! ఈ చిత్రము వినుఁ. ఆవిధవపిల్లను గుఱ్ఱబండ్లవిూఁదెక్కించి మీకారు తీసి

కొనివెళ్ళెదరు. ఏమిచెప్పుదు! సూర్యోజియం చూచుటకు, ప్రభుత్వులతో టలు చూచుటకుఁ గూడ దానిని తీసికొని వెళ్ళినారఁటు! ఇంతకన్న ఉన్నదా లోకసంప? ఈసిగ్గు చాలదు?

ఆయిన్నడు బృహ్మవితంతులు శ్రవణమాటాడుటచేత ముతీంచ యు కొనాహాము కలిగి, దేవీప్రసన్నుని యిల్లాలు మాటల విచ్ఛేదించి యిట్లనియెఁ. ,,ఆపిల్లలకు, పిల్లమగన్న తల్లికి ఇంతకంటె అసూయేష్ట ఉన్నదా? ఆసిగ్గుమాలినపిల్ల నెచ్చెలిమోఁచ మేలిముసుఁగు వేసికొనకుండా బావగారితో ఎదుటఁబడి మాటలాడు నఁట! కొరచ్చందమ్మునికి మందిమంచి పిండివంటలు, వేపుడుకూరలు తయారుచేసి పంపించునఁట! ఇందు-లో కొరచ్చందుని తప్పేమున్నది అక్కా! అతఁడు మగవాఁడు పైగా పెళ్ళికాలేదు. ఆపైని నెరజాణలు అప్పచెల్లెండ్రిద్దఱు పట్టి లాగు చుండగా తూర్పువాఁడు మలలో పడకపోవునా? ఆఅప్పచెల్లెండ్రను మాగుమ్మఱుదాటి రానియ్యను.,,

ఉత్సాహముతోఁ గూడిన ఈసంభాషణము యొక్కధ్వని దూరముగా నున్ననూతి వద్దఅకు వినఁబడెను. ఇంటియాఁడపడుచులు, కోడలిద్ర్ పడుచుహృదయములపకు మిక్కిలి ప్రియమైన పుక్కిటిపు రాణములు చెప్పుకొనుటలో లోకాపవాదములు వినుటకు నాధారణముగా నేదో పనివంకఁ బెట్టి యొక్కడకుఁ జేరుచుందురు. వారీవిధముగా మాటలాడిరి.

,,అక్కా! ఏమంటమ్మా! బాగాగొడవ? ఈకోపము, ఈకంతకోవ,, యెందుకో? అని యొకతె యడిగెను.

,,ఏమి? నీవు వినలేదా? అయ్యోనాతల్లీ! అట్లైన ఏమివిన్నావు?,, అని మఱియొకతె బదులుచెప్పెను.

,,చెప్పవమ్మా! ఎనరో మంచిపిల్లను గుఱించి లోపలమాటలాడుకొనుచున్నట్లు లున్నది,,,

"చెప్పేవ నుండవమ్మా! ఏదోయూరినుంచి యీమధ్య పోమ్మడని ఒకతఁడు వచ్చి భవానీస్థకములో కాఁపురము చేయుచున్నాఁడు. ఎఱుఁగుదువా? అతనికిఁద్దాఱు నుఱఁవలు ఉన్నాఁడు. విన్నావా? ఆమఱఁదలుపితంతువు ఆవిధవపిల్ల బరచ్చందుర్గిసి వివాహమాఁడునఁట!"

"పుక్కిటి పురాణాలు చెప్పకు. నేనిని నమ్మ్నదుననుకొన్నావా యేమిటి? ఇంతచిక్కాలు ఉన్నవా? విధవపిల్ల యేమిటి? పెండ్లిచేసికొనుట యేమిటి? లేనిది పుట్టించకు."

"లేనిదేమిటమ్మా? గొప్పపండితులు విద్యాసాగరులవారిని గురించి నీవు వినలేదు? 'సీతావనవాస, మని ఆయన చేసిన ప్రస్తకము మొన్ననే కాఁటమ్మా! నీవు చదివినావు, ఆవిద్యాసాగరులవారే మన హిందువులలో విధవలు తిరిగి వివాహము చేసికోవచ్చునని తీర్పు చేసినారు. ఆయనయే పురోహితులై కొన్నివివాహములు చేయించినారు. అంతదూర మెందుకు? ఆయనయొడుకే విధవముండను వివాహమాఁడినాఁడు."

"అక్కా! నిజమే నమ్మా! నిజమే. విధవముండలకు వెవకివెవకి మగలను సంపాదించి పెట్టునట్టి ఆవిద్యా సాగరుఁడు గొప్పపండితుఁడే అలాగైన పక్షమున ముసలిముండల కర్మ మేమికాలింది? వాండ్లుకూడ పెండ్లిచేసికొని హాయిగ ఉండవచ్చును."

"ఉండకేమి? ముడతలుపడిన ఆముసలిమొగాలకు, ఆతొమ్మిదినోళ్ళకు వలచి వచ్చు పెండ్లికొడుకు లున్నపక్షమున వారు పెండ్లిచేసికోవచ్చును."

"నరే. అట్లయినయెడల శ్యామతల్లికి, భామితల్లికి తిరిగి కల్యాణయోగము కలుగును కాఁబోలు! పాపము! అదిక్కుమాలినముండలు వైధవ్య బాధలు పడలేక, ఉపవాసములు చేయలేక నానాశ్రమలు

పడుచున్నారు. ఎప్పుడో వకవాడు నోరు పట్టలేక బక చేపమొక్క
కొరికి, తిచరానివస్తువులు తిని కక్కుర్తిపడి, వైధవ్యపీడ మాన్పుకొను
చున్నారు. ఆకక్కుర్తి అక్క ఆలేకుండా స్వేచ్ఛగా జీవించవచ్చును.
అక్కచూస్తా, నిజముగా విద్యాసాగరుడు వారి పాలిటి దేవుడై
వచ్చి, వైధవ్యవిమోచనము చేయించి, పెండ్లిచేయించి, పుణ్యస్త్రీలను
చేసి మగలతో కాపురాలేర్పఱుపవచ్చును.,,

,,ఆలాగున నోటికి వచ్చినట్లు మాటాడకు. ఈనీమాటలు ఆవి
ధవవాళ్ళు విన్నపక్షమున నీపని మట్టుకు చేయుదురు. శరత్తుమాట
చెప్పనేల? అతడు తెలివిగలవాడు, ముందరికి రాదగినవాడు అని
విన్నాము. మంచిపిల్లవాడని కూడ చెప్పుకొనుచున్నారు. ఇటువంటి
అవ్యక్తిష్టపెండ్లి చేసికొని అతడెందు కగుపడ్డాడు? తలకాడలచుకొ
న్నాడో,,

నలపు కొలుపులోఁ బడినవారికి తెలివితేటలు చచ్చిపోవునని
పెద్దలు చెప్పుదురు. వినలేదా! పాపమా చిన్నవాడు శరచ్చంద్రుఁడు
ఆపదుచుముండ మాయలలో బడినాఁడు. ఆవలపు విషములాగున తల
కెక్కినది. ఇఁక వానిపని చెల్లే.,,

,,ఆవిధవ పిల్లకు వయస్సెంత?,,

,,పదహారని చెప్పుకొనుచున్నారు. అది యెట్టిగా బుట్టిగా ఉన్న
ది. మాయనవ్వలు శవ్వచు శరత్తును పలుకరించి బుట్టలోఁ బెట్టుచు
న్నది. పానకాలు, మజ్జిగతేఁటలు వలపునఁట అందుకో ఏమిమందు
లు కలుపుచున్నదో ఎవరెఱుఁగుదురు? పాపము శరచ్చంద్రుఁడేమి
చేయఁగలడు? ఎంత చదువుకొన్నప్పటికి మగవాఁడు కదా! పెద్ద పెను
భూతములాగు ఆవిధవపిల్ల ఎదురఁ బడగానే ఈకుర్రిపాడవ కట్టులాగ
గఁడా? అతనిమనసు చెడిపోయి దాని స్వాధీనమై పోయినాఁడు.

,,అట్లైన వాఁటికి అదివఱకే స్నేహ మఁడవలెను.,,

"వారిన్నగ్రామములో కలసి యున్నప్పుడు ఒకరి నొకరు ఎఱుఁగుదురని అడిపరశే స్నేహమున్నదని చెప్పవలెనా? అక్కడ ఏమి జరిగినదో నాకు తెలియదు. విశ్వము తలకిందులు కానీ, వాళ్ళనుగుఱించి ఒక్క అబద్ధపుమాట చెప్పను. వారు కలకత్తాకు వచ్చినదిమొదలు కొని ఏమి జరుగుచున్నదో అంటీఅకు తెలిసియున్నది. శరత్తు ఆపిల్లను తీసికొని వెళ్లితన యింట్లో ఉంచుకొన్నాఁడు. దానినే కాదు. దానప్పను, అప్ప పెనిమిటిని కూడ తన దగ్గఅనే పెట్టుకొన్నాఁడు. ఇందుచేతనే కాఁబోలు శ్రీముఁడు మనసులో అనుమాన మేదో తోఁచి వేతేళ్లొక్కటి అద్దెకు పుచ్చుకొని పెండ్లామును మఱదలును తీసికొని అక్కడకు వెళ్ళి పోయినాఁడు. అమ్మా! నాతల్లీ! ఆవిలాస మేమని చెప్పనశక్యము? కృష్ణమూర్తి కోసము బెంగపెట్టుకొని ఎంతచిక్కి శల్యమైనదో నీవెఱుఁగుదువు కదా! అలాగే శరత్తు ఊరిలో లేనప్పుడు అవిధవపిల్ల బెంగ టిల్లి నగమై పోయినఁటఁ. అప్పుడు పరుగుపరుగున శరత్తువెళ్ళి ప్రక్కనుగూర్చుండి, బుజ్జగించి, రాత్రి ఫగలు వదలక ఓదార్చినాఁడు. అబ్బో! ఇది పెద్దచిత్రకథ మొక్కా- అంతకథ నేఁజెప్పఁగలనా? విద్యయనుచున్నది సుందరుఁడను చిన్నవాఁడు ఒకరి నొక టెంతమోహించినారో విఁ లేదా? వారు ఒకరినొకరు విడిచిపెట్టి ఉండఁజేకపోయినారు. సుందరుఁడు నేఁడొకరంగములోనుంచి విద్యను పడుకొన్న గదిలోకి చల్లగా వెళ్ళినాఁడు. ఆకథే ఇప్పుడుతీరిగి జరుగుచున్నది ఈనాఁటి పడుచుపిల్లకాయలందఱు సుందరుఁడు చేసినటక్కరితనము చక్కఁగా గుర్తెఱుఁగుఁడురు, ఏమరక జాగ్రత్త.,,

ఈయపవాదము నూతిదగ్గఅనుండి దాసీజనము పనిచేయుచోటికి మెల్లమెల్లఁగా పాఱఁకెను. ఆపనికత్తెలు కదిపిన తేనెపట్టులోని తేనెటీగలవలె ఎడతెఱిపిలేక అఱచుచు పఱచుచు ఝంకారముతోఁ జెప్పుకొనఁజొచ్చిరి.

"అప్పా! నిజమేనా? ఆవిధవపిల్ల నిజముగా పెండ్లిచేసికొనునా?"

"అందులో నీకు సందేహ మెందుకు? ప్రధానమై పోయినది. పర్యవస్థ నిదినతో నైనది. మఱియొకడు హేమాంబను పెండ్లిబట్టలు కొన్నాడు. నగలు చేయించినాడు. నిజమా, నిజమా అని మాటాడు తెలియక నీవడుగుచున్నావు."

"గొప్పవారియింటి విధవవాళ్ళు పెండ్లి చేసికొనుట కష్టమే! పోతే పేదవాళ్ల ఇంటిముండలు గూడ నిర్భయముగా పెండ్లి చేసుకోవచ్చును."

"ఏల చేసుకోగూడదు ఆపల్లెపిల్లవాడు నీకు బజారులో కనబడినప్పుడు ఎన్నోసారులు నీవతనితో మాటలాడుచుండగా చూచినాము. వాడు దిట్టమైన విధవముండను చేసికొనవలెనుకుంటే వాడునీకు తగినవాడేనా?"

"నిర్భాగ్యురాలా! సిగ్గు, సిగ్గు ఛీ ఆల్లాటిమాటలు నన్నడగకు. నీసంగతినాకు తెలియకపోలేదా ఏమిటి? ఆరడుగుకొయ్యి కీర్తిశేష భార్య చచ్చిపోయిందికదా? వీరకులు, లనంగాలు అమ్మగారినాభరణం ఆవరణ గిల్లు బూబిపెట్టడగినవారు అన్నము వండిపెట్టువారు ఎవరు లేరు. ఏమోయే వీరకులు లనంగాలు కొనవలెనని సంకబెట్టి, నీవిన్ని మాట్లో అయిదారు ప్రాణమునకు వెళ్ళి, అగంటనేవేశో గుసగుసలాడు చుండగా నేను చూడలేదా? ఇల్లు చక్కబెట్టుటకు నీలాటి దిట్టమైన పిడికాయినంటిముండను ఆశ్రయ చేసుకొంటే బాగుండును గాదు?"

"నీమొగపుణ్యముండ! నిన్ను కాటిలోదెబ్బ! పాపముండా పేలకు."

ఊరుయొక్కపల్లి యప్పటికిని కాల్పుకారుగ్రామములోనే యుండెను. ఈయనిందయూమెచెవినిగూడ పడెను. పడగానే గుర్రమునెక్కి కుర్రకుంకొని తనలోదాపే విలపించి, అట్టి అపకీర్తికార్యము చేసి

మల్లికవంశమునకు మచ్చ తేవలదని బాలకూతురగు చెందుకు జాబిల్లి వారియించెను.

"కూతురా! మీతండ్రిగారు బ్రతికియున్నపట్టమున శత్రవితంతువుత్రిక మజిల వివాహము చేసికొనుట కొప్పుకొనునా? నాత్తల్లీ! నీయమ్మ బ్రతికి యున్నపట్టమున ఈయపరిత్యక్తకార్యమున కామె సమ్మతించునా? సుధ ఏమియొయ్యెనను? అని చిన్నపిల్లలు తల్లివైనను తండ్రివైనను నీవేకదా బిందూ! ఈభూమిమీదను దానిని కష్టములు పాలుచేయకు. అది విధవదియై పరుపురాష్ట్రములతో బ్రతుకులకుండ కానికి పెద్దమచ్చ తెచ్చిపెట్టకు దానిని గంగలోదింపకు దానిని మట్టిం తనిచ్చాగ్యురాలిని చేయకు.,,

ఈవార్త వర్ధమానపురమునకుఁ బ్రయాణము చేసెను. అక్కడ కాళి జబ్బుచేసి మంచమెక్కి భగ్న కుసంచారములు చేయు చుండెను ఆమె బిందు కిట్లు విచారముతో జాబు వ్రాసెను.

"మావారు మంచ మెక్కినారు. నేను రాత్రి పగలు ఆయన మంచము వదలి పెట్టక యున్నాను. ముందు శీతకాలముతో వెచ్చని చోటగుటచే రాణిగంజికి, ఆయనను తీసికొని వెళ్ళనలసిన దని వైద్యులు చెప్పుచున్నారు. మేమక్కడ ఒక యిల్లు కుదుర్చుకొన్నాము. ఒక వారము దినములలో మేమక్కడికి పోవుచున్నాము. నేనెక్కడున్నప్పటికి నీకు సుధకు ప్రేమతో మేలు కోరు చుందును.

"ఓసీ ! బిందూ ! సుధను గురించి క్రొన్ని చాడ్డవాదులు వినుచున్నాను. ఈవాదు లేమిటి ? మచ్చలేని మన కుటుంబమునకు శత్రుత్వ కాగువేయఁ దలఁచుకొన్నాఁడా ?

"బిందూ ? నీవు తెలివి గలదానవు. నీగుణము బంగారము వంటిది. మాతమ్మునవు పిచ్చి యెత్తిన పట్టమున మాయింటి నుండి వెళ్ళగొట్టుఁడు. అపరిత్యక్తపనికి ఒప్పుకొన వద్దు. విధవపిల్లకు వివాహము

చేయవద్దు. మీరాటునుంటి పెండ్లిచేసిన పట్టమున నాత్తవారి ఇంటి లోనివారు నామొగ మింక చూడరు. మీకాళ్ళి మీఁడక మీఁద కసఁ బడదు ,,

ఆ జాబులు బిందు తన భర్తకుఁ జూపి తొలిలోపల దుఃఖించెను బిందు కడు రహస్యముగా చాఁటుఁ దఁబఁచిన రహస్యము భేదిజిహ్వా గల యపవాదము దేశ మంతటను వ్యాపింప జేసినది. పాపము ! అ మాయకురాలైన యామె చెల్లెలి పేరు ముంచఱి కొచ్చి తెచ్చి జనులుని రస్కారము చేయు బొచ్చిరి.

కరచ్చందుర్కీడు కోరిన కోరిక యేదోవిధముగ పరిమ్మరింపఁ బడువర కావిషయము సుధచెవిని బడ కుండు సట్లుచేయుమనుచు బిం దు సర్వ ప్రయత్నములు చేసిరి. ఎన్నఁటికిని మనోనాథుఁ డగుటకు వీలులేని మనుష్యునకు గాఢంపు వలపు గల దని విశ్వంతువునకుఁ దె లుపుట, సంతోష శూన్యమైన యామె వ్యర్థ జీవనమును మఱింత క ష్టభాజనము చేయుట గాక యన్య ప్రయోజన మేమున్నది ? ఏ రూప నిందతో జను లామె పేరు కలికి వాడు చున్నాఁకో, యాయపనింద నామె శ్రవణగోచరము చేయుట వలన నామె కుళ్ళికుళ్ళి దొడ్డిచ్చి కృ శించిపోక మానునా ?

కొంతకాలము వారు చేసిన ప్రయత్నము సాగినది. కాని పూ ర్తిగా దాఁచుట యసాధ్య మయ్యెను. అనుమానములు తీసి యమా యకు రాలయ్యా నుష గృహములో నేదో చిక్కు సంభవించిన పని యు, గొప్పసనున్న యేదో తన యప్ప యొక్కయు, బావయొక్క యు మనస్సుల నాకర్షించిన దనియు జాడకట్టెను. నుష తన యప్ప యొక్క విచార సూచక మొగమును, మానభావమును పలుమారు విలోకించి, యటు లుండుటకుఁగాఁగ మేనసి యామగ వలచియు సామా

సించి యచటగ లేక పోయెను. మిత్రులసేకులు వచ్చి హేముని జూచి పోటు లాడుటయు, సుదయకాలసం జతఁడు పలు జాబులు వ్రాయుటయు, రాత్రిపొద్దుపోవువరకు బిడ్డతోఁ గలసియాలోచనలుచేయుట యునామెఁదెచిపెట్టెను. తఁడేసం, శరచ్చంద్రికనివేయఁబడుమారెత్తిక్కొలది తమయింటి పనికత్తెతో నరగంటకంటె నెక్కువసేపు గుసగుసలాడుట చూచామెపునఁబడెను.వారమున కొక్కసారి వారియింటికిఁబోవుచుండలిది భావగర్భితముగ సుధనుజూచి చిన్ననవ్వు నవ్వి మనవు పట్టలేదయెట్టకే లకు స్వల్పకాలములోనే యింటి యజమానురాలవై యుండఁగా కన్నులు చల్లగా నిన్ను చూడఁగోరుచున్నానని పరిహాసముగాఁ బలి కెను. రహస్యములు బయట పెట్టనన్నని తనకామాట చెప్పినవారెం తో యొట్టు పెట్టించుకొని చెప్పెను, చాకలిది శరచ్చంద్రికయొక్క యు సుధయొక్కయు బట్టలుతసకే యుపకుటకు చేయుమని కోరెను.

ఈహేమవాంఛ్ర యభిప్రాయ మేమైయుండును వైకిపేర్ధ మిచ్చునట్టి దెవ్వఁడుమాసులతో నొక పేద వితంతువును వారు పీడించు చున్నారని యనవచ్చునా? అట్లని వారుచేయుచురని సుధ భావింపలేదు. వీఁడయిన నామె యెవ్వరినయిను నొప్పించి యెఱుఁగదు. అంతఃపుమును పెన్వోని మిక్కిలి మేనకురాలైన యాచిక్కను మెటమాటలతో నొ ప్పింపఁజాలదు. అట్లై నిటువంటి మాటలు భావమేమై యుండును? ఆప లుకులభాషములు స్పష్టముగఁ దెలుపవలసినదని సుధ నొక్కియడిగెను కాని మంగలిది మౌనము వహించి నోరెత్తవడ్డ్యె చాకలిది మాత్ర మిట్లనెను. "శరచ్చంద్రికఁగాను తప్పకయాలస్యముగానో వెందలకడ నో యెవరినో యొకరిని పెండ్లిచేసికొనక మానరు. వీడదానను గపుక ఆయింటివాడుక నాకే యిప్పించవలసినదని యడిగినాఁడు,,

సుధ దానిమాటలలో యథార్థము గ్రహించినదో లేదో మన మూహించఁ జాలము. అనుమానములు లేని యమాయకస్త్రీ లోకమ్మ

డిటువంటి విషయములలో మన మూహించలేనంత దీర్ఘదృష్టి గలిగి లోతుగ బరిశీలింతురు. ఈచిత్రికధ యటులేయు నామెకు మూలముట్ట దెలియక పోయినను, చీకటితెలుఁగుగున నిటిచి యీవలిసొమ్ము దెలిసికొంపట్టికై గిజగిజ వన్నుకొను చున్న స్త్రీబుద్ధికుశలత మూర్ధన్యవర్తి యగు పరిభాకిరణమును గనిపెట్టలేదని చెప్పవలసి పడదు. అజాగ్రత్త గా నోటి వెలువడు సామాన్యపు మాటల నామె యధికశ్రద్ధతో చెవియొగ్గి వినఁజొచ్చెను. సాధారణముగా నెన్నరు గాని నరకు చేసుని యల్పసూచనల నత్యంత జాగ్రత్తతో నామె గమనించుచు వచ్చెను. తన భవ్యభాగ్యస్థితిని, తనయదృష్టమును మఱుగుపఱుచు చున్న యీరహస్యాంధకారమునఁ బరిశోధించి చూచుటకు, ఆమెనిర్వ్యాజమ్ము భగీరథ ప్రయత్నము చేయఁజొచ్చెను. ఆమె యెన్నరి నేర్పరిత్న మనుగ లేదు. వినసూచామువక్కఁ బ్రయత్నింప లేదు. కాని వెల వెలబాఱు చుండిన యీమె మొగము, కన్నులలోని తళుకు నిశ్శబ్దమైన యీమె యీలోచనమును, హృదయగతమైన సంతోషమును వెల్లి చ్చుచుండెను.

ఎట్టకేలకు యథార్థమంతయు తెలుసుకొని యామెసునన్ను నెదుట మెలిసెను ఒకనాటిసాయంకాల మామె యిండుకొనఁ బోవ చుండగా నేబవిూవ యొకనలిగిన కాగితము కనఁబడెను. అది యామెత్రీసి చూచెను. అంతలివార్త తనపినతల్లి ని యామె కనిపెట్టెను. అందు రహస్యము లున్నదనని యనుమానము తోఁచనంభవను, తన పినతల్లి యేమివార్తయునో చూడవల యు ననుకుతూహలము పొడ మఁటచేతను, జాబు నామెయామఁడపుదీపముఁడకుఁ దీసికొనిపోయెను అది చిందుపేఁ వార్తినజాబు చిందు చదువుకొని దానిని జాగ్రత్తగాఁ బాఱవైచెను. ఆజాబులోనిసంగతులు చదువుకొన్న కొలఁది మధుమొ క్కచేయి వడఁకెను. గుండె తత్తరపడఁ గొట్టుకొనెను. కాగితము చేఁ

తానుండి నేలజారిపడెను. 'చేష్టలుత్తగి కొయ్యబొమ్మ వానికరు మాటిలి తడబడుచు నెట్టెటా' మంచముపై బడెను.

అట్టిసమయమున తీవ్రంబూవితంతు వనుభవించు లజ్జాదుఃఖ ములు మొదటిభావములై యామెమనసులో మొలకలెత్తెను. అంత మంచివాడు, అంతదయ గలవాడు, అంతచదువుకొన్నవాడు, అంత బుద్ధిమంతుడు గదా శరచ్చంద్రుడు. అట్టివాడీటువంటి యసహ్య కార్యమును నేల తలపెట్టెనో? ఆమెను తనకిమ్మని యేల యడుగ వలె? ఏల యామెను నలుగురిలో నవమానపఱుచవలెను? ఈవం గతి పినతల్లికిం దెలిసినది. శరత్తు తోబుట్టువునకుం దెలిసినది. పరిసం చమంతకుం దెలిసినది. తవచుట్టములకు, జక్కెక త్తెలకు నామె తనమొగ మింక నేలాగునం జూపఁగలదు? అవిత్రమై, యమంగళమైన విష యము తనపేరుతో మిళితమైనదన్న జ్ఞానము మితిమీఱిన లజ్జాభావ ము బాలిక మనము నావరించెను. తలగడమీఁద మొగము పెట్టుకొని కన్నీరు వెలికిం దోపకుండ నేడ్చెను.

నిశ్శబ్దమైన యాచీఁకటిరాత్రియందు నిదుర లేక సమీపమైన విశ్రాంతి లేక యామె మంచముమీఁద బండుకొనియుండ, బాధక రమునైన తలంపు లామెహృదయమును శిల్పీవేయఁజొచ్చెను. ఆమె పరాభవసముద్రములో మునిఁగిపోయెను. తాను పలుమాఱుచదివి యున్నరామాయణ మహాకావ్యవనజలి కథానాయిక యగు జనకరా జనందనవలె భూదేవి రెండుపాయలుగాఁ బగిలి మానవులకన్నులకుఁ దానెన్నఁడుఁ గనంబడకుండఁ దన్ను నిజగర్భముచకుఁ దీసి నిపోవు పట్లు చేయుమని భగవంతుని వేఁడుకొనెను. గంటలు గడచిపోయెను. అర్ధరాత్రివందలి మహాంధకారరాశి కర్రిమకర్రిముగా సన్నగిలి యు షఃకాలమందలి మంద మంద తేజోరేఖగా మాఱజొచ్చెను కాని ను భకు దుఃఖవిమోచనము కాలేదు. తెల్లవారగానే నగ్గలిచట్టములకు,

దాపృథుజితకత్తెలకు జారు వీరనసేల, తనయొద్దకు మొగ మాయె దొస్సు చూపఁగలదు ?

ఉభయకాలమందభి యుక్తాభరణపరిభ్రలు తోఁచినతోడనే సుధ తన యప్పమొగమునుఁ దేటిపాఱి చూచుటకును, మేడమిట్లు దిగి, పోయి యెప్పటియట్ల గృహకృత్యములు నెఱవేర్చుటకును భయపడిన దియుం బోలె నప్పుడు చేయకుండ తనమంచముదిగి, దొంగదానివలె లోపలికి వెళ్ళెను వెళ్ళి యంట్లుతోమి, చెంబులు త్రొలిచి, వాకిలి యూడ్చి, నీళ్ళుతోడి మనోవ్యథ మఱిచుటకో యఁ డేదోపని చేయఁ జొచ్చెను తలుపుతెఱిచి నేవకుఁడు తోసలఁ బ్రవేశించినప్పుడామె యులికిపడి వడఁకెను. ప్రొద్దయిన నిప్పుడేయుట కామె వంటయింటి లోనికిఁ బోయినప్పుడు నిత్యము పాలుతెమ్మగొల్లది వచ్చెను. ఆమెను జూచికూడ మొఱ భయపడెను.

ఈవిధముగా దినములు నిశ్శబ్దమైన సంక్షోభముతోఁ గడచెను. గాఢమైన లజ్జాభావ మామెను దిగఁదొక్కఁజొచ్చెను. ఆమె లేత హృదయము మహాభారమ్ముచేత గ్రుంగిపోయెను ఈచిత్తక్షోభముదాటున, సీసమహాభయముమాటున నామెహృదయమున నాళయనిదొడు రహస్యస్వభావరేఖ మెఱయకపోయె నేని సుధ స్త్రీస్వభావమునకు విరుద్ధలక్షణములు కలది యగును. ధీరస్వభావము గల శకచ్ఛంస్కృతుఁడు భిన్నవాడయ్యి పరిపంచమంతయు నేకమై భిన్నాభిప్రాయముఁ జూపి నను సరకు సేయక దయారసపూరితమైన హృదయమున నామెయందు గాఢానురాగమును బెంచి, వారియింటికి వాకపోయినను సుధనే తలంచుచు, వివాహము చేసికొనుట కామెసమ్మతి తెగించి యడిగి నాఁడుకదా ! ఈతలంపు లామెమనస్సున దొంగలవలెఁ జొచ్చికప్పుడు యువతీజన సహజమైన రహస్యాభిమానమును బొంది కపటమొందఁ జొచ్చెను. ఎన్ననెడ నది యపవిత్రమై యపరిశుద్ధమైన యాభిమానమని

తలంచెను. నవనవోన్మేషభాజనమైన యీయువతీ హృదయమండలి యంధకారావకాశము లెల్ల మహాశౌర్యప్రభలచేత క్షేపితంబులు కాకపోయినపక్షమున నామె మానసవాంగసకంబె పతీతమో యధమ మోహ్యమైన బంతువై యుండవలయును.

ఒకనాఁడు మధ్యాహ్నము బిందు సుధ పండుకొనుగదిలోనికిఁ బోయెను. అప్పుడు సుధచేతిలో నొకపుస్తకము దాల్చి చదువుచు,గవాక్షములోఁ గూర్చుండెను. అక్కను జూడఁగానే సుధ పుస్తకము మూసివైచెను.

"అమ్మాయి! నీవు చదువుచున్న పుస్తకమేమిటి?" అని తెలిసికొన వలయునను కుతూహలముతో బిందు నడిగెను.

"ఇది బంకించంద్రచటర్జీ చేసినపుస్తకము," అని సుధ సిగ్గునఁ గన్నులు వంచి ప్రత్యుత్తర మిచ్చెను

"ఆపుస్తకము పేరేమిటి?"

"దీనిపేరు, విషవృక్షము."

అనవుడు బిందు కోపవ్యథితోఁ జూచి కొంచెము కటినస్వరముతో "ఆపుస్తకము నాచేతికిమ్ము. అది చదువఁబనిలేదమ్మాయి! అని మండలించెను.

సుధ పుస్తక మప్పచేతికిచ్చి "ఇది చదువఁగూడదని చెడ్డపుస్తకమా యేమిటచ్చా!" అని మెల్లగా నడిగెను.

సుధా! చెడ్డదికాదు. బంగాళిభాషలో నిది ప్రశస్తమైన చిత్ర వచనకావ్యము. నీవు చిన్నదానవు. ఇపుడే యిది చదువఁగూడదు."

"అప్పా! పోనీ, దానికథ సంగ్రహముగా నైన జెప్పు. కథ యెట్లు పరిణమించునో తెలిసికొనవలెనని కుతూహలపడు చున్నాను."

"కథచిన్నదే. ఒక బాలవితంతువు చిత్రకావ్యములోని కథానాయకుని వివాహమాడును. కాని పెండిచేసికొని యామె సుఖపడ

లేను బహుకష్టముల నసాభరించి తుదకు విషము తిని చచ్చినది.,,

ఈమాటలు వినఁగానే సుధామొగము వెలవెలఁబోయెను. వెం టనే మాఅుమాటాడక యామెగది విడిచి యావలకుఁ బోయెను.

పండ్రెండవ ప్రకరణము

దీపాలమావాస్య.

హిందూదేశము చిత్రములగుపండుగులకుఁ బ్రసిద్ధి కెక్కినది. అవి యెన్నో గలవు. అందు దీపాలమావాస్యనలె మిక్కిలి చిత్రమైన దియు, మనస్సునకు నచ్చునదియు మఱియొకపండుగ లేదు. అది దేవీ పూజలు జరుగు మాసమున ననఁగా నాశ్వీయుజమాసమున నమా వాస్యనాఁటి రాత్రి జరుగును. పల్లెయునక, పట్టణమనక, ముగాలిమ నక, గొప్ప యూరనక దేశమంతటి ప్రతిగృహమందు దీపములు వెలిఁగింతురు. మహోత్సవముతో బాణసంచ కాల్తురు. ఆదీపములయొ క్కయు, బాణసంచయొక్కయు, దేదీప్యమాన కాంతులముందట ఆ సమావాస్యనాటి కాఱుచీఁకటులు పటాపంచలై పోవును. ఆకాశము నందలి నక్షత్రములు భూమివిూఁది జ్యోతులమఱుంగట మినుకుమినుకు మనుచు వెలవెలఁ బాఱును. భాగ్యవంతుల భవనములు బహుదీప పంక్తులతో నలంకరింపఁబడును. నిఱుపేదయైన స్త్రీసైతము తాను చెమట యూడ్చి సంపాదించుకొన్న యొకటిరెండు డబ్బులు వ్యయ ముచేసి చమురు కొని పరమనిష్ఠతోఁ బరకుటీరమునుండి నొక్క దీపమైన వెలిఁగించును.

ఈపండుగునాఁటి రాత్రి కలకత్తానగర మెప్పటియట్లే ప్రభా భాస మానమయ్యెను. ధనవంతులు పుణ్యము నిమిత్తమై దానపూర్వ కముగాఁ గనకవర్షముఁ గురిపించిరి. ఘనకార్యములు చేయ సమకట్టి

యున్న చాకచక్యము రవంతయు నడఁగి పోయిన తపువాత నేలమీఁద
వలక్రింపుగాఁ గూలునట్టి యాకాసమా వూరిత యుపజనంబులవలెనే
వేకజావ్వలు నఖశిరమండల మంటి పెటుక్కున పెరిలి క్రిందఁ బడజొ
చ్చెను. కొబులు, నేలటపాకాయలు పెటెబునఁబెరిల గొప్పధ్వని చేసి
యీనాఁటి యనేక యుపకవిజనంబులపలెఁ బేరు లేక యదృశ్యము
లయ్యెను. లంకాపురులు మహోజ్వలము లగు నగ్నిచక్రములవలె
నిప్పు గిరుగునఁ దిరిగి కొంతవడికిఁ దమతేజంబుఁ గోల్పక కొయ్యపు
కఱలుమాత్రమే మిగిలెను. వీధులలోను వాకిళ్ళలోను, డాబాలమీ
దను పిల్లలు గుంపులు గుంపులుగాఁ గూడి యెరిమకాబులు, నచ్చ
మకాబులు కాల్చి సంతోషించిరి. ఎండిన జనపకరిమోపు లంటించి
కొందఱు పెద్దపెద్ద సగడిమంటలు వేసిరి.

శరచ్చంద్రుఁడు వెలయుచున్న దీపములను, మకాబులు మొన
ఱగు బాణసంచలను జూడకపోవులు దిబ్బడివేయునట్లు మోగుచున్న
నేలటపాకాయలచప్పుడు, వేలుచున్న వేకజావ్వలచప్పుడు వినక, పరి
గృహమందు జనులచేత నాఁటిరాత్రి విధిగాఁ బూజింపఁబడిన కాళికా
విగ్రహమును నరకు వేయక, యిల్లు వెడలిపోయెను. చప్పుడుకాకుండ
వడుగు లిడుచు, గుండె చడవడఁ గొట్టుకొన నతఁడు హేమునిబనఁ
బేరువఱకు భవానీపురముఁజేరవలె నందుగొందులం బడి వినవిననడిచి
పోయెను. అనుకొన్న పరికారము బిందు వచ్చి తననిమిత్తము వీధిలో
నిరీక్షించు చుండునని యతఁడు తలంచెను కాని హేముఁడే వచ్చి
యతనిరాక కెదురు చూచుచుండెను. అతఁడు శరచ్చంద్రుని చేయప
ట్టుకొని పెలుపలి గదిలోనికిఁ దీసికొనిపోయెను. పాపమీ చిన్నవాఁడ
తనిపెంటఁ దలవంచుకొని కొండంతయానయుఁ, గుంగదీయుభ
యపడు హృదయమును మల్లడిఁగొన గుడ్డివాఁడువలె నెటుపోవుచు
న్నది చూడలేక లోపలఁ బ్రవేశించెను.

హేముఁడు దీన మొగనవఁదోసి యిట్లనియెఁ ,,శరచ్చంద్రుఁడా! నీవు చెప్పినమాటలు నాభార్య నాతోఁ జెప్పినది.,,

అ: నెట్టెటో మాటలాడుటకు ధైర్యము తెచ్చికొని శరచ్చం ద్రుఁ డీవిధముగ బలికెను. ,,నే నతిసాహసముచేసి యుంటిననిగాని, నీమంచితనమునకును, నీవు నాయంకుంచిన విశ్వాసమునకును దగినట్లు నేను ప్రవర్తింపలేదని నీ వెంచిన పక్షమునఁగాని, నీవు చిన్ననాటినుం డియు ననున్ను మిక్కిలిప్రేమతో నాదరించితివి గావున నాసాహసమును నీవు మన్నింపుము ,,

,,అబ్బాయి! శరచ్చంద్రుఁడు! నీవు చేసినతప్పా లేదు. నేను మన్నింపవలసినది లేదు. లోకులంటకు నిన్ను నిందింపనీ, నాకు నీయెడ గల గారవప్రేమలు మాప్పఁ జెంపక యథాప్రకారము గానే యుండును.,,

ఆమాటల కుత్తర మిచ్చుటకు శరచ్చంద్రునికి మాట రాలేదు గాని యాతని కన్నులు కృతజ్ఞతాపూర్ణములుగాని కృతజ్ఞతను దెలుపుచుండి ను. అది హేముఁడు చూచి మతిల సంభ్రమణము పొందలు పెట్టెను.

,,మీరు చిన్నపిల్లలైన నాటనుండియు నిన్ను నాభార్యయు సోదరునివలెఁ జూచుచువచ్చినది. ఇఁకముందుఁగూడ నామె నీయెడ వెనుకటిప్రేమ చూపక మానదు. నీవు మన్ననొందగోరుటకు మాకు నీపై గోపమాలేదు. ఎప్పటిగౌరవమే కలదు. ఈవిషయమున నీకుఁ గలదయకు, ధైర్యమునకు, నిన్ను మేము గౌరవించుచున్నాము.

,,నీదయకు, బిరుదు చూపినదయకు నేనాజన్మాంతము కృతజ్ఞుఁడనై యుండెదను,, అని శరచ్చంద్రుఁడు పలికెను. హేముఁడు మనో రథసిద్ధి నూచింపని వ్యవహారసరళిలో మాటలాడుచున్నాఁడని శర చ్చంద్రుఁడు గ్రహించి దిగులుపడఁ బోయ్చెను.

అప్పుడు హేముఁ డిట్లనియెను ,, ఈవిషయమై మమ్ము నీవడుగఁ

కమునిదు సంగతి సంపత్సమములు చక్కగా విచారించినావా? క్షణ భంగురమైనట్టిమోహావిషమున నీవు పలుకట లేదుకదా,,

«హేముఁడా! నామాటనమ్ము. నేను మిన్నుఁగగకముందే చాలకాలము మిక్కిలిజాగ్రత్తగా ఆవిషయమై విచారించితిని. నేను మిక్కిలి చక్కఁగాఁ బనిచేసితినని నాయభిప్రాయము,,

«నీవు నాకంటె నెక్కువ చదువుకొన్నాఁవు శరచ్చంద్రుఁడా! అయినప్పటికి నాకన్న వయసులో నీవు చిన్నవాఁడవు. ఒకటి రెండు విషయములునీకుఁ దోచకపోవచ్చును అటువంటివి నన్నుఁ జెప్పనీ. నీవు చేసికొ దలఁచుకొన్న వివాహము పూర్వాచారపరాయణులు కనుక కనహ్యము,,,

«మాధవిశ్వాసముచేత దురభిప్రాయము పెట్టుకొని గుర్తిడివా రివలె నన్నాశ్రయముఁ గానక మాటలాడువారి యభిప్రాయములను నేను లెక్కచేయను మనసులో నేవిధమైన బాధపడక, కటినవంటికింపల నే నిదివఱకే భరించినాను. చిరావజ్జీవనుఖము నిమిత్త మిటువంటినింద లను నే నవలీలగా భరింపఁగలను,,

«శరచ్చంద్రుఁడా! దీనికి నిన్ను వెలివేయుమని యెఱుఁగుదువా?,,

«మన పూర్వాచార పరాయణులు కానలెనంటే వెలివేయ నియ్యా,,,

«మిక్కిలి పరువుప్రతిష్ఠలు గల నీకుటుంబమున కిది కళంక మగునని యెఱుఁగుదువా?,,

«హేముఁడా! ఇది పాపకార్యము కాదు కాఁబట్టి కళంకము గాదు ఇది యపవిత్రమైన పాపకార్యమని నీకుఁ దోఁచినయెడల మా నివేయ వలసినదని చెప్పు. నీమాట ధర్మశాస్త్రముగా నేను శిరసా వహించెదను,,

"వితంతువు పునర్వివాహము చేసికొనుటలో దోష మెంత మాత్రము లేదు. మన సనాతనధర్మశాస్త్రములు, మన యాచారములు సమ్మతించినదే యిది. ఇటీవల నేటికాలమునసీ అది చేయుగూడ దని జనులకు దానివిషయమై వ్యతిరేకాభిప్రాయము కలిగినది.

"దానంగతి అంతే అయినపక్షమున తప్పులేదనియు తప్పకమేలు కలిగించునదియు నైన యీమహత్కార్యమును మన విద్యావంతుల్ప్రబిచ్చి యభిప్రాయములకే మానవలసినవారమా? ఏబదియేండ్లకిందట సముద్రము దాటి వెళ్ళకూడదని మనపెద్దలంటే అభిప్రాయము డినారు కాని యీరోజులలో వంటలకొలది యూరోపువాండ్రు సుగవాండ్రు ఓడలలోనికు. బర్మాకు, చెన్నపట్టణమునకు, సింహళమునకూ బ్రతివారము సముద్రముమీద బొగలోడ లెక్కి వెళ్ళుచున్నారు. దీనిపేరే యభివృద్ధి: మాత్రము బొత్తిగా లేకపోవుటచేత నైశ్యరహితులమై జాతి నాళము నొందును."

"శరచ్చంద్రుడు! నీవు మంచిబుద్ధిమంతుడవు. చక్కనియాలోచన గలవాడవు. విను. ఈవిషయమై మత్తతయు మర్మము లేకుండ నీయెదుట విప్పి చెప్పెదను. మనస్వభావ మొకప్పుడాకస్మికముగా ఉద్భుతోత్సాహాన్వితులనుగా యుండును అది యావజ్జీవము వెనుకటి బలిమి గలిగి స్థిరముగా నుండదు యావనప్రాయదుర్భావమునకు సహజమైన యనురాగాతిశయముతోడను గాఢవయస్సుతోడను నీవునుధనువలచుచుంటివని నేనెఱుంగుదును. వయసుముదిరినకొలదినీవలపునేడున్నంత స్నిగ్ధముగా నుండకపోవచ్చును. ఇది అసంభవముకాదు నామాటకడ్డము రాకు. నేను చెప్పదలచుకొన్న నేదో తుదముట్టఁ జెప్పనియ్యి. సావధానముగా వినుము. సుభగవై నీకు నిజమైన గాఢానురాగము కలదా లేదా యని సందేహించకు. అయినప్పటికి నేటిమక్కువ రేపు సన్నగిల వచ్చును. తొందరపడి చేసినకార్యము యావజ్జీవదుఃఖహేతువై

కావచ్చును. నిన్ను పెలివేయుదును. స్నాతకవ్రతివారు నీకుటుంబము తో సంబంధబాంధవ్యములు మానిరందును. నీకూఁతులకు మగలు దొరకరు. పదిమందిచుట్టాలు కలసి కూర్చుండిపచోటికి నీకొడులను జేర నీయరు. పదుచుతనములో తొందరపడి సాహసకార్యముచేసి చుండక పోయినపక్షమునను, మిక్కిలి నాప్తులైన స్త్రీయంతుల హితోపదేశ ములు విని యుండినపక్షమునను, జీవితమువొక్క యసహాయదశయందు బంధువైరము, బహుసుఖము కలుగుటకుమాఱు విశేషసుఖము, విశ్రాంతి కలిగి యుండుననియు, నీపిన్నియపుత్తుని బహిష్కరింపఁబడి పిరాపరింపఁబడక, కావలసినవారిచే గౌరవింపఁబడి యాదరింపఁబడు టరసియు మునలితనములో నీవు వ్యర్థ మైనపశ్చాత్తాపము నొందవ చ్చును. చిన్నవాఁడనైనను నీవు న్యాయముగా నెల్లవిషయములు మాచి, తెలిసికొనుటకుఁ దగినయాఁడవు గలవాఁడవు. కలకత్తానగరీనగరీకాయ వ్యగ్రహములలో సుధను మించిన చక్కనిపిల్ల లెందరో యున్నారు. నీవంటియల్లుఁడు దొరకినప్పుడు కన్నులనద్దికొని స్వీకరించని మానుగాపు కాయములలో లేఁదు. ఇదమిత్థమని నిర్ణయించుటకు ముందు లెస్సగా నాలోచించు. తొందరపడకు. చిరకాలము బ్రిదుకఁదలఁచినవాఁడవు. ముందుమాట గట్టిగా నాలోచించుకో. పదుచుతనమందు వివేకముతో వర్తించి మునలితనమునకై సుఖము మూటకట్టి దాచికొనుము.,,

ఆమాట లన్నియు శశచ్చంద్రుఁడు శాంతముతో నాలకించి మెల్లఁగా నిట్లు బదులునలికెను, హేముఁడా! వన్ననమ్మ్న. ఆకస్మిక మనోవికారముచేతఁ గాని, గుడ్డివలపుచేతఁ గాని నేనీవ్యాపారములో దిగలేదని ముమ్మాటికి నమ్మ్నము. నాపేపయాత్రలో సుఖముపడఁ గో రుచున్నానుగానిపోవాడఁ దలఁకొనలేదు. వార్ధకమందు నాకుఁగలుగఁ బోవు పశ్చాత్తాపమును గూర్చియు నీవు చెప్పినావు. నలుపక్కలఁ బరి శీలించి యొకసారి చూడుము. మనజాతిలో గౌరవపాత్రములైన పని

ఖులెంపబున్నారో? చిన్నతనమంపు ధైర్యముతోడను గారవముతో డను నమ్మినట్టు లావరించి వార్ధకమున వగచి పశ్చాత్తాపము నొంది వవాఁ టొకఁడైన వారిలోఁ గలఁడా ! హింసాదేశకుఁ సత్యము లైన మతధర్మములు బోధించినందుకు బహిష్కరింపఁ బడిన వారు పలువురు గలరు. పర్వతిష్ఠ, పాండిత్యము, మహోన్నతాకారము, గొప్పవని, మొనలగునవి సంపాదించుటకై యూరపు ఖండమునకు వెళ్ళినవా రనేకులు గలరు. వసుసంస్కరణము పాల్పరించి తమ గృహాముల యందు, తమ కుటుంబముల యందు దాసం బర్వేశ పెట్టి కార్యకూ రులై ఘనకీర్తిఁ గాంచిన వారనేకులు గలరు పర్వశస్తత మైనసంఘ జీవనమును సంస్థాపించిన యీ మహోత్ములలో నొక్కఁ డైన బాల్య కాలమునఁ దాను జూపిన ధైర్యసాహసములకు వగచి పశ్చాత్తాపము నొంది బాధపడిన వాఁడు గలఁడా ? వెలివేయఁ బడినందుకు విచా రించిన వాని నొక్కనిని వేలు మడిచి చూపఁగలవా ? బహిష్కా రమున కిప్పుడంత భయము లేదు, ముందటి బాధ లిప్పుడుండుటకు వీలులేదు. ఇప్పుడుబహిష్కరింపఁ బడిన వానికి ధర్మకార్యము నిమిత్త మై బాధలు పడిలేని గదా ఇదే చాలునని సంతోషించుట కైన నవ కాశము లేదు. తుపాకిమందుఁ గనిపెట్టిన తరువాత్ర, అమ్మలు విం ట్లు మూలఁ బడినట్లే పూర్వాచార పరాయణుల చేతిగొప్పయాయు ధమైన బహిష్కార మిప్పుడు మూలఁబడి తుర్పుపట్టి చున్నది. యూరపు ఖండములో విద్య నేర్పుటకుఁబంపని గొప్ప కుటుంబము కల కత్తాలో నేఁటికాలమున నొక్కటైన లేదు. వానిని వెలివేయువాఁడె వఁడు? దేశము దున్నబుజువర్తనులను, బుద్ధిసంతులను వెలివేసినను తమున సంఘములో నీఁక యోగ్యతలు, తెలివి తేటలు మిగులనే మిగలవు. మనల నడిపించువారు మనకు విద్య నేర్పువారు, మనకై నానాశ్రమలు పడువారు, సంఘ సంస్కరణమునకై పాటుబడువారు,

రాజకీయ విషయములలో మనయభివృద్ధికై పోరాడువారు హిందూ సంఘములోనుండి బహిష్కరింపఁ బడవగినవారే యగుదురా? ఇం తెందుకు? హేమచంద్రుఁడా! నీవెఱుఁగవా? ఎవరిపరిశ్రమ మనజాతి పురోవృద్ధికి మూలాధారమో యభివృద్ధిమార్గమున నడచునప్పుడు మన కెవ్వరి బుజువర్తనము మార్గదర్శియై మనకుఁ బోత్సాహము కలిగిం చి, మనచేతఁగూడ ధీరకార్యములు చేయించునో ఆమహాత్ములందఱు, ఆనాయకు లందఱు వారే. మహాశుభావుఁడైన విద్యాసాగరుఁడు, మరీ పావంతుఁడైన మధుసూదనవత్తు, ఉహోత్సాహపూరితుఁడైన క్షేత్ర చంద్రసేనుఁడు. దేశాభిమాని యగు సురేంద్రనాథ బెనర్జీ మున్నగు వారిని మనమా రీదినములలో, బేమునకు మాత్రము వెలివేసినాము. ఈనాయకులను వలఁచుకొన కుండ హిందూసంఘముమాట నెవ్వరు తలఁచుకొందురు? ఈనాఁటి హిందువులలో మిక్కిలి గొప్పవాకుగా శ్రేష్ఠులుగా వీరినే వేరొకని గర్వింపని హిందువుఁడెవఁడున్నాఁడు? నాపిచ్చిమాటలు పాటింపక మన్నింపుము. ఈసంబంధములో నమృతు లైన యీమహాత్ముల నామధేయములఁ బేరుకొన్నందుకు నన్ను క్షమింపుము. నేను నవనాగరకుఁడను గాను. నాస్తికుఁడను గాను. వేద విద్యార్థిని. స్వసౌఖ్యముఁ జూచికొనునట్టి యాత్మలాభపరాయణుఁడను కాని యాదినములలో వెలివేయుట పిచ్చిపనియన్న మనిమాత్రము చెప్పఁదలచుకొన్నాఁడను. అధర్మము కానిదియు, అగౌరవము కానిది యు నైనకార్య మొకటి చిన్నతనమందుఁ జేసి నందుకుఁ జెడిపోయి నవాఁ డెవఁడును లేము.,,

,,నీవు మిక్కిలి సమర్థతతో లెస్సగా వాదించినావు. నీవు తొం దరపడ లేదనియు గుర్తిడివలపునకుఁ జిక్కి పరవశుడవై మనిచేయ లేద నియు నీనిశ్చితాభిప్రాయమును జెప్పినందుకు సంతసించు చున్నాను. నామాట వినుము. స్వయంకృతాపరాధములచేతను, సాహసములచే

తను మనదుఃఖములను మనకు తెచ్చి పెట్టుకొందుము గాని లోకము మనకు దుఃఖము తెచ్చి పెట్టజాలదు.,,

,,హేముఁడా! నేనాలోచించఁ గలిగినంత నెన్నుదిగా నాలోచించి చూడఁగాఁ దేలిన పర్యవసాన మేమనఁగా నేను దురభ్యర్థము లు తెచ్చుటకుఁ బ్రయత్నించుట లేదు. సాధ్య సంపాదనమునకే నేను ప్రయత్నించు చుంటిని. ఆమెను నే ననేక దినములు, అనేక భావములు పరిశీలించి చూచితిని. ఆమె నాయనురాగసిద్ధి చేసిన పక్షమున నన్నందఱికంటె నెక్కువ ధన్యునిఁ జేయఁగలదు. ఆమె యమాయకత్వమును బట్టియు, విశ్వాసమును బట్టియు, ఆమె పరోపకారమును బట్టియు, భక్తి బట్టియు, ఆమె సకాయసక్తిని బట్టియు, పవిత్రచరిత్రమును బట్టియు, నే నామె వలపు నిలిపితిని ఎవని వ్యాజ... ఎవని జీవనమును తన యనురాగమిచ్చి చూకొం యనుగ్రహించుకో. అతనిని భగవంతుడు సైత మనుగ్రహించును. హేముఁడా? నేనెంతో నెమ్మదిగాను మోహావేశ శూన్యముగాను మాటాడు చున్నాను. ఈ రోండు మానములనుండియు నా హృదయమును బ్రద్దలుచేసి తలఁచు కొన్నప్పుడెల్ల నాకువెట్టి యెత్తించునట్టి యావికార భావములను నేనిప్పుడు నామనస్సు చెలితకు రానిచ్చుట లేదు. కాని యొక్కమాట మాత్రము చెప్పెదను. వీనుఁగా ఈవిషయములో నామనోరథము భిన్నమై, నాయాశ లడుగంటె నేని నాప్రయత్నములు వ్యర్థములు. నాజీవనము నిష్ప్రయోజనము నేనెందుకు బనికిరాను. నేనింకఁ బ్రయత్నింప వలసిన విషయమే యుండదు. సంతోష రహితమై పరమార్థ శూన్యమైన యీబ్రదుకు నేనేమిచూచికొని బ్రదుకుదును?,,

,,శేరచ్చందుఁడూ! సిగ్గు సిగ్గు ఆలాగనఁబోకు. దేహమునోదార్ఢ్యములు గల నీవంటి పదుచువాఁడు కాను వలదినకన్య తనఁకుఁ జిక్కలేదని జీవితపరమార్థములను భ్రష్టములు చేసికొని, ప్రయత్న

మోస భగ్నములు చేసికొని పాడగుట భాగ్యమా? నుధ నీకుచేజిక్కి
వదికాదని అటువంటిమోహను అటువంటిశక్తినిపథ్యముచేసికొని యాపజ్జే
వము చేయుఁకలఁచిన మహాకార్యము లన్నిఁటినిమానుకొని ఆశలఁడ
కుంటఁ దొరికిక్కొని చెడిపోవచ్చునా?,,

,,హోముఁడా! నీనిశ్చయ మిదా? ఎంతప్రశ్నమైన వ్యాపయమైనా
వను, జీవయాత్రకో దనకుఁ జేదోము వాఁదోడుగా నుండి కాపా
డుటకుఁ బరసహాయ మపేక్షించుమన్న మాట నీవు మఱిచితివి ఆశ
కూఁదనే మనుష్యుఁడు బ్రిదుకు చుండును గాని బానిసవలె నిర్ధ
ముగా పనిచేయఁడు. నీవిదివఱకే ఏదోఫక్కిగా నిశ్చయించుకొన్న పత్ర
మున నావాదము వ్యర్థము. అందుచేత నీకును బిందుకును నేను చేసి
నయపరాధము మఱిచి పొమ్మన్న. చేయవలెనని నేనేయపరాధమును
చేయలేదు గావున నాతెలివి తక్కువ మన్నింపుము మనయూరిలో
నేను చిన్నపిల్లవాఁడనై నప్పటినుండి నామీఁద నీవు చూపుచువచ్చిన
యూప్యేమతోడే నన్నప్పుడప్పుడు తలఁచుకొనుము,,

అని శరచ్చంద్రుఁడు బొమ్మచెందుపులు వెడలు చున్నతనకన్ను
ల వానికగపడకుండ జేయుటకై తనమొగ మావలకుఁ దిప్పికొనెను
హోముఁడు మెల్లఁగా నతనిపై జేఱువైచి యిట్లనియె. ,,నీమనస్సునకు
వాపికలిగించితి నేని నన్ను క్షమింపుము. నీవు తొందరపడి క్షణిం
కరమైన మనోవికారముచేత నిటుల చేయుచుంటివేమో కనగొనుట
మఱకు నీకుఁ గూడ జ్ఞేనుమే యని తలంచితిని. నీవు సంపూర్ణముగా
వాలోచించి, యిది మఁచిచేయని తలంచిన పక్షమున నీధైర్యమునకు
నేను మెచ్చుకొనుచున్నాను. నీపయకు సేనాశ్చర్యపడుచున్నాను. నీవి
వాహాసును నేను హృదయపూర్వకముగ నంగీకరించు చున్నాను. నా
భార్య తనకీవిషయ మంగీకారమే యని తననోటితో లాసే నీతోన్వ
యముగాఁ జెప్పుటకై మేఁదమీఁద నీకోసము కనిపెట్టుకొని యున్నది.

గృహవైద్య చికిత్సాసారము.

వేలకువేలు విక్రయం

కొండ్రెడ్డి వెంకటప్పయ్య

గ్రంథకర్త

మహోశ్వేర్ల మల్లయ్యగారి కుమార్డు సూర్యనారాయణ

యీ వైద్యగ్రంథము గొప్పగొప్ప విద్వాంసులచేతను పండితులచేతను సంచ
డబడినది ప్రతి పట్టణమందును ప్రతిపల్లెటూరునందును యిచ్చట అచ్చట అనక
ప్రతి గృహమందును పరిశ్రమసహాయముగా నుండదగినది. వైద్యులకు సలహాయిచ్చే
పరమరహస్యములు కలవు. మా గృహవైద్య చికిత్సాసారమనెడి మాహాగ్రంథము
సంపాదించిన తాటియాకు గ్రంథమును మేముచూచి దానిని గొంతభాగము నెంచి
అచ్చొత్తించడమయినది. మావ్రాతలు యథార్థమని తెలుసుకొనుటకు నేడేమీరువా
సిప్రతి తెప్పించుకొనవలెను.

దీని వెల మొదటిభాగం రు 1—0—0

రెండవ భాగం. 1—0—0

ప్రశ్నోత్తర వేదాంతరత్నమాల.

గ్రంథకర్త

రాజనాల వెంకటసీతానందయోగిగారిచే రచియింపబడినది.

వెల రు 0—6—0

వెండినగీసిబంగడి.

కాకేపల్లివీర్రాజుకంపెనీ

గుండువారివీధి

రాజమండ్రి.

మంచికాను బంగారమునకు చాదీవెండికీ

గ్యారంటీ

మేము పస్తుతనాగరికతకు తగినట్టు మంచినిపుణులయినట్టి పనివాండ్రచేచాదీ వెండితో అనేకరకములు మరజోడాలు, కంచములు, సాదాగిన్నెలు, పలకలగ్లాసులు, తామరాకులు, బాదంఆకులు, జాజిఆకులు, తాంబూలపళ్లెము, పన్నీరుబుడ్లు, అత్తరు దానులు, ఫ్లవర్‌స్టాండులు, కాఫీకప్పులు, టిన్నీసుకప్పులు, స్త్రీలకుపయోగించు డబ్బి పున్ కట్టురచెయిన్లు, గట్టితోడాలు, కుంకుమబరిణెలు, ఫాన్సీబీరువా సామానులు పూజకుపనికివచ్చే వెండివిగ్రహములు వెండిపటములు దొరకును. మేము పురమాయిషీగా నిక్కచ్చిగా బంగారముతో అనేకరకముల డబ్బిమక్ కట్టింగుగాజులు చేతిగొలుసులు పుంగరములు నాగరములు కాసులపేర్లు, బెంగుళూరువడ్డాణములు, గట్టితోడాలు, పుష్యరాగములతో తయారుచేయించి యివ్వగలము. తయారుఅయిన్ని చెంపస్వరములు, పుష్యరాగములు, నుంచి కెంపులుగల కట్టడంఅర్ధచంద్రికలు, కళావర్లులోకులు, యిటియవి అనసేల బంగారునగలుగాని వెండిసామానులుగాని కట్టడంసామానులుగాని యేవస్తువులు కావలస్సినమోడాపకారం సకాలములో మీరుయిచ్చిననమోదాగా తయారుచేసి యివ్వబడును. వకసారి మాపదర్శనశాలకువచ్చి చూచినయెడల మీకుఒకదమ్ము కాగలము.